

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## సజ్జల స్క్రిప్ట్ మేరకే దూషణలు

- అంగీకరించిన పోసాని
- రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు

12



# బడ్జెట్.. భళా!

## సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన

- ప్రభుత్వ నినాదాన్ని ప్రస్ఫుటించిన వార్షిక బడ్జెట్
- విజన్ -2047 దిశగా తొలి బడ్జెట్‌తో పునాదులు
- తొలిసారి మూడు లక్షల కోట్లు దాటిన రికార్డు
- రూ.3.22 లక్షల కోట్లతో 'పద్దు'పెట్టిన పయ్యావుల
- సేద్యానికి ఊపునిస్తూ.. రూ.48వేల కోట్ల కేటాయింపు
- రెవిన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు
- మూలధన వ్యయం రూ.40,635 కోట్లుగా అంచనా
- రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు
- ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా
- తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్ల కేటాయింపు
- బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- పాఠశాల విద్యా శాఖకు రూ.31,805 కోట్లు
- అన్నదాత సుఖీభవకు రూ.6,300 కోట్లు కేటాయింపు
- ప్రశంసలందుకున్న ఆర్థిక మంత్రి పయ్యావుల బడ్జెట్

2 లో

మంత్రి నారా లోకేష్ చొరవ..

## ప్రభుత్వ విద్యకు మహర్దశ

- ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ ఉచిత విద్యుత్
- ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం
- అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటు
- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు




5

## ఇది దార్శనిక బడ్జెట్

- ఏపీ పునర్నిర్మాణానికి ఈ పద్దులే పునాదులు
- బీసీ వర్గాల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- మేనుంచి మొదలయ్యే సూపర్ సిక్స్‌కు భారీ కేటాయింపులు
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకు బడ్జెట్ ఒక రోడ్‌మ్యాప్
- 2025-26 రాష్ట్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన

4



మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ

## రోడ్లకు మహర్దశ

- నాలుగు లేన్లుగా మంగళగిరి-తెనాలి-నారాకోడూరు రోడ్డు విస్తరణ
- మంత్రి ఆదేశాలతో డీపీఆర్ రూపకల్పన పనులు ప్రారంభం
- గ్రామాల మధ్య తారు రోడ్ల నిర్మాణం
- మంత్రి చొరవతో అభివృద్ధి దిశగా ఆయా ప్రాంతాలు

ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా...
బడ్జెట్‌పై మంత్రుల ప్రశంసలు
లోపలి పేజీల్లో..



7

## 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు వ్యవసాయానికి 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం తీసుకు వచ్చామన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. భూమి ఉన్న రైతుకు గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని, అర్హులైన కౌలు రైతులకు హక్కు కార్డులు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## మార్చి చివరికి 'నామినేటెడ్'ల భర్తీ

- మహానాడు నాటికి పార్టీ కమిటీలన్నీ నియమిస్తాం
- పార్టీ కోసం పనిచేసేవారినే పదవులకు సిఫార్స్ చేయండి
- ఐదేళ్ల అరాచకాలు భరించారు, కార్యకర్తలకు రుణపడి ఉంటా...
- వివేకా హత్య ఘటన కుట్ర రాజకీయాలకు ఒక కేస్ స్టడీ
- కుట్ర, మోసం, ఫేక్ రాజకీయాలపట్ల అప్రమత్తంగా ఉండాలి
- టీడీపీఎల్పీలో సూచించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు

3



చైతన్యరథం

# బడ్జెట్.. భళా!

## సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన

- ప్రభుత్వ నినాదాన్ని ప్రస్ఫుటించిన వార్షిక బడ్జెట్
- విజన్ -2047 దిశగా తొలి బడ్జెట్‌తో పునాదులు
- తొలిసారి మూడు లక్షల కోట్లు దాటిన రికార్డు
- రూ.3.22 లక్షల కోట్లతో 'పద్దు'పెట్టిన పయ్యావుల
- సేద్యానికి ఊపునిస్తూ.. రూ.48వేల కోట్ల కేటాయింపు
- రెవిన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు
- మూలధన వ్యయం రూ.40,635 కోట్లుగా అంచనా
- రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు
- ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా
- తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్ల కేటాయింపు
- బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- పాఠశాల విద్యా శాఖకు రూ.31,805 కోట్లు
- అన్నదాత సుఖీభవకు రూ.6,300 కోట్లు కేటాయింపు
- ప్రశంసలందుకున్న ఆర్థిక మంత్రి పయ్యావుల బడ్జెట్



కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం రూ.6,705 కోట్లు కేటాయించారు.

బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం పయ్యావుల మాట్లాడుతూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్టు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవడంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అన్నారు. అనుగుణంగా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని స్పష్టం చేశారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు.

### తొలిసారిగా రూ.3 లక్షల కోట్లు దాటిన ఏపీ బడ్జెట్..

సంక్షేమానికి ఈసారి పెద్ద పీట వేసిన ఏపీ ప్రభుత్వం గతంతూ పోలిస్తే భారీగా కేటాయింపులు పెంచింది. దీంతో, ఈసారి బడ్జెట్ రూ.3 లక్షల కోట్లు దాటింది. ఎన్నికల హామీల అమలుకు తాము కట్టుబడి ఉన్నామని ఏపీ ప్రభుత్వం తాజా బడ్జెట్ ద్వారా స్పష్టంగా చెప్పింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపడంతో 2025-56 ఏపీ బడ్జెట్ తొలిసారిగా ఏకంగా రూ.10 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు. సంక్షేమానికి, వివిధ అభివృద్ధి పథకాలకు ఈసారి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసింది. గతేడాది రూ. 2.94. లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టగా ఈసారి బడ్జెట్ రూ.3 లక్షల 22 వేల 359 కోట్లకు చేరింది. వ్యవసాయ రంగానికి భారీగా కేటాయింపులు పెరిగాయి. అన్నదాతల కోసం కూటమి ప్రభుత్వం ఈసారి రూ.48,340 కోట్లను కేటాయించింది. గతేడాది బడ్జెట్ రూ.43,402.33 కాగా ఈసారి కేటాయింపులు భారీస్థాయిలో పెరిగాయి. మూలధనం అంచనా వ్యయం రూ.40,635 కోట్లు. గతంలో ఇది రూ.32,712 కోట్లుగా ఉంది. ఈసారి ద్రవ్యలోటు రూ.79,926 కోట్లు ఉండొచ్చని అంచనా వేసింది

రాజధానిని పట్టాలెక్కిస్తున్నామని చెప్పిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. ఈ బడ్జెట్‌లో అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు కేటాయించారు. సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పలు పథకాలకు, కార్యక్రమాలకు భారీ కేటాయింపులు జరిపారు.

ఎన్టీఆర్ వైద్య భరోసాకు రూ.31,613 కోట్లు కేటాయించారు. తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.23,260 కోట్లు, వైద్యారోగ్య శాఖకు రూ.19,260 కోట్లు కేటాయించారు.

గత బడ్జెట్‌లో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.16,739 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు రూ.18,848 కోట్లకు చేరాయి. మూలధన అంచనా వ్యయం రూ.32,712 కోట్లునుంచి రూ.40,635 కోట్లకు పెరిగింది. జలవనరుల అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులు రూ.16,705 కోట్లనుంచి రూ.18,020 కోట్లకు పెరిగింది. పాఠశాల విద్యకు గతంలో రూ.29,909కోట్లుంటే.. ఈసారి కేటాయింపులు రూ.31,806 కోట్లకు చేరాయి. గత బడ్జెట్‌లో పరిశ్రమలు వాణిజ్యానికి రూ.3,127కోట్లు కాగా.. ఈసారి రూ.3,156 కోట్లు కేటాయించారు. యువజన, సాంస్కృతిక శాఖకు గతంలో 322కోట్లు కాగా ఈసారి రూ.469 కోట్లకు పెంచారు. పోలవరానికి రూ.6,705 కోట్లు కేటాయించారు. బీసీ సంక్షేమానికి గత బడ్జెట్‌లో రూ.39007 కోట్లు కేటాయించగా.. ఈసారి నిధులను రూ.47,456 కోట్లకు పెంచారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి వరుసగా గతంలో రూ.18497 కోట్లు, రూ.7557 కోట్లు కేటాయించగా.. ఈసారి కేటాయింపులు ఎస్సీలకు రూ.20,281 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.8,159 కోట్లతో పద్దు పెట్టారు. ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి రూ.62 కోట్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.11,314 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించింది. ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు, మనబడి పథకం కోసం రూ.3,486 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు కేటాయించింది.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేలా వివిధ విధాన నిర్ణయాలు ఉన్నాయని బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అప్పులనే కాదు.. చెత్తను వారసత్వంగా ఇచ్చిందని వ్యాఖ్యానించారు.

చెత్త పన్ను వేయడమే కాకుండా.. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎత్తకుండానే వైసీపీ ప్రభుత్వం వెళ్లిపోయిందని వ్యాఖ్యానించారు. తెలుగు భాషాభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయింపులు చేపట్టిన విషయాన్ని వెల్లడించారు. కాలుష్యరహిత ఆంధ్రగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేపడుతున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేలా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధిలో ముందడుగు వేస్తున్నామని అన్నారు. రాజధాని పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని, రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజనులా రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తున్నామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు.

## బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా..

| | |
|---|---|
| పాఠశాల విద్యకు | రూ.31,806 కోట్లు. |
| వైద్యారోగ్య శాఖకు | రూ.19,260 కోట్లు. |
| పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి | రూ.18,848 కోట్లు. |
| జలవనరుల అభివృద్ధికి | రూ.18,020 కోట్లు. |
| మున్సిపల్ అండ్ పట్టణాభివృద్ధికి | రూ.13,862 కోట్లు. |
| విద్యుత్ శాఖకు | రూ.13,600 కోట్లు. |
| వ్యవసాయానికి | రూ.11,636 కోట్లు. |
| సాంఘిక సంక్షేమానికి | రూ.10,909 కోట్లు. |
| ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు | రూ.10,619 కోట్లు. |
| రవాణా శాఖకు | రూ.8,785 కోట్లు. |
| ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్‌షిప్పులకు | రూ.3,377 కోట్లు. |
| పురపాలక శాఖకు | రూ.13,862 కోట్లు. |
| స్వచ్ఛ ఆంధ్ర కోసం | రూ.820 కోట్లు. |
| ఐటీ, ఎలక్ట్రానిక్స్ రాయితీలు | రూ.300 కోట్లు. |
| ఆదరణ పథకం కోసం | రూ.1000 కోట్లు. |
| మనబడి పథకం కోసం | రూ.3,486 కోట్లు. |
| తల్లికి వందనం కోసం | రూ.9,407 కోట్లు. |
| అమరావతి నిర్మాణానికి | రూ.6 వేల కోట్లు. |

| | |
|---|---|
| దీపం 2.0 పథకానికి | రూ.2,601 కోట్లు. |
| రోడ్ల నిర్మాణం,మరమ్మతులు | రూ.4,220 కోట్లు. |
| బాలసంజీవని పథకంకోసం | రూ.1,163 కోట్లు. |
| పోర్టులు, ఎయిర్‌పోర్టుల కోసం | రూ.605 కోట్లు. |
| చేనేత, నాయీ బ్రాహ్మణుల ఉచిత విద్యుత్‌కు | రూ.450 కోట్లు. |
| ఆర్టీజీఎస్‌కు | రూ.101 కోట్లు. |
| ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు | రూ.27,518 కోట్లు. |
| అన్నదాత సుఖీభవకు | రూ.6,300 కోట్లు. |
| పోలవరం నిర్మాణ పనులకు | రూ.6,705 కోట్లు. |
| జల్‌జీవన్ విషన్‌కు | రూ.2,800 కోట్లు. |
| వ్యవసాయ, అనుబంధ రంగాలకు | రూ.13,487 కోట్లు. |
| పౌరసరఫరాల శాఖకు | రూ.3,806 కోట్లు. |
| బీసీల సంక్షేమానికి | రూ.47,456 కోట్లు. |
| ఎస్సీల సంక్షేమానికి | రూ.20,281 కోట్లు. |
| ఎస్టీల సంక్షేమానికి | రూ.8,159 కోట్లు. |
| అల్పసంఖ్యాక వర్గాలకు | రూ.5,434 కోట్లు. |
| మహిళా శిశు సంక్షేమం, వృద్ధులు, దివ్యాంగుల కోసం | రూ.4,332 కోట్లు. |

| | |
|---|---|
| వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి | రూ.19,264 కోట్లు. |
| పరిశ్రమలు,వాణిజ్య శాఖకు | రూ.3,156 కోట్లు. |
| ఆర్ అండ్ బీకి | రూ.8,785 కోట్లు. |
| యువజన,సాంస్కృతికశాఖకు | రూ.469 కోట్లు. |
| తెలుగు భాషాభివృద్ధి, ప్రచారానికి | రూ.10 కోట్లు. |
| నవోదయ 2.0కార్యక్రమానికి | రూ.10 కోట్లు. |
| డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి | రూ.3,486 కోట్లు. |
| రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు | రూ.500 కోట్లు. |
| ధరల స్థిరీకరణ నిధికి | రూ.300 కోట్లు. |
| ఐఐటీ, ఐటీఐల కోసం | రూ.210 కోట్లు. |
| దీన్‌దయాళ్ అంత్యోదయ యోజనకు | రూ.745 కోట్లు. |
| రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు | రూ.10కోట్లు. |
| ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి | రూ.62 కోట్లు. |
| ఇరిగేషన్ ప్రాజెక్టులకు | రూ.11,314 కోట్లు. |
| మత్స్యకార భరోసాకు | రూ.450 కోట్లు. |
| ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌కు | రూ.400 కోట్లు. |

# మార్చి చివరికి 'నామినేటెడ్'ల భర్తీ

- మహానాడు నాటికి పార్టీ కమిటీలన్నీ నియమిస్తాం
- పార్టీ కోసం పనిచేసేవారినే పదవులకు సిఫార్స్ చేయండి
- ఏ స్థాయి నేతైనా కుటుంబ సాధికార సారథిలో ఉండాలి
- ఐదేళ్ల అరాచకాలు భరించారు, కార్యకర్తలకు రుణపడి ఉంటా...
- సుదీర్ఘ రాజకీయాల్లో ఉండాలంటే నిత్యం ప్రజల్లో ఉండాలి
- ప్రత్యర్థులకు అవకాశమిచ్చేలా ఎమ్మెల్యేలు, ఎంపీలు మాట్లాడొద్దు
- వివేకా హత్య ఘటన కుట్ర రాజకీయాలకు ఒక కేస్ స్టడీ
- కుట్ర, మోసం, ఫేక్ రాజకీయాలపట్ల అప్రమత్తంగా ఉండాలి
- టీడీపీఎల్పీలో సూచించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): మార్చిలోగా నామినేటెడ్ పదవులు, మే నెలలో జరిగే మహానాడు నాటికి పార్టీ కమిటీలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నామినేటెడ్ పదవులకు ఎమ్మెల్యేలతో తిరిగే వారిని కాకుండా పార్టీ కోసం కష్టపడ్డవారిని ఎంపిక చేయాలని సూచించారు. ఆలయ కమిటీ ఛైర్మన్, ఏఎంసీలు కమిటీలు మార్చి లోపు పూర్తి చేస్తామన్నారు. సమర్థులకే కో-ఆపరేటివ్ అధ్యక్ష పదవులు ఇవ్వాలని, ఎమ్మెల్యేలు, ఎంపీలు నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదనలు పోర్టల్‌లో వెంటనే పెట్టాలని, మీరు ఇవ్వాల్సిన డాటా ఇవ్వకుండా పదవులంటే కుదరదని స్పష్టం చేశారు. పని చేసిన వారికి గుర్తింపు ఇచ్చేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. ఎప్పుడూ లేని విధంగా పార్టీ సభ్యత్వాలు కూడా కోటి దాటాయన్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో శుక్రవారం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం కీలక సూచనలు చేశారు. 'నేను రుణపడి ఉంది కార్యకర్తలకే. వారి ప్రాణాలు తీసినా, వేధించినా, కొట్టి కేసులు పెట్టినా పార్టీతోనే ఉన్నారు. కేడర్‌ను కాపాడుకోవడం మన బాధ్యత. నియోజక వర్గాల్లో కార్యకర్తలు, నేతలతో సమావేశాలు నిర్వహించండి. పంచాయతీ కమిటీలు, మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలతో సమావేశం నిర్వహించాలి. కార్యకర్తలను ఎంపవర్ చేస్తే మీకు తిరుగుండదు. మనల్ని నమ్ముకున్న వారిని మనం గౌరవించాలి. టీడీపీకి బీసీలు వెన్నెముకగా ఉంటూ వస్తున్నారు. అందుకే ఎస్టీ, ఎస్సీలతోపాటు బీసీలకు కూడా ఇంటి నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా ఇవ్వబోతున్నాం. దీనికి రూ.2 వేల కోట్ల అదనంగా ఖర్చవుతుందని అధికారులు చెప్పారు. ఎంతైనా పర్వాలేదని ఈ నిర్ణయం తీసుకున్నాం' అని సీఎం వివరించారు.

## కసరత్తుచేసి బడ్జెట్ రూపకల్పన

ఎంతో కసరత్తు చేసి బడ్జెట్ ప్రవేశపెట్టాం. సూపర్-6 హామీల అమలకు ప్రాధాన్యమిచ్చాం. పెన్షన్లకే ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఈ కార్యక్రమాలన్నీ నెలలో మొదటి తేదీన ప్రజల్లోకి వెళ్లి వివరించాలి. త్వరలో ఎమ్మెల్యేలతో ముఖాముఖి నిర్వహిస్తా. మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలవాలి అనుకుంటే ప్రతిష్టను పెంచుకోవాలి. కేంద్రమంత్రులు కూడా నెలకు రెండు మూడుసార్లు జిల్లాలకు వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తున్నారు. ఇప్పుడు మనం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా ప్రజల్లో చర్చించాలి. అన్నదాత, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించాం. మేనుంచి వాటిని అమలు చేస్తాం. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇవ్వబోతున్నాం. విధి విధానాలు తయారు చేశాక మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకం కూడా అమలు చేస్తామని చంద్రబాబు వివరించారు.

## 2029నాటికి ప్రతి ఇంటికి నీరు, గ్యాస్, ఇంటర్‌నెట్

టీడీపీ, జనసేన, బీజేపీ సొంత అవసరాల కోసం కలిసి పోటీ చేయలేదు. రాష్ట్రావసరాల కోసమే మూడు పార్టీలు కలిసి పని చేశాయి. 1998లో కూడా టీడీపీ మద్దతుతో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పుడూ కేంద్రంలో టీడీపీ ఎంపీలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీపట్ల గౌరవం మరింత పెరిగింది. కేంద్రం కూడా రాష్ట్రానికి అన్ని విధాలా సహకారం అందిస్తోంది. కేంద్రంతో మంచి సమన్వయంతో ముందుకెళ్తున్నాం. నేను మిమ్మల్ని కోరేది ఒకటే... మంచి ఆలోచనలు చేయండి. మీ నియోజకవర్గాన్ని ఏవిధంగా బాగు చేస్తారో ప్రణాళికా పత్రం రూపొందించుకోండి. 2029 నాటికి ప్రతి ఒక్క కుటుంబానికి ఇల్లు, నీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, పీఎం సూర్యఘర్, పైపుద్వారా గ్యాస్ సరఫరా, మరుగుదొడ్డి, ఇంటర్నెట్ అందిచాల్సి ఉంది. ప్రతి గ్రామంలో రోడ్లు, లైట్లు, చెత్త సేకరించి పొల్యూషన్ లేకుండా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

## జగన్ కుట్రలను నాడు ఇంటిలిజెన్స్ కూడా పసిగట్టలేకపోయింది

2019 ఎన్నికల ముందు మాజీమంత్రి వివేకానందరెడ్డిని హత్య చేసి గుండెపోటు అని నమ్మించే ప్రయత్నం చేశారు. వివేకా హత్య ఘటనను మనం లోతుగా అర్థం చేసుకోవాలి. రాజకీయాల్లో ఉండే క్రిమినల్స్ ఆలోచనలు ఎలా ఉంటాయో, కుట్రలు ఎలా ఉంటాయో ఆ ఘటన మనకు తెలియజేస్తుంది. వివేకా హత్యకు గురైతే గుండెపోటు అని సాక్షిలో బ్రేకింగ్ న్యూస్ వేశారు. మేం కూడా వాస్తవమేమో అనుకున్నాం. ప్రభుత్వంలో ఉన్న వాళ్లు పట్టించుకోలేదు... నేను కూడా పట్టించుకోలేదు. ఎన్నికల సమయం కావడంతో నాడు మనం కూడా టికెట్ల కేటాయింపుపై కసరత్తు చేస్తున్నాం. నిజంగా గుండెపోటు ఏమో అని ముందుగా అనుకున్నాం. హత్య జరిగిన రోజున హైదరాబాద్‌లో తెల్లవారుజామున 5 గంటలకు మేనిఫెస్టో తయారు చేస్తున్నామని అజయ్ కల్లం చెప్పారు. ఆ సమయంలో ఫోను వస్తే జగన్ పైకివెళ్లి మాట్లాడొచ్చి చిన్నాన్న చనిపోయారని చెప్పి సమావేశం కొనసాగించారని చెప్పారు. హత్య చేశాక ప్లాన్ ప్రకారం బెడ్ రూమ్, బాత్రూమ్‌లో రక్తం లేకుండా శుభ్రం చేశారు. రక్తం మరకుల, దాడి ఆనవాళ్లు ఉండడంతో ఆయన కుమార్తె సునీతారెడ్డి పోస్టుమార్టం చేయాలని ఎస్పీని అడిగారు. దీంతో మళ్లీ వాళ్లు గొడ్డలి పోటు అని... అది మనం చేయించామని ఆరోపణలు చేశారు. అధికార పార్టీ నేతలు చంపారని ప్రచారం చేశారు. సాయంత్రానికి జగన్ వచ్చి మా నాన్నను చంపారు, ఇప్పుడు బాబాయిని కూడా చంపారు అని మాట్లాడారు. ఎన్నికల సమయం కావడంతో రాజకీయ లబ్ధికోసం నీచమైన ఆరోపణలు చేశారు. మరుసటిరోజున సాక్షిలో నా చేతిలో కత్తిపెట్టి నారాసుర రక్తచరిత్ర అని పెద్ద వార్త రాశారు. హత్య గురించి ఎక్కడా ఎవరూ మాట్లాడకుండా, వాస్తవాలు బయటకు రాకుండా వాళ్లే కోర్టుకు వెళ్లి గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్నారు. ఎన్నికల ముందు సీబీఐ దర్యాప్తు కావాలన్న జగన్.... అధికారం వచ్చిన తరువాత సీబీఐ విచారణ అవసరం లేదని చెప్పారు. అప్పుడు సునీతారెడ్డికి పూర్తి అనుమానం వచ్చి పోరాటం మొదలుపెట్టారు.

ఆ హత్య, పరిణామాలు కూడా నాటి ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలకు ఒక ప్రధాన కారణమైంది. ఇంటెలిజెన్స్ వ్యవస్థ కూడా వారి కుట్రలను పసిగట్టలేకపోయింది. కుట్రలను అంచనా వేయలేక నాడు నష్టపోయాం. ఏ మాత్రం అలెర్ట్‌గా ఉన్నా నాడు నిందితులను అరెస్టు చేసేవాళ్లం. మళ్లీ మొన్నటి ఎన్నికల ముందు గులకరాయి నాటకం ఆడారు. దాన్ని గట్టిగా తిప్పి కొట్టాం. దీంతో వాళ్ల డ్రామాలు జనం నమ్మలేదు. ఇటీవల జగన్ ఇంటి ముందు గడ్డి తగలబడింది. దానిపై వైసీపీ నేతలు నానాయాగీ చేశారు. సీసీ ఫుటేజీ ఇవ్వండి అంటే లేవు, అవి డమ్మీవి అని మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో క్రిమినల్స్ వస్తే ఇలాంటి ఘటనలే జరుగుతాయి. క్రిమినల్ ఆలోచనలతో ఉన్న వాళ్లు నిత్యం ఇదే తీరుతో వ్యవహరిస్తారు. మనం ఇలాంటి వారి కుట్రలపట్ల అప్రమత్తంగా ఉండాలి. వాళ్ల రాజకీయ సిద్ధాంతమే కుట్రలు, ఫేక్ అయినప్పుడు మనం వాటిని నిరంతరం తిప్పి కొట్టాలి. ప్రతిపక్ష హెూదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రాను అన్న వ్యక్తిని నా జీవితంలో చూడలేదు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడకుండా ప్రతిపక్ష హెూదా కావాలని గోల చేస్తున్నారు. అందుకే మీరు చిన్నపొరపాటు మాట మాట్లాడినా దాన్ని పార్టీకి అంటగడతారు. జాగ్రత్తగా వ్యవహరించాలి' అని చంద్రబాబు హితోపదేశం చేశారు.

## అప్పుడప్పుడు అన్నక్యాంటీన్‌లు సందర్శించాలి

ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు అండగా నిలబడాలి. లేదంటే వారికి సమయం వచ్చినప్పుడు ప్రజలు మిమ్మల్ని ప్రశ్నిస్తారు. మరో 2 నెలల్లో రోడ్లపై గుంతలు లేకుండా చేస్తాం. ఇప్పటికే 80 శాతంమేర పనులు పూర్తయ్యాయి. వాట్సాప్ గవర్నెన్స్ గురించి మాట్లాడటం కాదు... వినియోగించుకోవాలి. ఇప్పటికే 161 సేవలు తీసుకొచ్చాం. వాటిని 500కు పెంచుతాం. దీనిపై మీరు కూడా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలి. ధృవపత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగడానికి ముగింపు పడుతుంది.

అప్పుడప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు అన్న క్యాంటీన్‌లకు వెళ్లండి. ఎండాకాలం వస్తోంది... నీటి సమస్య లేకుండా చూడాలి. దీనికోసం యాప్ కూడా తీసుకొస్తాం. ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చాలి. డయేరియా లేకుండా చర్యలు తీసుకోవాలి. కేంద్రం రూ.27 వేల కోట్లు జల్ జీవన్ మిషన్‌కు కేటాయించింది. ఏపీలో ప్రతి ఇంటికి నీరివ్వాలంటే అదనంగా రూ.55వేల కోట్లు కావాలి అని చంద్రబాబు వివరించారు.



### త్వరలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు

'సభలో ఏ ఎమ్మెల్యే ఎంతసేపు ఉన్నారో కూడా త్వరలో స్క్రీన్‌పై చూపిస్తాం. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీ జరిగే సమయంలో అసెంబ్లీలో ఉండాల్సిందే. మంత్రులు, ఎంపీలతో ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు కలిసివచ్చి అభివృద్ధిపై నాతో చర్చించవచ్చు. మీకు నేను సమయం కేటాయిస్తాను. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు త్వరలో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహిస్తాం' అని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.

# ఇది దార్శనిక బడ్జెట్

- ఏపీ పునర్నిర్మాణానికి ఈ పద్దులే పునాధులు
- బీసీ వర్గాల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- మేనుంచి మొదలయ్యే సూపర్ సిక్స్‌కు భారీ కేటాయింపులు
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకు బడ్జెట్ ఒక రోడ్‌మ్యాప్
- 2025-26 రాష్ట్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన


అమరావతి (చైతన్య రథం): సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం నిత్యం పని చేస్తోందని... దానిలో భాగంగా 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి పునాదిలా నిలుస్తుం దని దృఢంగా నమ్ముతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం జరిగింది. సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. గత పాలకుల విధ్వంస పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను నిలబెట్టేందుకు ప్రతి క్షణం పనిచేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి ఆర్థిక సవాళ్లున్నా... 8 నెలల కాలం లోనే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, దీపంవంటి పథకాలతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను ఇప్పటికే ప్రారంభించామన్నారు.

### రాష్ట్ర గతిని మార్చే బడ్జెట్ :

'బడ్జెట్ అంటే కేవలం ఆయా శాఖలకు చేసే కేటాయింపులుగానే చూడకుండా, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి అవసరమయ్యే విధంగా కేటాయింపు లు జరిపాం. రాష్ట్ర గతిని, స్థితిని మార్చే సానుకూల, ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రజల ముందు ఉంచాం. కీలక రంగాలకు, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించాం. రూ.3,22,359 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్... స్వర్ణాంధ్ర-2047 విజన్‌లోని 10 సూత్రాల లక్ష్య సాధనకు వారధిగా నిలుస్తుంది. పేదరిక నిర్మూలనలో భాగంగా పెద్ద ప్రాజెక్టుల మూలధన వ్యయం కోసం వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద రూ.2,000 కోట్లు కేటాయించాం. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో కొత్తగా అభివృద్ధి పనులు చేపడతామని చంద్రబాబు వెల్లడించారు.

### సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యత

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో సహేతుక కేటాయింపులు జరిపాం. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, తల్లికి వందనం పథకం కోసం రూ.9,407 కోట్లు కేటాయించామని చంద్రబాబు అన్నారు.



### బీసీలకు బాసటగా బడ్జెట్ కేటాయింపులు

'బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయడంలో మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న వెనుకబడిన తరగతులైన బీసీ సోదరుల సంక్షేమానికి రూ.47,456 కోట్లు ఈసారి బడ్జెట్‌లో కేటాయించాం. ఆదరణ-3 పథకం అమలుకు రూ.1,000 కోట్లు ఇవ్వడం ద్వారా మళ్లీ బీసీలకు అండగా నిలిచాం. ఎవరూ ఎప్పుడూ ఇవ్వని విధంగా బీసీ వర్గాల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50వేలు అందించి తోడుగా నిలిచేందుకు కూడా నిర్ణయం తీసుకున్నాం. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు రూ.20 వేలు ఈ ఏడాది నుంచి ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు ఆర్థిక సాయం కింద రూ.230 కోట్లు కేటాయించామని చంద్రబాబు అన్నారు.

### రైతన్నకు అండగా నిలిచేలా బడ్జెట్

'దేశానికి అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టేందుకు రూ.48,341 కోట్లు కేటాయించాం. అత్యంత కీలకమైన జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు కేటాయించాం. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కీలకమైన విద్యాశాఖకు రూ.34,311 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ.20,218 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి 8,159 కోట్లు, మైనారిటీ సోదరుల కోసం రూ.5,434 కోట్లు కేటాయించామని చంద్రబాబు చెప్పారు.

### అభివృద్ధి ఆగదు

అభివృద్ధి ఉంటేనే ఆదాయం వస్తుంది. ఆదాయం ఉంటేనే సంపూర్ణ సంక్షేమం అందించగలుగుతాం. అందుకే అభివృద్ధిపనులకు కూడా ఎక్కడా తగ్గకుండా కేటాయింపులు జరిపాం. రహదారులకు రూ.8,785 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ.3156 కోట్లు కేటాయించాం. పోలవరం, జల్ జీవన్ మిషన్, స్వచ్ఛాంధ్రవంటి కార్యక్రమాలకు సమృద్ధిగా నిధులు కేటాయించామన్నారు.

### ప్రతిక్షణం, ప్రతిగంటా ప్రజల కోసం

ప్రతిక్షణం, ప్రతిగంటా, ప్రతిరోజూ ప్రజల కోసం ఆలోచించే మీ ప్రభుత్వం మీ అవసరాలు, ఆకాంక్షలు తీర్చేందుకు ఈ బడ్జెట్‌ను తీసుకువచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మీ అందరి సహకారంతో స్వర్ణాంధ్ర -2047 విజన్ కలను నిజం చేసుకునే క్రమంలో 2025-2026 బడ్జెట్... ఆ లక్ష్యాల దిశగా మార్గాన్ని చూపిస్తుందని నమ్ముతున్నానన్నారు. మొత్తంగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ సంతృప్తిని ఇచ్చిందని చంద్రబాబు వెల్లడించారు.



## సీఎం చంద్రబాబును కలిసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వైష్ణవి

**-రాజధానిపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించిన సీఎం**

అమరావతి (చైతన్య రథం): అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులైన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిశారు. వైష్ణవిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ సీఆర్డీయే ఉత్తర్వులిచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబును వైష్ణవి సచివాలయంలో శుక్రవారం కలిశారు. అతిచిన్న వయసులోనే అంబాసిడర్‌గా నియమితులైన వైష్ణవిని సీఎం అభినందించారు. రాష్ట్రాభివృద్ధిలో యువత పాలుపంచుకోవాలని, అలాంటి వారికి వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. అమరావతి కోసం విరాళాలు సేకరించాలన్నది తన లక్ష్యమని వైష్ణవి సీఎంకు వివరించగా... యువతకు వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అన్నారు. రాజధానిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను, సంబంధిత అంశాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం సూచించారు. అంబుల వైష్ణవి గతేడాది జూన్‌లో రాజధానికి రూ.25 లక్షలు, 2019కి ముందు పలుసార్లు రూ.25 లక్షల మొత్తాన్ని విరాళంగా అందించారు.

# 'సంక్షేమం' సంతోషించేలా..!

- సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిన పయ్యావుల
- 'సూపర్ సిక్స్' సహా మేనిఫెస్టో హామీలకు కేటాయింపులు
- ఆరోగ్య బీమా, ఉచిత విద్యుత్‌పై ఆర్థిక మంత్రి స్పష్టత

అమరావతి (చైతన్య రథం): ఏపీ రాష్ట్ర బడ్జెట్‌లో సూపర్ సిక్స్ సహ మేనిఫెస్టోలో హామీల అమలుకు పెద్ద పీట పడింది. స్కూళ్లు తెరిచేనాటికి తల్లికి వందనం పథకం అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ఏపీ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగంలో ఈ విషయం స్పష్టమైంది. రాష్ట్ర బడ్జెట్ తొలిసారి రూ.3 లక్షల కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో ఏపీ బడ్జెట్ రూ.3 లక్షల కోట్లు దాటింది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి ప్రాధాన్యత కల్పించారు. సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలో హామీల అమలుకు 2025-26 బడ్జెట్‌లో పెద్ద పీట వేశారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ.20 వేలు ఇచ్చేలా కేటాయింపులు చేశారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇవ్వనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు తల్లికి వందనం వర్తించనుంది. 1-12వ తరగతుల విద్యార్థులకు తల్లికి వందనం స్కీం వర్తించనుంది. విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం డబ్బులను ప్రభుత్వం జమ చేయనుంది. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకం అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు.



### ఆరోగ్య బీమా పథకం...

ఎటువంటి జాప్యం లేకుండా.. కార్పోరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలుపై బడ్జెట్‌లో ప్రస్తావించారు మంత్రి పయ్యావుల. ఈ ఏడాదిలోనే రూ.25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా పథకం అమలులోకి రానుంది. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్టు బడ్జెట్‌లో మంత్రి వెల్లడించారు.

### ఉచిత విద్యుత్..

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, చేనేతలకూ ఉచిత విద్యుత్ అమలు చేయనున్నారు. చేనేత మగ్గాలపై ఆధారపడే వారికి 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ కేటాయించనుంది ప్రభుత్వం. అలాగే మరమగ్గాలపై ఆధారపడే వారికి 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించనున్నారు. నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం అందించేలా బడ్జెట్‌లో ప్రస్తావించారు. వృద్ధుల సంరక్షణకు 12 వృద్ధాశ్రమాలు నిర్మించాలని నిర్ణయించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చాయి. టిడ్కో ద్వారా 2 లక్షల ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్లలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ప్రభుత్వం. ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఎస్సీలకు అదనంగా రూ.50 వేలు, ఎస్టీలకు అదనంగా రూ.75 వేలు ఇవ్వనున్నట్టు బడ్జెట్లలో వెల్లడించారు.

### మత్స్యకారుల కోసం...

చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని రూ.10 వేలనుంచి రూ.20 వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీపం 2.0 కింద నిధుల కేటాయింపు జరిపారు. అలాగే ఆదరణ పథకాన్ని కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించింది.

## మంత్రి నారా లోకేష్ చొరవ..

# ప్రభుత్వ విద్యకు మహర్దశ

- ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ ఉచిత విద్యుత్
- ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం
- అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటు
- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో రానున్న ఐదేళ్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తేవాలన్న మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టన బడ్జెట్‌లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చే పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీనిద్వారా స్థానిక సంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై వత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది.

సూపర్ - 6 అమలులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, బూట్లు, పుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందజేయనున్నారు. పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం 31,805 కోట్లు కేటాయించింది. రిజల్ట్ ఓరియంటెడ్ విద్యావ్యవస్థపై ప్రభుత్వం



దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై పాఠ్యాంశాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది.

ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో స్టార్టప్‌లకు సహకారం అందిస్తారు. రాష్ట్రంలోని ఐదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా టాప్ -100 యూనివర్సిటీల్లో ఏపీ విశ్వవిద్యాలయాలు స్థానం పొందేలా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోంది.

మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్‌లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో మన విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా బడ్జెట్‌లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణశాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు. దేశంలోనే తొలిసారిగా ఏపీ ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐల్లో స్కిల్ హబ్‌లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటుచేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బీసీ విద్యార్థుల కోసం 4 కొత్త పారిశ్రామిక శిక్షణా సంస్థలను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. మొత్తంగా మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు మహర్దశ పట్టబోతోంది.

## ప్రభుత్వ పాఠశాలలకు

# ఉచిత విద్యుత్ విప్లవాత్మక నిర్ణయం

- సర్కారీ విద్య బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా కృషి
- దేశంలోనే నెంబర్ వన్‌గా ఏపీ విద్యావ్యవస్థను తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి
- బడ్జెట్ కేటాయింపులే అందుకు నిదర్శనం
- విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): ఏపీలో పాఠశాల విద్యను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతోందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించడం విప్లవాత్మకమైన నిర్ణయమన్నారు. ఈ నిర్ణయం.. స్థానిక సంస్థలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమేగాక ఉపాధ్యాయులు, విద్యార్థులపై వత్తిడి తగ్గిస్తుంది. సూపర్ -6 హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాం. రాష్ట్రంలో 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపజేస్తాం. ఈసారి బడ్జెట్‌లో పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు వెరసి విద్యారంగానికి 34,311 కోట్లు (గత ఏడాది కంటే రూ.2076 కోట్లు అధికం) కేటాయించడం ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతంలో చేయడంలో మా చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. రానున్న ఐదేళ్లలో ఏపీ మోడల్ విద్యావ్యవస్థను తీసుకురావాలన్న నా సంకల్పానికి బడ్జెట్‌లో తాజాగా కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తాయి. రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షణీయం. దీంతో ఏపీ యువత అంతర్జాతీయస్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆస్కారమేర్పడుతుందని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు.

# బడ్జెట్ అద్భుతం

## - మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉందని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎం చంద్రబాబు ప్రజల అకాంక్షలను బడ్జెట్‌లో పొందుపరిచారని ప్రశంసించారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో పెద్ద పీట వేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. తెలిపారు.

## మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ

# రోడ్లకు మహర్దశ

- నాలుగు లేన్లుగా మంగళగిరి-తెనాలి - నారా కోడూరు రోడ్లు విస్తరణ
- మంత్రి ఆదేశాలతో డీపీఆర్ రూపకల్పన పనులు ప్రారంభం
- గ్రామాల మధ్య తారు రోడ్ల నిర్మాణం
- మంత్రి చొరవతో అభివృద్ధి దిశగా ఆయా ప్రాంతాలు



మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంగళగిరి - తెనాలి - నారా కోడూరు మధ్య రోడ్లకు మహర్దశ పట్టింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలో కీలక రోడ్లు, ప్రజలు నిత్యం రాకపోకలు అధికంగా సాగించే మార్గాలైన తెనాలి - గుంటూరు వయా నారా కోడూరు, తెనాలి - విజయవాడ వయా మంగళగిరి రహదారుల విస్తరణకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తెనాలి నుంచి గుంటూరు మార్గంలో నారా కోడూరు వరకు, తెనాలి - విజయవాడ మార్గంలో మంగళగిరి హైవే వరకు 4 లైన్లుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో అధికారులు డీపీఆర్ రూపకల్పన పనులు ప్రారంభించారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయి. గుంతల రోడ్లతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, మంగళగిరి నుంచి నారా లోకేష్ అత్యధిక మెజార్టీతో గెలవడంతో ఈ ప్రాంత రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. అనతి కాలంలోనే ఆయా గ్రామాల మధ్య తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి - తెనాలి- నారా కోడూరు మధ్య 40.05 కి.మీ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణ కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) తయారీ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఇందు కోసం ప్రభుత్వం రూ. కోటి 12 వేలు విడుదల చేసింది. దీనితో అధికారులు, ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి డీపీఆర్ నివేదిక సిద్ధం చేస్తున్నారు. విస్తరణకు అవసరమైన కొలతలు సేకరిస్తున్నారు

# నేడు మంత్రాలయానికి మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఒకరోజు పర్యటనకు కర్నూలు జిల్లా మంత్రాలయం వెళ్లనున్నారు. మార్చి 1వ తేదీ శనివారం ఉదయం 9.30 గం.లకు మంత్రాలయం చేరుకోనున్నారు. అనంతరం మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించనున్నారు.



# దటీజ్.. కేశవ్!

- 'డ్రాపవుట్స్' కాన్సెప్ట్‌తో వైసీపీపై చమత్కార బాణాలు
- ఆద్యంతం ఆకట్టుకున్న పయ్యావుల బడ్జెట్ ప్రసంగం
- సభలో హృద్యంగా నవ్వులు పూయించిన వైనం..
- గౌరవ సభ మర్యాదను ఇనుమడింపచేసిన ఆర్థిక మంత్రి
- సందర్భోచితంగా ఎన్టీఆర్‌ను స్మరించిన పయ్యావుల

అమరావతి (చైతన్య రథం): రూ.3.22 లక్షల కోట్లతో అసెంబ్లీలో ఏపీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల కేశవ్, తన ప్రసంగంలో గత ప్రభుత్వ పాపాల పాలనపై చమత్కార బాణాలు సంధించారు. అలాగే డ్రాప్ అవుట్‌ల కాన్సెప్ట్‌తో తన ప్రసంగాన్ని రక్తికట్టించారు. ఏపీ బడ్జెట్ ప్రసంగంలో మొదట వైసీపీ పాపాల పాలన కారణంగా సంభవించిన ఆర్థిక విధ్వంసాన్ని వివరించిన మంత్రి పయ్యావుల కేశవ్.. తరువాత రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి, సుపరిపాలనా కార్యక్రమాలను సవినయంగా రాష్ట్ర ప్రజల ముందుంచారు.

గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల రాష్ట్రం ఏమేరకు నష్టపోయిందో, అభివృద్ధిలో ఎలా తిరోగమనం పాలైందో సుదీర్ఘంగా వివరించారు. సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగంలో ఏమాత్రం విసుగు కలిగించకుండా.. డ్రాప్ అవుట్స్ కాన్సెప్ట్‌తో రక్తికట్టించారు. గత ప్రభుత్వంలో స్కూళ్లల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్సే కాదు.. ప్రభుత్వం సైతం అనేక రంగాలలో డ్రాపవుట్స్ పాలైందని చమత్కారంగా ఎత్తిపొడిచారు. పరిశ్రమలు డ్రాప్ అవుట్ అయ్యాయని.. రాష్ట్రం నుంచి ఉద్యోగాలు డ్రాప్ అవుటయ్యాయని... పేదలకు ఉపాధి డ్రాప్ అవుట్ అయ్యిందంటూ గత ప్రభుత్వపు వైఫల్యాలను చమత్కారంగా ప్రస్తావించి నవ్వులు కురిపించారు.

ఫైనల్‌గా.. గత ప్రభుత్వ పాలకులు ఇప్పుడు ఓటమితో సభకు రాకుండా.. అసెంబ్లీ నుంచి కూడా డ్రాప్ అవుట్ అయ్యారన్న మంత్రి పయ్యావుల సెటైర్‌తో శాసన సభ నవ్వులతో దద్దరిల్లిపోయింది. పయ్యావుల తన పంథాను అంతే సీరియస్‌గా కొనసాగిస్తూ.. వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు ప్రజా జీవితంనుంచి శాశత్వంగా డ్రాప్ అవుట్ అయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేసి.. పయ్యావుల తన రాజకీయ అనుభవాన్ని ప్రదర్శించారు.

### గౌరవ సభ మర్యాదను మరింత ఇనుమడిస్తూ..

మంత్రి పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో పెద్దల పేర్లను వినయంగా ప్రస్తావిస్తూ.. శాసన సభ గౌరవాన్ని మరింత ఇనుమడింపచేశారు. బడ్జెట్ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పేర్లను మంత్రి సమయస్ఫూర్తిగా, సందర్భానుసారం ప్రస్తావించి ఆర్థిక మంత్రి హోదాకు కొత్త గౌరవాన్ని సాధించారు. ఆయా సందర్భాలలో వారు చేసిన వ్యాఖ్యలు.. సంకల్పసిద్ధిగా తీసుకున్న చర్యలను సున్నితమైన భాషతో ప్రస్తావించి ప్రసంగం ఆసాంతాన్ని రక్తికట్టించారు. చెత్త పన్నుపై అయ్యన్న వ్యాఖ్యలను గుర్తు చేయడంతో ప్రస్తుత సభాపతి అయ్యన్నపాత్రుడు ఆ సందర్భంలో చేసిన వ్యాఖ్యలపై శాసన సభ్యులు హృద్యంగా చర్చించుకోవడం కనిపించింది.



### అయ్యన్న వ్యాఖ్యలను హుందాగా గుర్తు చేస్తూ..

స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రతిపక్షంలో ఉండగా చెత్త పన్ను వేసిన గత పాలకులపై చేసిన కామెంట్లు సంచలనం సృష్టించాయని మంత్రి పయ్యావుల గుర్తు చేశారు. 'అప్పులనే కాదు.. చెత్తనూ వారసత్వంగా ఇచ్చింది గత ప్రభుత్వం' అంటూ మండిపడ్డారు. చెత్త పన్ను వేయడమే కాకుండా.. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎత్తకుండానే వైసీపీ ప్రభుత్వం వెళ్లిపోయిందంటూ మంత్రి పయ్యావుల చేసిన వ్యాఖ్యలు గత ప్రభుత్వ దుర్మార్గానికి, పాలనా వైఫల్యానికి దర్పణంగా నిలిచాయి.

### ఆ పథకమే.. ఆహార భద్రతా చట్టమైంది

స్వర్గీయ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ.2కే కిలో బియ్యం పథకం గురించి పయ్యావుల బడ్జెట్‌లో ఉన్నతంగా ప్రస్తావించారు. కాలే కడుపునకు పట్టెడన్నం పెట్టేందుకు ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం పథకం ప్రారంభించారని గుర్తుచేశారు. ఆ సంక్షేమ పథకమే.. తరువాత జాతీయస్థాయిలో చట్టంగా మారిందని... అదే ఆహార భద్రత చట్టమని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తుచేసి.. తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌ను సందర్భానుసారంగా గుర్తు చేసుకున్నారు.





# టీడీపీలో చేరిన వైసీపీ ముఖ్యనాయకులు

**- పార్టీలోకి ఆహ్వానించిన పల్లా శ్రీనివాసరావు**

**-జగన్ వైఖరితో వీడుతున్నారని వ్యాఖ్య**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు, పార్టీ సీనియర్ నాయకులు పోలన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ద్వారకా తిరుమలకు చెందిన వైసీపీ ముఖ్యనాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ జెడ్పీటీసీ శ్యామ్యూల్, మండల పార్టీ ప్రెసిడెంట్ లంకా సత్య నారాయణ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, మాజీ సొసైటీ అధ్యక్షులు తూమపాటి సత్యనారాయణతో పాటు పెద్దఎత్తున టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ గత అరాచక పాలనలో ప్రజలతో పాటు ఆ పార్టీ నేతలు కూడా విసిగి వేసారిపోయారు. దాచుకో, దోచుకో తినుకో అన్న నినాదంతో ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి అభివృద్ధిని పాతి పెట్టారు. దుష్ట చతుష్టయాలను జగన్‌రెడ్డి రాష్ట్రం నలుమూలలా పెట్టి ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ అంటూ దేన్ని వదలకుండా దోచుకున్నారు. అందుకే ఆ పార్టీని ప్రజలు పాతాళానికి తొక్కేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజారంజక పాలన సాగుతోందని తెలిపారు. ప్రజా పాలనకు ఆకర్షితులైన పలువురు వైసీపీ నేతలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నా రు. పార్టీలో చేరిన వారు ప్రజల సంక్షేమానికి పాటుపడాలని..రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.



# 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు
- గ్రోత్ ఇంజిన్లుగా 11 పంటలకు గుర్తింపు
- అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్‌కు రూ.9,400 కోట్లు
- ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు
- 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు
- ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి నిర్ణయం...
- ప్రభుత్వ ప్రాధాన్యతను తేటతెల్లం చేసిన అచ్చెన్న వ్యవసాయ బడ్జెట్

అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు వ్యవసాయానికి 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం తీసుకు వచ్చామన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. భూమి ఉన్న రైతుకు గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని, అర్హులైన కౌలు రైతులకు హక్కు కార్డులు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.



అమరావతి (చైతన్య రథం): ఏపీ అసెంబ్లీలో మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం రూ.48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమన్నారు. వికసిత్ భారత్‌కు అనుసంధానంగా ఏపీ పురోభివృద్ధి చెందుతోందన్నారు. రైతులకు మనసారా నమస్కరిస్తూ వ్యవసాయ బడ్జెట్‌ను సభ ముందుంచారు. ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. రైతులను స్థితిమంతులుగా చూడాలని ఆకాంక్షిస్తూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. 2047నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే లక్ష్యమని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించామని, 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని అచ్చెన్నాయుడు వివరించారు. వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం తీసుకువచ్చామన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. భూమి ఉన్న రైతుకు గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని, అర్హులైన కౌలు రైతులకు హక్కు కార్డులు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రోత్ ఇంజిన్లుగా 11పంటలని.. ఎరువుల నిర్వహణకు రూ.40 కోట్లు కేటియించినట్లు చెప్పారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహానికి రూ.61 కోట్లు, వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ.139 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. 7.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. డ్రోన్ల రాయితీ కోసం రూ.80 కోట్లు కేటాయించామని, 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219 కోట్లు, విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు, రైతులకు వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ.9,400 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు కేటాయించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

### వ్యవసాయ బడ్జెట్‌లో దేనికి ఎంత కేటాయించారంటే...

- గ్రోత్ ఇంజిన్లుగా 11 పంటలను ప్రభుత్వం పేర్కొంది.
- ఎరువుల స్టాక్ నిర్వహణకు రూ.40 కోట్లు.
- ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి రూ.61 కోట్లు.
- వ్యవసాయయంత్రాలరాయితీకి రూ.139కోట్లు.
- 7.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేసినట్లు ప్రకటించింది.
- డ్రోన్ల రాయితీ కోసం రూ.80 కోట్లు.
- 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు.
- వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219 కోట్లు.
- విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు.
- రైతులకు వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు.
- అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ.9,400 కోట్లు.
- ఉచిత పంటల బీమా కోసం రూ.1,023కోట్లు.
- వ్యవసాయ శాఖకు రూ.12,401 కోట్లు.
- ఉద్యానవన శాఖకు రూ.930.88 కోట్లు.
- పట్టుపరిశ్రమకు రూ.96.22 కోట్లు.
- సహకారశాఖకు రూ.239.85 కోట్లు.
- పశుసంవర్ధక శాఖకు రూ.1,112.07 కోట్లు.
- మత్స్య రంగానికి రూ. 540.9 కోట్లు.

# 'ప్రగతి'మీసం మెలితిప్పేలా..!

- నిర్మాణాత్మక అభివృద్ధికి నిధుల కేటాయింపులు
- మున్సిపాల్టీలకు చెల్లింపుల స్వేచ్ఛ
- 'తెలుగు'దనం గర్వించేలా భాషాభివృద్ధికి నిధులు
- మద్య వినియోగ నియంత్రణపై ఫోకస్
- మౌలిక సదుపాయాల కల్పనకూ భారీగా నిధులు
- రాయలసీమకు సమృద్ధి జలాలు ఖాయం..
- 2027కి పోలవరం పూర్తి చేస్తామని పునరుద్ఘాటన

అమరావతి (చైతన్య రథం): సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన నినాదం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 'అభివృద్ధి'కి దండిగానే నిధులు కేటాయించాయి. సంక్షేమం స్థాయి తగ్గకుండా.. అభివృద్ధి కుంటుపడకుండా.. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా పయ్యావుల అనుభవాన్ని రంగరించిన బడ్జెట్ -మూడు లక్షల కోట్ల మార్క్ దాటడం ఓ రికార్డు కూడా. ఏపీ బడ్జెట్‌లో అభివృద్ధి పథకాలకు ఇతోధికంగానే నిధుల కేటాయింపు జరగింది. ముఖ్యంగా విద్య, మున్సిపాలిటీలు, తెలుగు భాషాభివృద్ధివంటి అంశాలపై కీలక విధాన నిర్ణయాలు తీసుకుని.. రాష్ట్రాభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని ప్రదర్శించింది. ఏపీ అసెంబ్లీలో బడ్జెట్‌పై మంత్రి పయ్యావుల కేశవ్ సాగించిన ప్రసంగంలో ఈ విషయం స్పష్టమైంది. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కీలక విధాన ప్రకటనలు చేశారు ఆర్థిక మంత్రి. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేలా వివిధ విధాన నిర్ణయాలు ఉన్నాయని బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు. విద్యా, మున్సిపాలిటీలు, తెలుగు భాషాభివృద్ధివంటి అంశాలపై కీలక విధాన నిర్ణయాలు తీసుకున్నామని ప్రకటిస్తూనే.. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

### మున్సిపాలిటీలకు చెల్లింపుల స్వేచ్ఛ..

ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్ అందించడంతో స్థానిక సంస్థలకు విద్యుత్ ఛార్జీల భారం తగ్గుతుందన్నారు. కేంద్రీకృత బిల్లుల చెల్లింపుల విధానం నుంచి మున్సిపాలిటీలకు విముక్తి కల్పించనున్నట్లు వెల్లడించారు. 2024 ఏప్రిల్ నెలనుంచి తమ బిల్లులను తామే చెల్లింపులు జరుపుకునేలా మున్సిపాలిటీలకు స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపాలిటీల్లో చిన్నపాటి పనుల బిల్లుల చెల్లింపులను కూడా ఆ శాఖ సెక్రటరీ ఆమోదం తెలిపే విధానాన్ని గత ప్రభుత్వం విధించిన విషయం తెలిసిందే. దానికి స్వస్తి పలుకుతూ తమ బిల్లుకు తామే చెల్లింపులు జరుపుకునేలా మున్సిపాలిటీలకు స్వేచ్ఛనిస్తున్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రకటించారు.

### తొలిసారి తెలుగు భాషాభివృద్ధికి నిధులు

మూలధన వ్యయంతో ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిచనున్నట్లు వెల్లడించారు. ప్రయివేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించామన్నారు. ప్రోత్సాహకంగా ప్రాజెక్టులో 20 శాతం మేర వయొబిలిటి గ్యాప్ ఫండింగ్ ఇచ్చేలా కూటమి ప్రభుత్వం స్కీం డిజైన్ చేసిందన్నారు. ప్రాజెక్టుల గ్యాప్ ఫండింగ్ స్కీం కోసం రూ.2 వేల కోట్లతో కార్పస్ ఫండ్ కేటాయించడం ఆర్థిక మంత్రి అనుభవానికి, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. తెలుగు భాషాభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించింది ప్రభుత్వం. తొలిసారిగా తెలుగు భాషకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించింది. తెలుగు భాషకు తామిచ్చే ప్రాధాన్యతను తెలియచెప్పేలా నిధుల కేటాయించినట్లు మంత్రి పయ్యావుల వెల్లడించారు.

### మద్య వినియోగ నియంత్రణపై ఫోకస్..

మద్యపానం, మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచారం కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా కేటాయింపులు జరిపింది కూటమి ప్రభుత్వం. నవోదయం 2.0 స్కీం కింద మద్యపాన, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం కోసం నిధులు కేటాయిస్తున్నట్లు పయ్యావుల తెలిపారు. మద్యంపై వచ్చే ఆదాయమే ధ్యేయంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని.. మద్యపాన వినియోగం తగ్గించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. కాలుష్యరహిత ఆంధ్రగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేపడుతున్నట్లు బడ్జెట్‌లో ప్రస్తావించారు. రాష్ట్రంలో 50శాతం పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, జీరో కాలుష్యం ఉండేలా ప్రణాళికలు రూపకల్పనపై బడ్జెట్‌లో మంత్రి ప్రస్తావించారు.

### మౌలిక సదుపాయాలకు భారీగా నిధులు..

వివిధ అభివృద్ధి పథకాలకు కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులను కేటాయించింది. డ్రిప్ ఇరిగేషన్‌కు బడ్జెట్‌లో పెద్దపీట వేసింది. 85 వేల హెక్టార్లను డ్రిప్ ఇరిగేషన్ పరిధిలోకి తెచ్చేందుకు అనుమతులు ఇచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో 95.44 లక్షల ఇళ్లకు రక్షిత తాగునీరు అందించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, పశువుల పాకలవంటి 30 వేల పనులను ఇప్పటికే నిధులు మంజూరు చేసిన విషయాన్ని బడ్జెట్‌లో ప్రస్తావించారు. 4,300 కిలోమీటర్ల మేరకు మంజూరైన సి.సి.రోడ్లల్లో, ఇప్ప టికే 3వేల కిలోమీటర్ల మేర రోడ్లు పూర్తైనట్టు ప్రకటిం చారు. మిగిలిన 1300 కి.మీ. మేర రోడ్ల నిర్మాణం తుది దశలో ఉన్నట్టు బడ్జెట్‌లో ప్రస్తావించారు.

### రాయలసీమకు సమృద్ధి జలాలు..

నరేగా ద్వారా 72లక్షల మందికి ఉపాధి కల్పించ నున్నట్టు ఆర్థిక మంత్రి వెల్లడించారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో నదుల అనుసంధానానికి ప్రణా ళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. 200 టీఎంసీ నీటిని రాయలసీమకు తరలించేలా పనులు చేపట్టే ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే హంద్రీ-నీవా ప్రాజెక్టు కాల్వల వెడల్పు చేసే పనులు ప్రారం భమైనట్టు బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్ర నినాదంతో గణనీయమైన పురోగతి సాధించామన్నారు. మరమ్మతులు చేపట్టిన 20,059 కిలోమీటర్లలో, 17,605 కిలోమీటర్ల మేర రోడ్ల పనులు మూడు నెలల వ్యవధిలోనే పూర్తి చేసినట్టు బడ్జెట్‌లో మంత్రి ప్రకటించారు.

### 2027నాటికి పోలవరం పూర్తి..

గత ప్రభుత్వంలో కొట్టుకుపోయిన వివిధ డ్యాముల అంశాన్ని మంత్రి పయ్యావుల ప్రస్తావిస్తూ.. పోలవరం ప్రాజెక్టునే కాదు.. పల్లెల్లో పిల్ల కాల్వలను సైతం గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శనాస్త్రా లు సంధించారు.

డ్యాములు కొట్టుకుపోయినా చలించని, కన్నెత్తి చూడని పాలకుడిని గత ప్రభుత్వంలోనే చూశామని, పొరుగు రాష్ట్రంలో గేట్లు కొట్టుకుపోతే జలాలు వృధాకాకుండా.. ప్రజలు కష్టాల్లో మునగకుండా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించిన పాలకుడిని ఇక్కడ చూస్తున్నామంటూ -ముఖ్యమంత్రి చంద్ర బాబు శ్రద్ధ, పనితీరును పయ్యావుల సందర్భోచితంగా ప్రస్తావించారు. 2027నాటికి పోలవరం ప్రాజెక్టుపూర్తి చేస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పాన్ని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల పునరుద్ఘాటించారు.

# మైనారిటీల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వులు

- ఆ వర్గాల సంక్షేమానికి రూ.5434 కోట్ల భారీ కేటాయింపులు
- గత ఏడాది బడ్జెట్ కంటే రూ.1058 కోట్లు అదనం
- సబ్‌ప్లాన్ అమలు ద్వారా మైనార్టీల అభ్యున్నతికి కృషి
- గత ప్రభుత్వంలో మైనారిటీలకు అడుగడుగునా మోసమే
- బడ్జెట్‌పై మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ ప్రశంసలు
- సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్‌కు కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2025-2026 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమానికి రూ.5434 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు బడ్జెట్‌లో ఆ వర్గాలకు నిధుల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించడమే నిదర్శనమని శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో మైనార్టీలకు అడుగడుగునా మోసమే ఎదురైందని, మైనార్టీ వర్గాలను మభ్యపెట్టి వారి సంక్షేమాన్ని అప్పటి ప్రభుత్వం తుంగలో తొక్కిందని ధ్వజమెత్తారు. తాజా బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వటంతో ఆ వర్గాల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వు చిగురిస్తోందన్నారు.

### అదనంగా రూ.1058 కోట్లు

మైనార్టీల అభివృద్ధికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కంకణబద్ధంగా కృషి చేస్తున్నదని, 2024-2025 బడ్జెట్లో రూ. 4376 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత 2025-2026 బడ్జెట్లో అదనంగా రూ.1058 కోట్లు కేటాయించిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మైనారిటీ సబ్‌ప్లాన్ ద్వారా, ఇతర శాఖల ద్వారా మైనార్టీలు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్‌ప్లాన్‌కు రూ. 2512 కోట్లు కేటాయించారన్నారు. 2024-2025 బడ్జెట్‌లో మైనారిటీ సబ్‌ప్లాన్ అమలుకు రూ.1568 కోట్లు కేటాయించారని, ప్రస్తుత బడ్జెట్లో అదనంగా రూ.944 కోట్లు బడ్జెట్ కేటాయించడంతో మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత వెల్లడవుతోందన్నారు.

### నిలిపివేసిన పథకాల పునరుద్ధరణ

2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటన్నింటినీ నిలిపివేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగిపునరుద్ధరించి, కార్యాచరణ బద్ధంగా శ్రీకారం చుట్టి అమలుచేస్తున్నట్లు



మంత్రి ఫరూక్ వెల్లడించారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు నిలిపివేసిన గౌరవ వేతనాలకు సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరానికి రూ.45 కోట్లు చెల్లింపులు కూడా చేశామని పేర్కొన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత

ప్రస్తుత బడ్జెట్లో ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కోసం రూ.560 కోట్లు, ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు రూ.173.57 కోట్లు, ఆర్టీఎఫ్ అండ్ ఎండీఎఫ్‌కు రూ.229 కోట్లు, డాక్టర్ ఏపీజే కలాం ఓవర్సీస్ పథకానికి రూ.20 కోట్లు, ఇమాములు, మౌజనులకు వేతనాలకు రూ.90 కోట్లు, హజ్ యాత్రికులకు రూ.14 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ.10.80 కోట్లు కేటాయించారన్నారు. అలాగే క్రైస్తవ మైనారిటీల ఉపాధి, ఆర్థిక చేయూత కోసం రూ.20 కోట్లు, పాస్టర్లకు రూ.30.49 కోట్లు కేటాయించారన్నారు. జెరూసలేం యాత్రికులకు రాయితీ కోసం రూ.1.50 కోట్లు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ పథకానికి రూ.1.50 కోట్లు, ఆర్టీఎఫ్ అండ్ ఎంటీఎఫ్‌కు రూ.12 కోట్లు కేటాయించారన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న హజ్ భవనాల పూర్తి, మసీదులు, ఈద్గాలు, షాదీఖానాలు, చర్చిలు, తదితర వాటికి మరమ్మతుల కోసం నిధులు విడుదల చేసి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.

### సబ్ ప్లాన్ ద్వారా మరింత లబ్ధి

మైనారిటీ సబ్ ప్లాన్ అమలు ద్వారా మైనార్టీలకు మరింత మేలు చేకూరుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం 2024-205 ఆర్థిక సంవత్సరంలో రూ.2808.75 కోట్లు బడ్జెట్లో కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్లో అదనంగా రూ.112.70 కోట్లు కేటాయించి మొత్తం రూ. 2921.98 కోట్లు మొత్తంతో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేసిందన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ.2512.98 కోట్లు, మైనార్టీ సంక్షేమ విభాగం ద్వారా రూ.2921.45 కోట్లు, మొత్తం రూ.5434.43 కోట్ల బడ్జెట్‌తో 2025-2026 వార్షిక ప్రణాళిక అమలు చేయబోతున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయడంపై మైనార్టీ వర్గాల ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు మైనార్టీ వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# బీసీలకు వెన్నుదన్నుగా బడ్జెట్

- ఎన్నికల హామీలను నెరవేర్చేలా రూపకల్పన
- బీసీల చరిత్రలో ఎరుగని కేటాయింపులు
- రూ.47,456 కోట్లతో అత్యధిక ప్రాధాన్యత
- 5 ఏళ్లలో బీసీలకు జగన్ వెచ్చించింది రూ.1,36,379 కోట్లే
- రెండేళ్లలో రూ.86,464.17 కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబు
- వెయ్యి కోట్లతో ఆదరణ పథకం పునరుద్ధరణ
- నేతన్నలకు, నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్
- సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు
- బడ్జెట్‌పై బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత హర్షం

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలో అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీలకు వెన్నుదన్నుగా నిలిచే బడ్జెట్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రూ.వెయ్యి కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బీసీలకు అత్యధిక కేటాయింపులు చేసిన బడ్జెట్ ఇదేనంటూ సీఎం చంద్రబాబుకు, మంత్రి కేశవ్‌కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా రూ.3,22,359కోట్ల భారీ బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల ప్రవేశపెట్టారన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాల కోసం భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, తల్లికి వందనం పథకం అమలుకు 9,407 కోట్లు కేటాయించారన్నారు. వ్యవసాయానికి 48,340 కోట్లు కేటాయిస్తూ, రైతులతో పాటు బీసీలకూ బడ్జెట్‌లో పెద్దపీట వేశారన్నారు. ముఖ్యంగా బీసీలకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేటాయింపులు చేశారన్నారు. ఉమ్మడి ఏపీలోనూ ఇంత పెద్ద మొత్తంలో బీసీలకు బడ్జెట్ కేటాయింపులు చేయ లేదన్నారు. గతేడాది రూ.39,007 కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది రూ.47,456 కోట్లు కేటాయించారని, గతేడాది కంటే ఇది రూ.8,450 కోట్లు అదనమని తెలిపారు.

### రెండేళ్లలో రూ.86,464 కోట్లు

ప్రస్తుత బడ్జెట్‌లో రూ.47,456 కోట్లు, గతేడాది రూ.39,007 కోట్లు... ఇలా రెండేళ్లలో బీసీల అభ్యున్నతికి రూ. 86,464.17 కోట్లు కేటాయించారని మంత్రి సవిత తెలిపారు. జగన్ 5 ఏళ్లలో బీసీలకు రూ.1,36,379 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం రెండేళ్లలోనే 86,464.17 కోట్లు



వెచ్చిస్తోందన్నారు. బీసీల పట్ల సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని మంత్రి తెలిపారు. బీసీలకు కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు దారిమళ్లించిన ఘనుడు జగన్ అని మంత్రి సవిత విమర్శించారు.

### వెయ్యి కోట్లతో ఆదరణ పునరుద్ధరణ

కనుమరుగవుతున్న కులవృత్తులకు సీఎం చంద్రబాబు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ఆదరణ పథకాన్ని నిలిపేసి బీసీల కడుపు కొట్టారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు రాకతో మరోసారి ఆదరణ పథకం పునరుద్ధరిస్తున్నామని, కుల వృత్తులకు మంచి రోజులు వచ్చాయని మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు.

### రూ.4,890 కోట్లతో కాపులకు అందలం

బీసీలతో పాటు ఆర్థికంగా ఉన్న వెనుకబడిన కులాలకు కూడా సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. దీనిలో భాగంగా ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రూ.10,619 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారన్నారు. ఇందులో కాపు లకు రూ.4.890 కోట్లు కేటాయించి, ఆ సామాజిక వర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి రుజువు చేసుకున్నారన్నారు. ఈబీసీ కార్పొరేషన్‌కు రూ.916.77 కోట్లు, బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.345.45 కోట్లు, ఆర్యవైశ్య కార్పొ రేషన్‌కు రూ.545.05 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్ కు రూ.260.18కోట్లు, కమ్మ కార్పొరేషన్‌కు రూ.1,711.42 కోట్లు, రెడ్డి కార్పొరేషన్‌కు రూ.1,946.56 కోట్లు కేటాయించినట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### నేతన్నకు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులకు, నాయీ బ్రాహ్మణులకు, మత్స్యకారులకు ఉచిత విద్యుత్ అందివ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. సెలూన్ షాపులు నిర్వహించే నాయీ బ్రాహ్మణులకు కూడా 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.450 కోట్లు వెచ్చిస్తోందని మంత్రి తెలిపారు.

### చేనేతకు రూ.138.08 కోట్లు...

రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తూనే, ప్రస్తుత బడ్జెట్‌లో చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం రూ.138.08 కోట్లు కేటాయించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్పుల కింద 3,377 కోట్లు కేటాయించినట్లు మంత్రి సవిత వెల్లడించారు.

చైతన్యరథం

# హామీలు నెరవేర్చేలా బడ్జెట్ కేటాయింపులు

- మున్సిపల్ శాఖకు రూ.13,862 కోట్లు హర్షణీయం
- మున్సిపాలిటీల నిధులు వాటిల్లో మాత్రమే ఖర్చు
- రాజధాని పనుల కోసం ప్రజలపై భారం మోపబోం
- ఇంజనీర్ల కమిటీ నిర్ణయం మేరకే టెండర్ ధరలు
- ఈ నెల 10 తర్వాత నిర్మాణాలు ప్రారంభిస్తాం
- అమరావతిపై అవాస్తవాలతో మభ్యపెడుతున్నారు
- గత ప్రభుత్వంలో ఆర్థిక విధ్వంసంతో నాశనం
- పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ



అమరావతి(చైతన్యరథం): ఆర్థిక క్రమశిక్షణ లేమితో రాష్ట్రం ఎలా అతలాకుతలం అవుతుందనేందుకు వైసీపీ పాలనే నిదర్శనమని మున్సిపల్ మంత్రి పొంగూరు నారా యణ పేర్కొన్నారు. బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు, సీఆర్డీఏకు అధిక నిధులు కేటాయిం చినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం సచివాలయంలో పబ్లిసి టీ సెల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వానికి పాలన చేత కాకపోవడంతో కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘ నిధులు సైతం మళ్లించడంతో రాష్ట్రాభి వృద్ధి కుంటుపడిందన్నారు. ఇక మున్సిపల్ శాఖ విషయానికి వస్తే ప్రజలు మున్సిపాలి టీలు, కార్పొరేషన్లకు ప్రజలు చెల్లించే పన్నులు చట్టం ప్రకారం స్వపరిపాలనలో భాగంగా ఆ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయవచ్చు. గత ప్రభుత్వం స్వపరిపాలనకు చరమగీతం పాడుతూ సీఎఫ్ఎంఎస్‌కు మళ్లించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. దీంతో కనీసం బ్లీచింగ్ కొనటానికి కూడా నిధులు లేక అల్లాడిపోయే పరిస్థితి నెలకొందని ఆవే దన వ్యక్తం చేశారు. అలా అన్ని శాఖలను ఆర్థికంగా సర్వనాశనం చేశారు. కూటమి అధి కారంలోకి రాగానే చంద్రబాబు ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి ఆయా మున్సిపాలిటీలలో ప్రజలు చెల్లించే పన్నులు అక్కడే ఖర్చు చేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ శాఖకు బడ్జెట్‌లో పెద్దపీట వేస్తూ రూ.13,862 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అందులో రూ.6 వేల కోట్లు సీఆర్డీఏకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఒక్కో హామీని నెరవేర్చే క్రమం లో భాగంగా ఎన్టీయార్ భరోసా పింఛన్లకు రూ.27,518 కోట్లు, అలాగే దీపం 2 పథకం నిర్వహిణకు రూ.2,600 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6300 కోట్లు, తల్లికి వందనంలో కుటుంబంలో చదువుకునే పిల్లలు ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇచ్చేందుకు రూ.9,407 కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది మే లోపు తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఇక ఎస్సీల సంక్షేమానికి రూ. 20,280 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ. 47,456 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం రూ.5,434 కోట్లు బడ్జెట్ కేటాయించి పేదల పక్షపాతి అని చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నారు. అదే గత ప్రభుత్వ పాలకులు ఆర్థికంగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం అమృత్ పథకంలో భాగంగా ఇచ్చిన రూ.8,500 కోట్లు మున్సిపల్ శాఖ ద్వారా ఖర్చే చేయలేకపోయారని మండిపడ్డారు. ఇందుకు గత ప్రభు త్వం మ్యాచింగ్ ఫండ్ ఇవ్వకపోవడమే కారణమన్నారు. మ్యాచింగ్ ఫండ్ 30 శాతం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడంతో ఎన్నో నిధులు వినియోగించుకోలేకపోయిన పరిస్థితి నెలకొందని చెప్పారు. నీలి పత్రిక కూటమి ప్రభుత్వంపై అబద్ధపు రాతలు రాస్తూ అవే నిజాలని ప్రజలను నమ్మించాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.4382 ఖర్చవుతుం దని, కానీ జగన్ పత్రికలో మాత్రం చదరపు అడుగుకు రూ.9300 ఖర్చవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విషప్రచారం చేస్తున్నారన్నారు. ఇతర అదనపు వసతులు, జీఎస్టీతో పాటు ఇతర పన్నులు కలుపుకుని మొత్తం రూ.516 కోట్లు ఖర్చవుతుంద న్నారు. మంత్రులు, జడ్జీల బంగళాల నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.10,042 ఖర్చు అవుతుందని రాశారు. కానీ వాస్తవంగా చదరపు అడుగుకు రూ.4,264 మాత్ర మే ఖర్చవుతుందని ఘోరంగా రాస్తున్నారు. అలాగే ఇతర సదుపాయాలకు రూ.401 కోట్లు, పన్నులు కలుపుకుంటే రూ.492 కోట్లు మాత్రమే అని వివరించారు. నిర్మా ణంలో నాణ్యతకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఇంజనీర్ల కమిటీ నిర్ధారించిన ధరల మేరకే టెండర్లు పిలిచాం తప్ప ఏ కాంట్రాక్టర్‌కు కట్టబెట్టేందుకు చేయలేదన్నా రు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అమరావతి టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందని చెప్పిన ఆయన మార్చి 10న టెండర్లు ఖరారు చేసి ఆ తర్వాత పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు తెలిపారు. అమరావతి సీడ్ కేపిటల్ నుంచి 16వ నెంబర్ జాతీయ రహదారికి కలిపే రోడ్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని వివ రించారు. వీటి తర్వాత మధ్యలో నిర్మాణం నిలిచిపోయిన సీడ్ యాక్సిస్ రోడ్ నిర్మా ణం కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## అన్నివర్గాలకు మేలు చేసేలా బడ్జెట్

- సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి భరోసా
- మూలధన వ్యయం పెంపుతో భవిష్యత్తుకు బాటలు
- వసతుల కల్పనతో పెట్టుబడుల సాధనకు అవకాశం
- సూపర్‌సిక్స్ పథకాల అమలు దిశగా కేటాయింపులు
- పంచాయతీరాజ్‌కు కేటాయింపులతో పల్లెల అభివృద్ధి
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పూర్తిస్థాయి భరోసానిచ్చేలా బడ్జెట్ అన్ని వర్గాల మన్ననలు అందుకుంటుందని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఓ వైపు మౌలికవసతుల అభివృద్ధిని పెంచేందుకు మూలధన వ్యయాన్ని భారీగా పెంచి భవిష్యత్తుకు బాటలు వేస్తే, మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు తగిన కేటాయింపులు చేశారని పేర్కొన్నారు. అసెంబ్లీలో శుక్రవారం 2025-2026 వార్షిక బడ్జెట్ అనంతరం పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, శాసనసభ విప్‌లు బొమ్మిడి నాయకర్, అరవ శ్రీధర్, బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యేలతో కలిసి నాదెం డ్ల మీడియాతో మాట్లాడారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.47 వేల కోట్లను మూల ధన వ్యయం కింద ప్రతిపాదించడంపై హర్షం వ్యక్తం చేశారు. సూపర్‌సిక్స్‌లో పింఛన్ల పథకానికి నిధులు, ఉచిత గ్యాస్ సిలిండర్లు దీపం 2 అమలుకు రూ.2,601 కోట్లు కేటాయింపులు జరిగాయి. అన్నదాత సుఖీభవ మేలో తల్లికి వందనం పథకం కింద చదువుకునే బిడ్డలకు రూ.15 వేలు ఇచ్చేందుకు రూ.9,407 కోట్లు కేటాయించడం హర్షణీయం. జల్‌జీవన్ మిషన్ కోసం గతంలో కేంద్రం నుంచి వచ్చిన రూ.13,499 కోట్లు అప్పటి ప్రభుత్వం సక్రమంగా వినియోగించలేక పోయింది. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించినందుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

### జల్‌జీవన్ మిషన్ గడువు పెంపు

సూపర్‌సిక్స్ పథకం ప్రతి ఇంటికీ రక్షిత నీరు సరఫరాలో భాగంగా పంచాయ తీరాజ్ శాఖ ద్వారా 95.44 లక్షల కుటుంబాలకు తాగునీటి సరఫరా కోసం ప్రతిపాదిం చాం. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని జల జీవన్‌మిషన్ అమలు గడువు గత ఏడాదే ముగి యగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చొరవతో మరో నాలుగేళ్లు కేంద్రం పొడిగిం చినట్లు చెప్పారు. వ్యవసాయ శాఖ నుంచి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవ సాయ, ఉద్యానవన రంగాలకు రూ.13,494 కోట్లు కేటాయింపులు చేసి అన్నదాతకు అన్ని విధాలా అండగా నిలిచే ప్రయత్నం చేశారని తెలిపారు.

### విద్యుత్ సబ్సిడీతో ఆక్వా రంగానికి ఊతం

పవన్‌కళ్యాణ్ గతంలో పిఠాపురం నియోజకవర్గంలో చేబ్రోలు గ్రామాన్ని సంద ర్శించి పట్టు రైతుల ఆవేదనను తెలుసుకున్నారు. వారికి భరోసా ఇచ్చే విధంగా మంచి కార్యక్రమం తీసుకువస్తామని చెప్పారు. ఈ రోజు ఆ హామీని అమలు చేసే దిశగా ప్రతి పాదనలు ఆమోదిస్తూ లిఫ్ టూ క్లాత్ అనే కార్యక్రమాన్ని ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం అభినందనీయం. వైసీపీ ప్రభుత్వం ఒక మాఫియాలా ఏర్పడి ఆక్వా రంగాన్ని, రైతాంగా న్ని దెబ్బతీశారు. ఆక్వా రంగానికి వాడే విద్యుత్‌కు యూనిట్‌కు రూ.3.80 వసూలు చేశా రు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు యూని ట్ రూపాయిన్నర ప్రతిపాదించి ఆ రంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను జనసేన, పవన్‌కళ్యాణ్ తరఫున స్వాగతిస్తున్నామని తెలిపారు.

## ఎస్సీ సంక్షేమానికి పెద్దపీట

మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంది. ఎస్సీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సంక్షేమ హాస్టల్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చాం. పేదల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందనేదానికి ఈ బడ్జెటే నిదర్శనం. వెలుగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదు. గత ఐదేళ్లలో వెలుగొండ ప్రాజెక్టుకి వైసీపీ ప్రభుత్వం ఏం చేసింది. నాడు ప్రాజెక్ట్ పూర్తి చేసి జాతికి అంకితం చేశామన్న వారు నేడు నిధుల గురించి మాట్లాడటం ఏమిటి? జగన్ జిల్లా ప్రజలను మోసం చేశారని వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఒప్పుకున్నందుకు సం తోషంగా ఉంది. వైసీపీ నాయకులు, ఎమ్మెల్యే చంద్రశేఖర్ గానీ వెలిగొండ కోసం పాద యాత్రలు చేయాల్సిన అవసరం లేదు. వైసీపీ ఎమ్మెల్యేలకు చేతనైతే ముందు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలి. వైసీపీ ఎమ్మెల్యేలు ఇకనైనా నాటకాలు మాని నిజా లు మాట్లాడాలి. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వెలి గొండకు కేటాయించిన నిధులతో పనులు వేగవంతం చేస్తాం. రానున్న రోజుల్లో కూడా ఈ ప్రాజెక్టుకు సరిపడా నిధులను కేటాయించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## పర్యాటకాభివృద్ధి, సాంస్కృతిక శాఖకు పెద్దపీట

పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



ఎన్నికల మేనిఫెస్టో అమలు చేసే లక్ష్యంగా రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షే మానికి ఊతమిచ్చేలా బడ్జెట్ ఉంది. 2025-26 సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో పర్యాటక రంగం అభి వృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. బడ్జెట్‌లో యువజన, పర్యాటక, సాంస్కృతికశాఖకు రూ.469 కోట్లు కేటాయింపులు చేయడం అభినం దనీయం. పర్యాటక, అతిథ్య రంగాల్లో ఉద్యోగాల కల్పనపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. స్థూల జాతీయోత్పత్తికి పర్యాటక రంగం ఊతమిస్తుంది. ఏపీని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడం పై ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నాం. పర్యాటక స్థలాల్లో మౌలిక వసతుల మెరుగుపై దృష్టి పెట్టాం. అఖండ గోదావరి, గండి కోట ప్రాజెక్టులకు నిధులు కేటాయించి నందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదా లు. భవిష్యత్‌లో మరింత సహకారం అందిస్తుందని ఆకాంక్షించారు. తెలుగు భాషాభివృద్ధి ప్రచారం కోసం బడ్జెట్‌లో ప్రత్యేక నిధుల కేటాయింపు సంతోషక రం.తెలుగు భాష పరిరక్షణ,కళా సాంస్కృ తిక వైభవానికి కృషిలో ప్రభుత్వ చిత్త శు ద్ధికి ఈ కేటాయింపులే నిదర్శనం.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి బాటలు

- పతనమైన ఆర్థిక వ్యవస్థకు ప్రాణం పోసే దిశగా అడుగులు
- వైద్య,ఆరోగ్య రంగానికి ప్రాధాన్యత
- సంక్షేమం, అభివృద్ధి సమతుల్యానికి చర్యలు
- మూల ధన వ్యయానికి పెరిగిన కేటాయింపులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అభినందనలు
- బడ్జెట్‌పై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ హర్షం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ రాష్ట్ర పునర్నిర్మాణానికి ముందడుగు వంటిదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద బడ్జెట్‌పై మంత్రి స్పందించారు. కూటమి ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి రాష్ట్ర బడ్జెట్ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిని సమతుల్యం చేసేందుకు జరిగిన ప్రయత్నమన్నారు. 2019-24లో గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టి అభివృద్ధి దిశగా, పరుగులు పెట్టించే దిశగా బడ్జెట్ ప్రతిపాదనలు వున్నాయన్నారు.

### ఆరోగ్యరంగానికి అధిక కేటాయింపులు

ఆరోగ్య రంగానికి పెద్దపీట వేశారని, ఈ బడ్జెట్లో ఆరోగ్య రంగానికి రూ.19,264 కోట్లు కేటాయించినందుకు ఎన్డీయే ప్రభుత్వానికి మంత్రి సత్యకుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఇది మొత్తం బడ్జెట్ కేటాయింపులో దాదాపు 6 శాతం మేర ఉందన్నారు. ఇది 2024-25 కంటే దాదాపు 4 శాతం ఎక్కువ అని అన్నారు. 2025-26 సంవత్సరానికి ఆరోగ్య రంగానికి కేటాయింపు, 2023-24 కంటే 29 శాతం ఎక్కువగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రజలందరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమాను ప్రవేశపెడతామని ఆర్థిక మంత్రి ప్రకటించడం హర్షణీయమన్నారు. అదే విధంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్‌కు రూ.2,299 కోట్లు, ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎంఏబీహెచ్ఐఎం) కోసం రూ.1,158 కోట్లు



కేటాయించారని మంత్రి వివరించారు. 2019-24లో మొత్తం ఆర్థిక వ్యవస్థ పతనావస్థకు చేరిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వ బడ్జెట్, 'ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన' ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించడానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. వివిధ రంగాలకు వనరులను జాగ్రత్తగా కేటాయించడం ద్వారా అందుబాటులో ఉన్న వనరుల నుండి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు నిజాయితీగా చేసిన ప్రయత్నమే ఈ బడ్జెట్ ప్రతిపాదనలని ఆయన అన్నారు. ఈ ప్రక్రియలో ఆర్థిక, ఆదాయ లోటును అదుపులో ఉంచడానికి ఆర్థిక క్రమశిక్షణ సూత్రాలకు కట్టుబడి ఉండటానికి ఆర్థిక మంత్రి చేసిన ప్రయత్నాలను బడ్జెట్ ప్రతిబింబించిందన్నారు.

### స్వర్ణాంధ్ర సాకారం దిశగా..

ఇది 2047 నాటికి 'స్వర్ణాంధ్రప్రదేశ్' సాకారానికి మార్గాన్ని చూపుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇచ్చిన రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షల సాకారంలో కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందనే విశ్వాసాన్ని బడ్జెట్ కలిగిస్తోందన్నారు. వివిధ రంగాలకు అవసరమైన నిధుల కేటాయింపు ద్వారా సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసే విషయంలో కూటమి ప్రభుత్వ నిబద్ధతను ఈ బడ్జెట్ తెలియచేస్తోందని తెలిపారు. వివిధ వర్గాల ప్రజల సంక్షేమం, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మూలధన వ్యయం కోసం పెరిగిన కేటాయింపుల ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వంటి ప్రాధాన్యతా రంగాలకు బడ్జెట్ కేటాయింపులలో ఇచ్చిన ప్రాధాన్యత వెల్లడవుతోందన్నారు. 2025-26 బడ్జెట్‌లో మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత దక్కిందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి ఒక మంచి ఉద్దేశ్యంతో బాధ్యతాయుతమైన 2025-26 బడ్జెట్‌ను రూపొందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను తాను అభినందిస్తున్నానని మంత్రి సత్యకుమార్ తెలిపారు

## బీసీల సంక్షేమానికి ప్రాధాన్యం

**- మంత్రి కొల్లు రవీంద్ర**

రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ కేటాయిం పు లు ఉన్నాయి. ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలు లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు ప్రభుత్వ చిత్తశు ద్ధికి అద్దం పడుతున్నాయి. తల్లికి వంద నం, అన్నదాత సుఖీభవ, పింఛన్లకు బడ్జెట్ కేటాయింపులు అభినందనీయం. గతంలో సంక్షేమానికి నిధులు కేటా యించి ఇతర అవసరాలకు మళ్లించి బడుగు బలహీనర్గాలను దగా చేశారు. కానీ నేటి బడ్జెట్లో ప్రధానంగా బడుగు బలహీనర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సంతోషంగా ఉంది. బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు, ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు కేటాయించడం శుభ పరిణామం. బీసీల అభివృద్ధికి దోహ దం చేసేలా బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చిన ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని బీసీలందరి తరపున ధన్య వాదాలు. పోలవరం,అమరావతి వంటి



అభివృద్ధి. గృహ నిర్మాణం, రోడ్ల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయింపులు అభినందనీయం. సారా రహిత రాష్ట్రమే లక్ష్యంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం కోసం కూడా ప్రత్యేకంగా నిధుల కేటాయింపు సంతోషంగా ఉంది. ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని విజన్ 2047 లక్ష్యం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తుందనే నమ్మకం పెరిగింది.

## రాష్ట్ర ప్రగతికి ఊతమిచ్చేలా బడ్జెట్

**మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్‌లో అన్ని రంగాలు, వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించడం మంచి పరిణామం. అభివృద్ధి, సం క్షేమాల కలబోతగా బడ్జెట్ కేటాయింపుల్లో సమతుల్యత కనిపిస్తోంది. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు నిధుల కేటాయింపు ద్వారా ఎన్నికల హామీలు, సూపర్‌సిక్స్ అమలులో ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. మళ్లీ రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించేలా మౌలిక సదుపాయాల కల్పనకు ఊతమిచ్చేలా బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రవాణా శాఖతో కలిపి రహదారులు, భవనాల శాఖకు రూ.8,785 కోట్ల కేటాయింపులు జరిగాయి. గత ప్రభుత్వంలో రోడ్ల అధ్వానంతో ప్రజలు నరకయాతన అనుభవించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా దాదాపు 90 శాతం పైగా రోడ్ల మరమ్మతుల ను కేవలం మూడు నెలల్లో చేపట్టగలిగాం. చంద్రబాబు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని రోడ్లను తీర్చిదిద్దడం ద్వారా ఆర్అండ్‌బీ శాఖకు పూర్వవైభవం తీసుకొస్తాం. రాష్ట్రంలో రహదారులు, వంతెనల పునర్నిర్మాణ ప్రాజెక్టుల కింద 2,522 కి.మీ రహదారుల విస్తరణ పనులు.. 464



వంతెనల నిర్మాణ /పునర్నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నాం. రాష్ట్రంలో రహదారులు వంటి కీలక రం గాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పెట్టుబడులు ఆకర్షించేందుకు, టూరిజం వంటి రంగాల అభివృద్ధికి దోహదమవుతోంది.

## 7,797 జేజేఎల్ పనులకు క్యాబినెట్ ఆమోదం

**గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి**

జల్‌జీవన్ మిషన్ కింద రూ.2,010 కోట్ల విలువైన 7,797 పనులను చేపట్టేం దుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ పనులను తొమ్మిది మాసాల కాలంలో పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించడం జరిగింది. అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతు ల్యత ప్రతిబింబించే విధంగా బడ్జెట్ ఉంది. గృహ నిర్మాణానికి సంబంధించి గత ప్రభు త్వం యూనిట్ కాస్టుగా రూ.1.80 లక్షలు చెల్లిస్తే ప్రస్తుతం యూనిట్ కాస్ట్‌ను రూ.2.50 లక్షలుగా నిర్ణయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, బీసీలకు లక్ష రూపాయలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం చెల్లించిన రూ.1.80 లక్షలతో కూడా రూ.30 వేలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి మిగిలిన మొత్తం కేంద్ర ప్రభుత్వం నుంచే ఇచ్చింది. గత ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు సంబంధించి ఇంకా రాష్ట్రంలో 5.5 లక్షల గృహాలు మొదలు కావాల్సి ఉంది. యూనిట్ కాస్ట్



తక్కువగా ఉండటం, సిమెంటు ధరలు, అదనపు భారంతో నిర్మా ణాలు అనుకున్న విధంగా పూర్తి చేయలేకపోయారు. వాటిని పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. తమ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇళ్ల నిర్మాణానికి అదనపు సాయం అందించటం వల్ల రూ.4,135 కోట్ల భారం పడింది. రాష్ట్ర అభివృద్ధి కోసం పాటు పడటం వైసీపీ డీఎన్ఏలోనే లేదు. సంక్షేమం పేరుతో గత ప్రభుత్వం 10 లక్షల కోట్ల అప్పును రాష్ట్ర ప్రజలపై భారం మోపి నిధులను దారి మళ్లించింది.

## ఇరిగేషన్‌కు అత్యంత ప్రాధాన్యం

**మంత్రి నిమ్మల రామానాయుడు**

అణుబాంబు విస్ఫోటనం నుంచి హిరోషిమా, నాగసాకి తట్టుకుని మళ్లీ ఎలా అభివృ ద్ధి చెందిందో అదేవిధంగా జగన్ విధ్వంసం నుంచి నిర్మాణం వైపు నడిపించేలా రాష్ట్ర బడ్జెట్ స్ఫూర్తిదాయకంగా ఉంది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బడ్జెట్‌లో ఇరిగేషన్ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు గోదావరి జలాలు ప్రవహించేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. రాయలసీమ ప్రాం తాన్ని సస్యశ్యామలం చేసే హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు



పెద్ద పీటవేస్తూ నిధులు కేటాయింపు జరిగింది. అత్యంత వెనుకబడిన, ఫ్లోరైడ్ బాధితులున్న ప్రకాశం జిల్లాకు వెలిగొండ పూర్తి చేయడం ద్వారా ఆ ప్రాంతవాసుల చిరకాల కోరిక నెరవేర నుంది. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దేలా బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారు.

ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ప్రాధాన్యత ఇచ్చి పనులు ప్రారంభించే విధంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. నీరు చెట్టు నుంచి ఇరిగేషన్ పనుల వరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి ప్రభుత్వంపై విశ్వసనీయత పెంచాం. నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు రాష్ట్రంలో ఇరిగేషన్‌కు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు.

# రాష్ట్ర సమ్మిళిత అభివృద్ధికి దోహదం

- విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత
- ఎస్సీ, ఎస్టీ, బీసీ,మహిళల అభివృద్ధికి పెద్దపీట
- బడ్జెట్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందన



అమరావతి (చైతన్యరథం): ప్రాధాన్యతా రంగాలకు పెద్దపీట వేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో పయనించేందుకు రాష్ట్ర బడ్జెట్ దోహదపడుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మద్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై ఒక ప్రకటనలో మంత్రి కొండపల్లి స్పందించారు. తన శాఖకు సంబంధించి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని జాతీయ గ్రామీణ జీవనోపాధుల పథకం(ఎన్ఆర్ఎల్ఎం)కు గత ఏడాది బడ్జెట్లో రూ.325 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రూ. 790 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. గ్రామీణ పేదల జీవనోపాధుల అభివృద్ధికి ఈ కేటాయింపులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. ఎన్ఆర్ఎల్ఎం స్కీంకు అధిక మొత్తంలో కేటాయించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఆవిష్కరణలు, పెట్టుబడుల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఒకేచోట అన్ని వసతులు కల్పించి సూక్ష్మ పెట్టుబడులను అభివృద్ధి పరచవచ్చని తెలిపారు. ఇదేవిధంగా రైతు ఉత్పత్తిదారుల అభివృద్ధి కోసం వివిధ పథకాల అమలు, గ్రామీణ పేదల జీవన ప్రమాణాల పెంపు కోసం నూతన ఆవిష్కరణలను అభివృద్ధి చేయవచ్చన్నారు. ఓపెన్ నెట్వర్క్ ద్వారా డిజిటల్ ప్లాట్ ఫాంను అభివృద్ధి చేసి స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు అధిక ధర లభించే విధంగా దోహదం చేస్తుందన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళలు, రైతు ఉత్పత్తి సంస్థల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందన్నారు. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం(పీపీపీ)తో కొత్త అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రోత్సాహంగా ప్రాజెక్టు వ్యయంలో 20 శాతం వరకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్ కోసం ఓ వినూత్న పథకాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా రూ. 2000 కోట్ల కార్పస్ ఫండ్‌ను ప్రతిపాదించడం శుభ సూచకమని తెలియజేశారు. ఇదేవిధంగా రాష్ట్ర బడ్జెట్ లో సూక్ష్మ, చిన్న, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చారని తెలిపారు. మొదటి సారిగా తెలుగుభాషాభివృద్ధి కోసం పది కోట్ల రూపాయలు కేటాయించడం తెలుగు భాష, సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడతుందని తెలిపారు. నైపుణ్య అభివృద్ధి, నైపుణ్య శిక్షణకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఆదరణ పథకాన్ని పునరుద్ధరించటం ద్వారా వివిధ వృత్తుల ద్వారా జీవనోపాధి పొందుతున్న బడుగు, బలహీన వర్గాలకు చేయూతను అందించేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయం మరోసారి రుజువయిందన్నారు. ఎస్సీలు, ఎస్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులిచ్చి గతంలో మూతబడిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించారని తెలిపారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాలు, ఐటిడిఏల అభివృద్ధికి అత్యధికంగా నిధులు ఇవ్వడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారని మంత్రి కొండపల్లి తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖకు రూ. 1028 కోట్ల నిధులు ఇవ్వడం ద్వారా పెద్ద ఎత్తున రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి ఉద్యోగ, ఉపాధి కల్పనకు పెద్దపీట వేసే విధంగా బడ్జెట్లో కేటాయింపులు ఉన్నాయన్నారు. నీటిపారుదల, వ్యవసాయం, ప్రాథమిక, ఉన్నత విద్యారంగానికి అత్యధికంగా నిధులు కేటాయించారని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో తల్లికి వందనం పథకం ద్వారా చదువుకుంటున్న పిల్లలకు ప్రతి ఒక్కరికి రూ. 15వేల వంతున వారి తల్లిదండ్రులకు నిధులు ఇచ్చే పథకాన్ని ప్రారంభిస్తున్నామనిన్నారు. ఈ పథకం రాష్ట్రంలో విధ్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలియజేశారు. వైద్య రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల రూపాయల ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం.. సామాన్య పేదల ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని తెలియజేశారు. మరోవైపు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహాదం చేసే అమరావతి, పోలవరం నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు తీయించేందుకు ఈ బడ్జెట్ ఎంతగానో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల కార్యకలాపాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని, రాష్ట్ర ఆర్థిక, రాజకీయ కార్యకలాపాలను ప్రభావితం చేసేంతగా డ్వాక్రా సంఘాలు అభివృద్ధి చెందాయని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రస్తావించడం డ్వాక్రా మహిళ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న సానుకూల దృక్పథాన్ని తెలియజేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## స్వర్ణాంధ్ర దిశగా తొలి అడుగు

- విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం
- బడ్జెట్‌పై కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం



అమరావతి (చైతన్యరథం): స్వర్ణాంధ్ర – 2047 లక్ష్యాలను చేరుకునేలా, సూపర్ సిక్స్ హామీలను నిజం చేసే దిశగా రాష్ట్ర బడ్జెట్ ఉందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సుభాష్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం రాజధాని మార్పు పేరుతో మూడు ముక్కలాట ఆడిందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చిందన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచకం కారణంగా ఆంధ్రప్రదేశ్ రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని స్వయంగా నీతి ఆయోగే వెల్లడించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కాంట్రాక్టర్లు బ్లాక్‌లిస్టులో పెట్టిన పరిస్థితి వచ్చింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా చేసిన అణు దాడిలో జపాన్ ఎంతగా నష్టపోయిందో.. అంతటి విధ్వంసకర పరిస్థితులు గత ఐదేళ్లలో రాష్ట్రంలో మనం చూసాం.. అటువంటి పరిస్థితుల్ని అధిగమించి, రాష్ట్రం తిరిగి స్వర్ణాంధ్రగా మారాలంటే చంద్రబాబు వంటి సమర్థవంతుడి నాయకత్వం అవసరమని ప్రజలు భావించి గత ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని 93 శాతం సీట్లు, 57 శాతం ఓట్లతో 164 స్థానాల్లో గెలిపించి అఖండ విజయం కట్టబెట్టారన్నారు. ఈ దారుణ పరిస్థితుల్ని అధిగమించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోందని మంత్రి సుభాష్ అన్నారు.

స్వర్ణాంధ్ర దిశగా ఈ బడ్జెట్ తొలి అడుగు అని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో 62 శాతం జనాభాకు ఆసరాగా ఉన్న వ్యవసాయ రంగంలోని రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద డ్రిప్ ఇరిగేషన్ పథకానికి కావాల్సిన కేటాయింపులు చేసింది. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు అందించేలా కేటాయింపులు జరిగాయి. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే ఆర్థిక సహాయాన్ని పదివేల రూపాయల నుండి 20వేల రూపాయలకు రెట్టింపు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చడానికి తగిన కేటాయింపులు జరిగాయి. చేతివృత్తులు. హస్త కళాకారులు, ఇతర సాంప్రదాయ వృత్తుల వారికి అండగా నిలిచిన ఆదరణ పథకాన్ని తిరిగి ప్రారంభించేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. గత ప్రభుత్వం స్త్రీ నిధికి కేటాయించిన నిధుల్లో 750కోట్ల రూపాయలను పక్కదారి పట్టించడం వలన స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు విఘాతంకలిగిస్తే కూటమి ప్రభుత్వం ప్రస్తుతం దిద్దుబాటు చర్యలు చేపడుతోందని మంత్రి వాసంశెట్టి తెలిపారు.

### తండ్రికి తగ్గ తనయుడు మంత్రి లోకేష్

తండ్రికి తగ్గ తనయుడిగా మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను చక్కదిద్దే కఠినమైన బాధ్యతను భుజాల మీద వేసుకున్నారు. తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని 2025–26 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నాం. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పథకం ద్వారా ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్‌లు అందిస్తున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నాం. ఆరోగ్య బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల వైద్య సేవలు అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. రాజధాని అమరావతి సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు కింద రాష్ట్ర బడ్జెట్ సహాయం లేకుండానే అభివృద్ధి చెందుతుంది. మున్సిపాలిటీల పరిధిలో చెత్త సేకరణకు వేసిన చెత్త పన్నులను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని మంత్రి వాసంశెట్టి తెలిపారు.

మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రంలో అర్సెలర్ మిట్టల్ స్టీల్ కంపెనీ ఏర్పాటు కానుంది. గూగుల్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీలు డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. కనీసం పిల్ల కాలువల నిర్వహణ కూడా సరిగా పట్టించుకోకుండా వదిలేసిన గత ప్రభుత్వానికి భిన్నంగా పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసే దిశగా చర్యలు చేపడుతోంది. 2024 ఖరీఫ్ కాలంలో ధాన్యం కొనుగోలుకు మా ప్రభుత్వం 7,564 కోట్ల రూపాయలు 48 గంటల్లోనే చెల్లించింది. దీపం 2.0 పథకాన్ని ప్రారంభించి పేద మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తోంది. ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా పింఛన్లను పెంచిన కూటమి ప్రభుత్వం వివిధ విభాగాల్లో నాలుగు వేల రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు లబ్ధిదారులకు అందిస్తోందని మంత్రి వాసంశెట్టి పేర్కొన్నారు

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధికి బాటలు

- సీఎం చంద్రబాబు దార్శనికతకు ధన్యవాదాలు
- బడ్జెట్‌పై మంత్రి టీజీ భరత్ స్పందన



అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, సూపర్ సిక్స్ హామీలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌లో నిధులు కేటాయించారన్నారు. అన్ని శాఖలకు ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించారని చెప్పారు. ప్రధానంగా ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్‌కు రూ.3,156 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం అందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం దిశగా ముందుకు తీసుకువెళుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేయడంతోపాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ రూపకల్పనలో సీఎం చంద్రబాబు దార్శనికత స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.

## పల్లె ప్రాంతాల ప్రగతి, భవిష్యత్తుకు పునాది

- సమగ్రాభివృద్ధి, సంక్షేమానికి భరోసా
- బడ్జెట్‌పై చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ స్పందన



అమరావతి (చైతన్యరథం): పల్లె ప్రాంతాల ప్రగతి, మూలధన వ్యయం పెంపుతో భవిష్యత్తుకు పునాది వేసేలా ఏపీ 2025–26 వార్షిక బడ్జెట్ ఉందని చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగ్గు మళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి భరోసా కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. శుక్రవారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించి ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న ప్రోత్సాహం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో నవ్యాంధ్ర అభివృద్ధి వైపు అడుగులేస్తోందన్నారు. తాజాగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్టే ఇందుకు నిదర్శనం అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కేటాయింపు లు జరపడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పంచాయతీరాజ్ శాఖకు భారీ కేటాయింపులతో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దమొత్తంలో నిధులు కేటాయించారన్నారు. మూలధన వ్యయం భారీగా పెంచడం వల్ల పెట్టుబడుల ఆకర్షణకు అవకాశాలున్నాయని దగ్గుమళ్ల అభిప్రాయపడ్డారు.

# ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిన బడ్జెట్

- పేద, బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట
- విద్యార్థులు, రైతులు, మహిళలకు ప్రాధాన్యత
- అభివృద్ధి, సంక్షేమానికి అగ్రతాంబూలం
- బడ్జెట్‌పై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశంసలు



అమరావతి (చైతన్యరథం): ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా.. పేద వర్గాలకు మేలు చేయడంతో పాటు అభివృద్ధి, సంక్షేమానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్‌లో అగ్ర తాంబూలం వేశారన్నారు. గత అరాచక ప్రభుత్వం వల్ల రాష్ట్రం అంధకారంలో పడి అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రవేశ పెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేయిస్తోంది. పేదలను పేదరికం నుండి బయట పడేస్తుంది. బలహీన వర్గాలకు అండగా వారు ఆర్థికంగా నిల దొక్కుకునేలా ఉతమిస్తుంది. కూటమి ప్రభుత్వం రైతే ముందు అనే నినాదంతో నడుస్తోంది. బడ్జెట్లో కేటాయింపుల ద్వారా దీన్ని ఆచరణలో చూపించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలకు నిధులు కేటాయించి మహిళలు, రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని ప్రజలకు తెలియచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి వారి సంక్షేమానికి వెన్నుదన్నుగా నిలిచారు. ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్ల కేటాయింపుతో పాటు ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు కేటాయించడం..వారి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీలకు రూ. 50 వేలు ఆదివాసీలకు రూ. లక్ష చొప్పున అదనంగా ఇవ్వడం.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి పేదలపై ఉన్న అపారమైన ప్రేమకు నిదర్శనం. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్య, వైద్యం, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసి వారి అభివృద్ధికి పాటుబడుతూ.. బలహీన వర్గాలకు కొండంత బలమై వారికి సమాజంలో సరైన గుర్తింపును ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయం అని ఒక ప్రకటనలో వర్ల రామయ్య కొనియాడారు.

# వక్ఫ్ బోర్డుకు ఆదాయం పెంచే దిశగా అడుగులు

**- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్**



అమరావతి (చైతన్యరథం): వక్ఫ్ బోర్డ్ కు ఆదాయం పెంచే విధంగా అడుగులు వేస్తున్నామని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఈ మేరకు వేసిన తొలి అడుగులోనే విజయం సాధించామని ఆయన తెలిపారు. కర్నూలు జిల్లా ఎల్లార్తి గ్రామం షేక్ షావలి షాషావలి దర్గా టెండర్ల ద్వారా వక్ఫ్ బోర్డ్ కు ఆదాయం పెంచామని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ బోర్డు పరిధిలో డైరెక్ట్ మేనేజ్‌మెంట్ లో ఉన్న దర్గాలకు టెండర్లు పిలుస్తామని, తద్వారా వక్ఫ్ బోర్డ్ కు ఆదాయం పెరుగుతుందని ఆయన వివరించారు. వక్ఫ్ బోర్డ్ ను పారదర్శకంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించారు. వక్ఫ్ బోర్డ్ కు ఆదాయాన్ని పెంచడంతో పాటు, వక్ఫ్ బోర్డ్ ఆస్తుల ఆక్రమణలను తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తామని, రానున్న రోజుల్లో వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి, ముస్లిం సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తానన్నారు.

# సజ్జల స్క్రిప్ట్ మేరకే దూషణలు

**- అంగీకరించిన పోసాని**

**- రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు**

రైల్వేకోడూరు (చైతన్యరథం): నటుడు, దర్శకుడు పోసాని కృష్ణమురళి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది కులాలు, వర్గాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు ఆయన పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు. పవన్, లోకేష్ కుటుంబ సభ్యులను దూషించినట్లు అంగీకరించారు. తాను చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వెనుక అప్పటి వైసీపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందన్నారు. సజ్జల రాసిచ్చిన స్క్రిప్టు మేరకే విమర్శలు చేశానని పోసాని చెప్పినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

పవన్ అభిమానులను రెచ్చగొట్టే ఉద్దేశంతోనే తాను మాట్లాడినట్లు వెల్లడించారు. ఎఫ్‌డీసీ చైర్మన్‌గా ఉంటూ వైసీపీకు మద్దతుగా వ్యవహరించానని పోసాని పోలీసులకు తెలిపారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ పవన్‌ను వ్యక్తిగతంగా దూషించడం వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందని, అతడి అనుమతితోనే మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు పోసాని పేర్కొన్నారు. తాను మాట్లాడిన మాటలను సజ్జల తనయుడు భార్గవరెడ్డి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసేవాడన్నారు. ఈ మేరకు పోసాని చెప్పిన అంశాలతో రిమాండ్ రిపోర్టును పోలీసులు రైల్వే కోడూరు కోర్టుకు సమర్పించారు.

కులాలు, సినీ అభిమానులు, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారంటూ నమోదైన కేసులో వైసీపీ నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళి ఇటీవల అరెస్టయిన విషయం తెలిసిందే. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కోర్టు గురువారం ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో మార్చి 12 వరకు పోసాని రిమాండ్లో ఉండనున్నారు. పోసాని ప్రస్తుతం రాజంపేట సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# నరసన్నపేటలో వైసీపీ నేతల భూకబ్జా



- ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు
- భూమిని విడిపించాలని వినతిపత్రం
- అర్జీలు స్వీకరించిన పనబాక, మాణిక్యరావు

మంగళగిరి(చైతన్యరథం): తాము కోర్టులో గెలిచి రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమిని వైసీపీ నేతలు ఆక్రమించుకుని ఇబ్బంది పెడుతున్నారని శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలానికి చెందిన మంగా చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తమ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని భూమిని కబ్జా నుంచి విడిపించాలని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. టీడీపీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అర్జీలు స్వీకరించారు.

## బాలికపై అత్యాచార యత్నం

– ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలానికి చెందిన తన కుమార్తె(17)పై అర్ధరాత్రి సమయంలో మిద్దె పాపారావు, మిద్దె ఈశ్వర్, మిద్దె నాగరాజు అత్యాచారయత్నానికి ఒడిగట్టారని తండ్రి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు. అరిస్తే చంపుతామంటూ తన కుమార్తెను బెదిరించి ప్రైవేట్ పార్ట్స్‌పై దాడి చేసి కారం పోసి హింసించారని..ఆ బాధను తట్టుకోలేక బాలిక గెట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడ నుంచి పారిపోయారని వివరించాడు. పోలీసులకు ఫోన్ చేసి చెప్పగా ఘటనా స్థలానికి పరిశీలించి తమను స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయమన్నారని తెలిపాడు. అయితే ఉదయం నాగన్న అనే వ్యక్తి తమ ఇంటికి వచ్చి పోలీస్ కేసు పెడితే తమను చంపేస్తామని బెదిరించి ఎస్సీలమైన తమను కులం పేరుతో దూసించాడని ఆవేదన వ్యక్తం చేశాడు. నిందితులను కఠినంగా శిక్షించి తమకు రక్షణ కల్పించాలని కోరారు.

## పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించండి

– విశాఖ జిల్లా ఆనందపురం మండలంలో తాము కొనుగోలు చేసిన భూమికి పట్టా దారు పాస్ పుస్తకాలు ఇవ్వమంటే అధికారులు ఆఫీసు చుట్టూ తిప్పుకుంటున్నారని కోడూరి వెంకటచల పతి ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అనే కమార్లు అర్జీ ఇచ్చినా పట్టించు కోలేదని సమస్యను పరిష్కరించాలని కోరారు.

– 2018-2019లో గ్రామాభివృద్ధిలో భాగంగా తాము వేసిన సీసీ రోడ్ల బిల్లులు నేటికీ రాక అప్పులపాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రకాశం జిల్లా పెద్దబొమ్మలాపురం గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. తమకు రావాల్సిన బిల్లులు కోటి రూపాయలకు పైగా ఆగిపోయాయని వాటిని ఇప్పించి ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు.

## తహసీల్దారు అవినీతిపై ఫిర్యాదు

– గత ప్రభుత్వంలో అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం తహసీల్దార్ కార్యాలయం అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందని కోన బాబూరావు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. తహసీల్దారు కోరాడ వేణుగోపాల్ అవినీతిపై పూర్తి సాక్ష్యాధారాలు తన వద్ద ఉన్నాయని.. ఆయనతోపాటు కార్యాలయంలో అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకో వాలని వినతిపత్రం అందజేశారు.

– రూ.13 లక్షలకు పైగా డబ్బులు ఇచ్చి అంజనేయులు అనే వ్యక్తి వద్ద ఇంటిని కొనుగోలు చేయగా అమ్మిన వ్యక్తి ఇంటిని ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని బాపట్ల జిల్లా అద్దంకి పట్టణానికి చెందిన చిన్ని శేషారావు ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, తన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.





## విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట్‌లో ముందడుగు, యూఎంటీఏ ఏర్పాటు



విశాఖపట్నం మెట్రో రైలు నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. నగరంలో మెట్రో నిర్మాణం కోసం కేంద్రంతో సంప్రదింపులకు వీలుగా ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా యూఎంటీఏ (యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ) ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు మళ్లీ ప్రారంభించింది. కేంద్రం నుంచి నిధుల మంజూరు, సంప్రదింపుల కోసం యూఎంటీఏ అవసరం. విశాఖపట్నం మెట్రోకు ఇప్పటివరకు లేకపోవడంతో కొత్తగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిలో కీలకమైన అమరావతి మెట్రో రైలు (విజయవాడ) ప్రాజెక్టుకు ఇప్పటికే యూఎంటీఏ ఏర్పాటు చేశారు. యూఎంటీఏకు పురపాలకశాఖ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా, వీఎంఆర్‌డీఏ (విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ) కమిషనర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. 'ఆర్థికశాఖ కార్యదర్శి, ఏపీ కాలుష్య నియంత్రణమండలి కార్యదర్శి, రవాణాశాఖ కమిషనర్, ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ ఎండీ, విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల కలెక్టర్లు, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ, విశాఖపట్నం పోలీసు కమిషనర్, విజయనగరం కార్పొరేషన్ కమిషనర్, ఎలమంచిలి మున్సిపాల్టీ కమిషనర్, నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్, ఆర్టీసీ ఎండీ, వాల్తేరు రైల్వే డివిజన్ డీఆర్ఎం,లు సభ్యులుగా ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ, జేఎన్‌టీయూ, ఆర్జీయూకేటీల నుంచి ప్రతిపాదిత నిపుణులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు తొలి దశలో 3 కారిడార్లలో 46.23 కి.మీ. మేర 42 స్టేషన్లతో నిర్మించే ప్రాజెక్టుకు రూ.11,498 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. మొదటి కారిడార్‌లో స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది కూడలి వరకు (34.4 కి.మీ.), రెండోది గురుద్వారా–ఓల్డ్ పోస్టాఫీస్ వరకు (5.07 కి.మీ.), మూడో కారిడార్‌లో తాటిచెట్లపాలెం –చినవాల్తేరు వరకు(6.75 కి.మీ) ఉంది. విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ఎక్కడెక్కడ ఎంత భూమి అవసరమో కార్పొరేషన్ నుంచి సమాచారం రావడంతో అక్కడ భూములను గుర్తించే సర్వే త్వరలో ప్రారంభించే అవకాశం ఉంది. భూ సేకరణ కోసం ఒక బృందాన్ని కలెక్టరు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. త్వరలోనే ఈ బృందం ఆయా ప్రాంతాల్లో పర్యటించి సర్వే ప్రారంభించనుంది.

## రూ.48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన అచ్చెన్న



● మురిసిన సిక్కోలు గడ్డ...

ఏపీ అసెంబ్లీలో మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమని అన్నారు. వికసిత్ భారత్‌కు అనుసంధానంగా ఏపీ పురోభివృద్ధి చెందుతోందన్నారు. సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే లక్ష్యమని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించామని, 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని అచ్చెన్నాయుడు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు వ్యవసాయినికి 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం తీసుకువచ్చామన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. భూమి ఉన్న రైతుకు గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని, అర్హులైన కౌలు రైతులకు హక్కు కార్డులు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రోత్ ఇంజిన్లుగా 11 పంటలని.. ఎరువుల నిర్వహణకు రూ.40 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి రూ.61కోట్లు, వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ.139 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. 7.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. డ్రోన్ల రాయితీ కోసం రూ.80 కోట్లు కేటాయించామని, 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219 కోట్లు, విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు, రైతులకు వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ.9,400 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు కేటాయించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## సామాజిక పెన్షన్ పంపిణీ వేళల్లో మార్పులు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెల 1వ తారీఖున ఠంఛనుగా పింఛన్ పంపిణీ కార్యక్రమం అమలవుతున్న సంగతి తెలిసిందే. గత సర్కార్ తీసుకువచ్చిన ఇంటింటికీ పింఛన్ పంపిణీ విధానం కొత్తగా అధికారం చేపట్టిన కూటమి సర్కార్ కూడా అమలు చేస్తుంది. సచివాలయ సిబ్బంది ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ పంపిణీ సమయాల్లో వెసులుబాటు కల్పిస్తూ ప్రకటన జారీ చేసింది. ఒకటో తేదీన తెల్లవారుజాము నుంచి పింఛన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం ఎక్కడా నిబంధనలు పెట్టలేదు. అయినా అధిక జిల్లాల్లో ఉదయం 4,5 గంటల నుంచే పింఛన్ పంపిణీ చేస్తున్నారు. ఇది అటు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులతో పాటు లబ్ధిదారులు కూడా ఇబ్బంది పడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. దీనిపై స్పందించిన ప్రభుత్వం పింఛన్ పంపిణీ సమయాల్లో మార్పులు చేసింది. ఇకపై ప్రతీ నెల ఒకటో తేదీన ఉదయం 7 గంటల నుంచి పింఛన్ పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆదేశించింది. అంతేకాకుండా ఆ సమయానికి మాత్రమే యాప్ పనిచేసేలా మార్పులు చేసింది. పెన్షనర్ల సౌలభ్యం కోసం ప్రభుత్వం ఈ మార్పులు చేస్తున్నట్లు సెర్ప్ సీఈవో వాకాటి కరుణ తెలిపారు. ఇందులో టైమింగ్స్‌తోపాటు పెన్షన్ల పంపిణీలో నాణ్యత, పెన్షన్ దారుల సంతృప్తి మెరుగుపర్చేందుకుగానూ పెన్షన్ల పంపిణీ యాప్‌లో మరికొన్ని మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పంపిణీ చేస్తుంటే ఏ కారణం చేత అంత దూరంలో పింఛన్ పంపిణీ చేస్తున్నారో వివరణ ఇచ్చేలా మార్పులు చేశారు. ఆసుపత్రులు, పాఠశాలలు, కాలేజీల్లో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు, ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పింఛను పంపిణీ చేసినా నమోదుకు అవకాశం కల్పించింది. అంతేకాకుండా పింఛన్ పంపణీ యాప్‌లో 20 సెకన్ల ప్రభుత్వ సందేశాన్ని ఆడియో రూపంలో యాప్‌లో ప్లే చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. లబ్ధిదారుల వివరాలు నమోదు చేసిన వెంటనే ఇది ఆటోమేటిక్‌గా ప్లే అవుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండటంతో తొలుత మార్చి 1వ తేదీన చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో ప్రారంభించనున్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారు. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని సచివాలయాలు, ఇతర అధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## స్ట్రాంగ్ రూమ్‌కు తరలిన బ్యాలెట్ బాక్కులు



విశాఖపట్నం (చైతన్యరథం): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే జిల్లాకు చెందిన బ్యాలెట్ బాక్సులను ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలోని ఈఈఈ భవనంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్కు చేర్చారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి, అనకాపల్లి జిల్లాల పరిధిలో వినియోగించిన 110 బ్యాలెట్ పెట్టెలు రాత్రికి చేరుకున్నాయి. వాటిని స్ట్రాంగ్ రూమ్లో భద్రపర్చి సీల్ వేశారు. కలెక్టర్ ఆధ్వర్యంలో డీఆర్వో భవానీశంకర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ పోలింగ్ నమోదైంది. ఆరు జిల్లాల పరిధిలో మొత్తం 22,493 మంది ఓటర్లు ఉండగా, 20,783 మంది (92.4 శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 13,508 మందికి 12,557 మంది, మహిళలు 8,985 మందికి 8,226 మంది ఓటు వేశారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు... సర్వం సిద్ధం... పది లక్షల మంది హాజరు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ రెగ్యులర్, ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలు మార్చి ఒకటో తేది నుంచి ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. ఇందులో మార్చి 1 నుంచి 19 వరకు ఫస్ట్ ఇయర్, మార్చి 3 నుంచి 20 వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 26 జిల్లాల్లో దాదాపు 10,58,892 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలు మార్చి 3 నుంచి 15 వరకు జరగనున్నాయి. అయితే ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను కూడా ఇప్పటికే ఇంటర్ బోర్డు జారీ చేసింది. హాల్‌టికెట్లను విద్యార్థులే నేరుగా ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని ఈ పర్యాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. మరోవైపు పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని జిల్లాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రెగ్యులర్ ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1535 కేంద్రాలను ఏర్పాట్లు చేయగా.. అందులో 68 సెంటర్లను సున్నిత, 36 కేంద్రాలను అతి సున్నితమైనవిగా అధికారులు గుర్తించారు. వీటన్నింటిలో సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను సీసీ కెమెరాలతో అనుసంధానించి అమరావతిలోని చీఫ్ సూపరింటెండెంట్ లైవ్ స్ట్రీమింగ్‌లో పర్యవేక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ విధించనున్నారు. అలాగే చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు, ఇంటర్ నెట్ కేంద్రాలు పూర్తిగా మూసేలా అధికారులు చర్యలు చేపట్టారు. పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబరు 18004251531 ఏర్పాటు చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను కూడా నెలకొల్పనున్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టిపరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించేది లేదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులతోపాటు



ఉపాధ్యాయులు కూడా మొబైల్ ఫోన్లను పరీక్ష కేంద్రానికి బయటే వదిలేసి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొంది. పరీక్షకేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకోవడానికి వీలుగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రశ్నపత్రాలను పోలీసు అధికారుల సమక్షంలో భద్రపరిచి.. ఎలాంటి లీకేజీలకు తావులేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టడంతో పాటు ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు సదుపాయాలను అధికారులు పూర్తి చేశారు.

# రాష్ట్ర బడ్జెట్లో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం : ఎంపీ పుట్టా



ఏలూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత కల్పించారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌పై శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదాయం, అప్పులు బేరీజు వేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకు వేసిందని ఎంపీ తెలిపారు. విద్యార్థుల చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తల్లికి వందనం పథకం అమలుకు బడ్జెట్లో రూ.9,407 కోట్లు నిధులు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో పెద్దపీట వేసిందని ఎంపీ కొనియాడారు. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం మరోసారి బీసీల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఎంపీ తెలిపారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్ట కోసం రూ.6,705 కోట్లు కేటాయించడాన్ని తను స్వాగతిస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలు, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకుందని ఎంపీ తెలిపారు. పాఠశాల, ఉన్నత విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, పురపాలక, జల వనరులు, గృహ నిర్మాణ శాఖలకు నిధులు కేటాయించిన కూటమి ప్రభుత్వం చేపట్టే అభివృద్ధిని చెప్పకనే చెప్పిందని ఎంపీ అభిప్రాయపడ్డారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు బడ్జెట్లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిన ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలిచిందని ఎంపీ తెలిపారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అన్ని రంగాల అభివృద్ధికి ముందుచూపుతో నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రికి ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు దిశగా కేటాయింపులు ఉండటం హర్షణీయం



- రాష్ట్ర బడ్జెట్‌పై జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందన

జగ్గంపేట (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమాలకు వారధిగా రాష్ట్ర బడ్జెట్ ఉందని టీటీడీ బోర్డు మెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై విజయవాడ నుండి మీడియాతో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు, అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజల ఆమోదయోగ్యంగా ఉందని.. పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని చెప్పారు. ఏపీ బడ్జెట్ 2025-2026లో3.2 లక్షల కోట్లతో బడ్జెట్ రూపొందించారని వ్యవసాయ రంగానికి 48 వేల కోట్లు కేటాయింపులు జరిగాయని అన్నదాత సుఖీభవ కోసం 6300 కోట్లు, బీసీ సంక్షేమానికి 47,456 కోట్లు, పాఠశాల విద్యా శాఖకు 31,805 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు 18847 కోట్లు, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం 6705 కోట్లు కేటాయించడం శుభ పరిణామమని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలో భాగంగా తల్లికి వందనంకు 9,407 కోట్లు, ఆర్టీజీఎస్ కోసం 101 కోట్లు, మత్స్యకార భరోసా కోసం450 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి3,486 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకానికి27,518 కోట్లు, మహిళలకు దీపం పథకానికి2,601 కోట్లు, స్వచ్ఛ ఆంధ్ర కోసం820 కోట్లు, బీసీలను ఆదుకునేందుకు ఆదరణ పథకానికి1000 కోట్లు ఈ బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని అన్నారు. సామాన్యుల సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వారి సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని నెహ్రూ అన్నారు.ఈ బడ్జెట్ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాధించే దిశగా ఉందన్నారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నెహ్రూ పేర్కొన్నారు.

# మందగించిన భారత ఆర్థిక వ్యవస్థ... మూడో త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు 6.2 శాతమే



భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లోని మూడో (అక్టోబరు-డిసెంబరు) త్రైమాసికంలో దేశ స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు 6.2 శాతానికి పరిమితమైంది. తయారీ, మైనింగ్ రంగాల్లో కార్యకలాపాలు మందగించడం వల్ల అలా జరిగిందని పరిశీలకులు అంటున్నారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు అత్యధికంగా 9.5 శాతంగా నమోదైంది. ఈమేరకు వివరాలతో జాతీయ గణాంక కార్యాలయం శుక్రవారం ఒక నివేదికను విడుదల చేసింది. ఇక ఈ ఆర్థిక సంవత్సరంలోని జులై-సెప్టెంబరు త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు 5.6 శాతంగా నమోదైంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ వృద్ధిరేటుకు సంబంధించి తన అంచనాలను ఎన్ఎస్ఓ ఇప్పటికే ఒకసారి మార్చుకుంది. ఈసారి జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగా ఉండొచ్చని తొలుత 2025 జనవరిలో ఆ సంస్థ అంచనా వేసింది. అయితే జాతీయ పద్దుల అంచనాలతో రెండోసారి విడుదల చేసిన నివేదికలో జీడీపీ వృద్ధిరేటు 6.5 శాతానికి చేరొచ్చని ఎన్ఎస్ఓ పేర్కొంది. అంతకుముందు 2023-24 ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే విధంగా జీడీపీ వృద్ధిరేటు అంచనాలను 8.2 శాతం నుంచి 9.2 శాతానికి ఎన్ఎస్ఓ సవరించింది. 2047 నాటికి అధిక ఆదాయ దేశంగా భారత్ ఎదగడానికి, ఏటా సగటున 7.8 శాతం జీడీపీ వృద్ధిరేటును సాధించాలని ప్రపంచ బ్యాంకు తెలిపింది. ఆర్థిక రంగం, భూములు, కార్మికులు వంటి విభాగాల్లో సంస్కరణలు చేస్తేనే భారత్ పురోగతి వేగాన్ని పుంజుకుంటుందని పేర్కొంది. ఈ మేరకు వివరాలతో 'బికమింగ్ ఏ హై ఇన్కమ్ ఎకానమీ ఇన్ ఏ జనరేషన్' శీర్షికతో ఒక నివేదికను ప్రపంచ బ్యాంకు విడుదల చేసింది. "2000 సంవత్సరం నుంచి 2024 మధ్యకాలంలో భారత్ ఏటా సగటున 6.3 శాతం జీడీపీ వృద్ధిరేటును సాధించింది. గతంలో సాధించిన ఘనతలే, భావి ఆశయాలకు ఊపిరులు ఊదుతాయి" అని నివేదిక తెలిపింది.



# బడ్జెట్‌లో ఇరిగేషన్‌కు నిధులు కేటాయించడం పట్ల మంత్రి రామానాయుడు సంతృప్తి



పాలకొల్లు (చైతన్యరథం): అణుబాంబు విస్ఫోటనం నుండి హిరోషిమా, నాగసాకి తట్టుకుని మళ్లీ ఎలా అభివృద్ధి చెందిందో, అదేవిధంగా జగన్ విధ్వంసం నుండి నిర్మాణం వైపు నడిపించేలా రాష్ట్ర బడ్జెట్ స్ఫూర్తిదాయకంగా ఉందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బడ్జెట్ లో ఇరిగేషన్ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు గోదావరి జలాలు ప్రవహించేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని చెప్పారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు పెద్ద పీట వేస్తూ నిధులు కేటాయింపు జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన, ఫ్లోరైడ్ బాధితులున్న ప్రకాశం జిల్లాకు వెలిగొండ పూర్తి చేయడం ద్వారా, ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేరుతుందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది, బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ప్రాధాన్యత ఇచ్చి పనులు ప్రారంభించేవిధంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. నీరు చెట్టు నుండి ఇరిగేషన్ పనుల వరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి ప్రభుత్వంపై విశ్వసనీయత పెంచామని మంత్రి రామానాయుడు వెల్లడించారు. నాటి ఎన్టీఆర్ నుండి నేటి చంద్రబాబు వరకు రాష్ట్రంలో ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

# అన్ని వర్గాలను సంతృప్తిపరిచేలా బడ్జెట్



పిఠాపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రూ.3.2 లక్షల కోట్ల బడ్జెట్ అన్ని వర్గాలను సంతృప్తి పరిచే విధంగా ఉందని పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మ వ్యాఖ్యానించారు. శుక్రవారం పిఠాపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి రూ.47,456కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.20,281కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.8159కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ.5434 కోట్లు, ఈడబ్ల్యుఎస్ సంక్షేమం కోసం రూ.10, 619 కోట్లు కేటాయింపు ఇలా అన్ని వర్గాల వారిని సమతుల్యం చేసుకుంటూ బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేసే దిశగా రైతులకు అన్నదాత సుఖీభవకు 6,300 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, ఎన్టీఆర్ భరోసా కోసం రూ.27,518 కోట్లు, దీపం-2 పథకానికి రూ.2,600, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ బడ్జెట్ ప్రతీ వర్గానికి వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వంలో చంద్రబాబుకు అండగా ఉందన్నారు. రైతాంగానికి, పోలవరం దృష్టిలో పెట్టుకుని ఇంకా పూర్తికావాల్సిన ప్రాజెక్టలన్నీ పూర్తి చేస్తామన్నారు. ఏలేరు ఆధునీకరణ ఫేస్ 2 పనులను సైకో జగన్మోహన్‌రెడ్డి నిలుపుదల చేశాడని, దానికి కూడా నిధులు ఇచ్చి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వర్మ వెల్లడించారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యు.కొత్తపల్లి మండల పార్టీ ప్రెసిడెంట్ అనిశెట్టి సత్యానంద రెడ్డి, నీటి సంఘం చైర్మన్ కరారి రాజబాబు, నెక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న జనసేన 12వ ఆవిర్భావ వేడుకలు

పిఠాపురం (చైతన్యరథం): పిఠాపురం వేదికగా మార్చి 14వ తేదీన జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ వేడుకల సభా స్థలిని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ప్రధాన వేదిక నిర్మాణం, గ్యాలరీల ఏర్పాటుకి సంబంధించి పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగానికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సభాస్థలి ప్రాంతానికి నేరుగా చేరుకునేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చే లక్షలాది మంది పార్టీ శ్రేణులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.

# గంజాయి కేసులో పదేళ్ల జైలు శిక్ష

చీడిగుమ్మల శివారు పోలవరం గ్రామానికి చెందిన గంజి సత్తిబాబుకు గంజాయి రవాణా కేసులో విశాఖపట్నం ఎంఎస్ జే కోర్టు పదేళ్ల జైలు, రూ. లక్ష జరిమానా విధించింది. ఈ వివరాలను నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు. 2014 నవంబరు 22న అప్పటి ఎస్సై జోగారావు పోలవరం వంతెన వద్ద ఏజెన్సీ నుంచి వ్యాన్ లో తరలిస్తున్న గంజాయిని పట్టుకుని కేసు నమోదు చేశారు. నిందితుడు సత్తిబాబుపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఎం. వెంకటరమణ పదేళ్ల జైలు, రూ. లక్ష జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారన్నారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు జైలు జీవితం గడపాలని ఆదేశించారన్నారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు బలమైన పునాదిగా రాష్ట్ర బడ్జెట్



వినుకొండ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు బలమైన పునాదిగా రాష్ట్ర బడ్జెట్ నిలిచిందని ప్రభుత్వ ఛీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం... దానికి పరిష్కారాలు చూపగల ముఖ్యమంత్రి చంద్రబాబు సామర్థ్యాలకు ఇది నిదర్శనంగా నిలిచిందన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూ.3,22, 359కోట్లతో రూపొందించిన బడ్జెట్‌లో అన్నిరంగాలు, అన్నివర్గాల వారికి అండగా నిలిచే ప్రయత్నం చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఒకవైపు అప్పులు, వడ్డీలకే రూ. 60వేలకోట్లు కట్టాల్సి వస్తున్న తరుణంలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కోసం రూ.75వేల కోట్ల వరకు కేటాయింపులు చేయడం ఆయావర్గాల సంక్షేమంపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి ఉదాహరణగా పేర్కొ న్నారాయన. అన్నమాట ప్రకారం తల్లికి వందనం అమలుకు రూ.9వేల 407 కోట్లు, అన్నదాత సుఖీ భవకు రూ.6వేల 30కోట్లు ఇవ్వడాన్ని సూపర్‌సిక్స్ పథకాల అమల్లో తిరుగులేని ముందడుగుగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ పెన్షన్లకు రూ.27వేల 518కోట్లు కేటాయించడ ద్వారా వృద్ధులు, దివ్యాంగులు సహా లబ్ధిదారులందరికీ భరోగా నిలిచారన్నారు. పోలవరానికి రూ. 6వేల 705కోట్లు, అమరావతికి రూ.6వేల కోట్లు కేటాయించడం ద్వారా వాటి పూర్తిపై విశ్వాసం కలిగించారన్నారు. విద్యారంగానికి దాదాపు రూ.40వేల కోట్ల కేటాయింపులతో రాష్ట్ర భవితకు పెద్దపీట వేయడం ఎంతో సంతోషకరమైన విషయంగా పేర్కొన్నారు. వీటన్నింటి ద్వారా బ్రాండ్ ఏపీపై తిరిగి నమ్మకం కలిగించడం, పెట్టుబడులు, పరిశ్రమలను ఆహ్వానించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసేలాగా రాష్ట్ర బడ్జెట్

- బడ్జెట్‌పై మ్మెల్యే గళ్ళా మాధవి హర్షం



గుంటూరు (చైతన్యరథం): స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసే లాగా రాష్ట్ర బడ్జెట్ ఉన్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చినదని, గడిచిన 5 ఏళ్ళ కాలంలో వైసీపీ చేసిన విధ్వంసాల నుంచి వికాసం వైపు నడిపించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని, ఆయన విజన్‌ను ప్రతిబింబించేలా రాష్ట్ర బడ్జెట్ రూపొందించారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉన్నదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రైతులు, మహిళలను ఆర్థికంగా పైకి తీసుకొని వచ్చేలా బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన 73 పథకాలను కూటమి ప్రభుత్వం పున:ప్రారంభించిందని, సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ఎన్టీఆర్ భరోసా, దీపం - 2.0 పథకాలకు రూ.31,613 కోట్లు విడుదల చేసి ప్రజలకు అండగా నిలబడిందని, రైతులకు పెట్టుబడి సాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్‌లో రూ.6,300 కోట్లు కేటాయించినదని, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ బడ్జెట్‌లో రికార్డు స్థాయిలో రూ.4,332 కోట్లు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

## గిరిజనుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట




అమరావతి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం పాలనలో గిరిజనులకు బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా చేసి వారి అభివృద్ధిని నిర్వీర్యం చేశారని, కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్టీల సంక్షేమానికి రూ.8,159కోట్లు కేటాయించడం జరిగిందని టీడీపీ ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం.ధారునాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఎస్టీల పక్షపాతిగా, ఎస్టీల అభివృద్ధికి బాటలు వేసేదిగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పరిపాలన కాలంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఉసే లేదని, గిరిజన పుత్రులు అత్యవసర పరిస్థితుల్లో డోలీలు కట్టుకొని కొండలు, గుట్టలు, దాటాల్సిన పరిస్థితులు ఉండేవన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాలను పర్యటక అభివృద్ధి చేయడం ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని భావిస్తుందన్నారు. గిరిజన ఏజెన్సీ లలో డోలి మోతకు స్వస్తి పలకడానికి కరడ వలసలో కంటైనర్ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్‌ను పరిశీలించిన కేంద్రమంత్రి పెమ్మసాని



మంగళగిరి (చైతన్యరథం) : విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత ఎయిమ్స్ వంటి కేంద్ర ప్రభుత్వ వైద్యశాలను 150 ఎకరాల్లో మంగళగిరిలో చంద్రబాబునాయుడు ఏర్పాటు చేయించారని, ఎయిమ్స్‌కు కావలసిన విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరా గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించలేకపోయిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం మంగళగిరిలోని ఎయివమ్స్‌ను ఆయన పరిశీలించారు. హాస్పిటల్ సౌకర్యాలు, వైద్య సేవలు తదితరాలపై పేషంట్ల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్న ఆయన... వైద్యాధికారులతో కలిసి సౌకర్యాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి చేయాల్సిన పనులు సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆస్పత్రిలో అందిస్తున్న సేవలపై 95% శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, 2 లక్షల 73 వేలకు పైగా పేషెంట్లు ఇక్కడ సేవలు పొందుతున్నారని తెలిపారు. మరింత ఎక్కువ మంది పేషెంట్లకు సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 960 బెడ్స్ కావాల్సి ఉండగా కేవలం 600 మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అలాగే ఐసియులో 96 కావాల్సి ఉండగా 20 మాత్రమే పడకలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేసేందుక చర్యలు తీసుకుంటున్నామని తర్వలోనే ఆస్పత్రికి చేరుకునేందుకు నేరుగా బస్‌లను ఏర్పాటు చేస్తామని, మంత్రి నారా లోకేష్ సహకారంతో తర్వలోనే బస్సు సర్వీస్ అందుబాటులోకి రానుందని తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించండి : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాల సంధర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృధి కార్యక్రమాలకు పెద్దఎత్తున నిధులు కేటాయించాలని పుల్లారావు కోరారు. కొండవీడు కోటను పర్యటక రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు ఉన్న అవకాశాలను బాబుకి ప్రత్తిపాటి పుల్లారావు వివరించారు. జాతీయ రహదారి నుండి టన్నెల్ మార్గాన్ని కొండవీడు ఘాట్ రోడ్డుకు అనుసంధానం చేయడం ద్వారా టూరిజం పెద్ద ఎత్తున పెరిగే అవకాశం ఉందని, రాజధాని అమరావతికి అత్యంత సమీపంలో ఉన్న చారిత్రక పర్యటక ప్రాంతం కొండవీడు అని పుల్లారావు తెలిపారు. అలాగే పట్టణంలో ఉన్న టిడ్కో గృహ సముదాయానికి మౌలిక వసతులు కల్పించడానికి నిధులు కేటాయించాలని, పట్టణ వాసులకు నిరంతరం తాగు నీటిని అందించే ప్రతిష్ఠాత్మక అమృత్ పథకానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని కోరారు. ప్రత్తిపాటి పుల్లారావు కోరిన పలు అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారు. శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో బాగా కష్టపడి పని చేశారని ప్రత్తిపాటి పుల్లారావును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

## ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాలి



నందిగామ (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు సంతోషంగా పండుగులు జరుపుకుంటున్నారని, గ్రామాల్లో మిగిలిన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలోని సంగమేశ్వర స్వామి తిరునాళ్ల సందర్భంగా ఆలయ మైదానంలో ఏర్పాటు చేసిన ఎడ్లపోటీ లాగుడు పోటీల ప్రారంభోత్సవానికి ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్, వెనిగండ్ల రాము, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్‌తో కలిసి హాజరైయ్యారు. ముందుగా వీరంతా సంగమేశ్వరస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం శ్రీ కూడలి సంగమేశ్వర స్వామి వారి దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పూటీ లాగుడు పోటీలను ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షుడుతో కలిసి కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. ఎడ్ల పూటీ లాగు పోటీలను ఆసక్తిగా తిలకించటమే కాకుండా బరి మొత్తం తిరిగి భక్తులకు అభివాదం చేస్తూ ఉత్సహపర్చారు. అలాగే ఎంపి కేశినేని శివనాథ్ బాణా కర్ర చేత బట్టి, ఎమ్మెల్యే రాజ గోపాల్ తాతయ్య, జిల్లా అధ్యక్షుడు చర్నాకోలు పట్టుకొని ఎడ్ల బండి ఎక్కి సందడి చేశారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ వందల ఏళ్ల చరిత్ర కలిగిన సంగమేశ్వర స్వామిని దర్శించుకోవటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆ భగవంతుడి ఆశీస్సుల వల్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ప్రజల సంతోష స్థాయిలు పెంచేందుకు ఎన్డీయే కూటమి కృషి చేస్తుందన్నారు.

## అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు : మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): "అణుదాడిలో విధ్వంసమైన హిరోషిమా నగరం లేచి నిలబడగా లేనిది... ఆర్థిక విధ్వంసం జరిగిన ఏపీని తిరిగి నిలబెట్టలేమా?" అన్న సీఎం నారా చంద్రబాబునాయుడు మాటల స్ఫూర్తితో రూపొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ 2025-26 లో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా కేటాయింపులు చేయడం అభినందనీయమని రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. కీలక రంగాలకు, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించడంతో పాటు, తెలుగు భాషాభివృద్ధికి రూ.10కోట్లు కేటాయిస్తూ... తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం తెలుగు భాషకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బడ్జెట్‌లో కేటాయింపులు ఉండటం శుభపరిణామన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై శుక్రవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ప్రజలకిచ్చిన ఎన్నికల వాగ్దానాలను తెలుగుదేశంపార్టీ పూర్తిగా నెరవేరుస్తూ... ప్రజల అకాంక్షలను బడ్జెట్‌లో పొందుపరిచారన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని, రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్‌లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారని కొనియాడారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని విజన్ 2047లక్ష్యం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తుందనే నమ్మకం కలిగిందని మోహనకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.



చైతన్యరథం

# జనరంజక బడ్జెట్‌కు జేజేలు



## పర్యాటకానికి ప్రాధాన్యత హర్షణీయం

**ఒంగోలు :** అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసానిబాలాజీ హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్‌ను అద్భుతంగా రూపొందించిందన్నారు. బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలుకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పించన్లకు బడ్జెట్లో నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా బడ్జెట్లో కేటాయింపులు చేశారని తెలిపారు. పర్యాటకం, క్రీడలు మరియు సంస్కృతి అభివృద్ధికి బడ్జెట్లో సముచిత ప్రాధాన్యం ఇచ్చి కేటాయింపులు చేయటం హర్షణీయమన్నారు. 'ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం – 2024-29' ద్వారా ప్రభుత్వం పర్యాటక రంగానికి పరిశ్రమ హోదాను కల్పించారన్నారు. అత్యంత పర్యావరణహిత ప్రమాణాలతో కూడిన ప్రతిష్ఠాత్మక బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను రుషికొండ బీచ్ నిలుపుకుందని, దీనికితోడు అఖండ గోదావరి, గండికోట వంటి ఐకానిక్ పర్యాటక ప్రాజెక్టులు పర్యాటకానికి అగ్రశ్రేణి గమ్యస్థానంగా రాష్ట్రం యొక్క ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నాయన్నారు. 'ఆంధ్రప్రదేశ్ క్రీడా విధానం 2024-29' ద్వారా మెరుగైన క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి, క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్షేత్ర స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించి, వారి క్రీడా శిక్షణను మెరుగుపరచడం ద్వారా రాష్ట్రాన్ని క్రీడా ప్రతిభకు ప్రముఖ కేంద్రంగా నిలబెట్టడమే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం కావటం హర్షణీయమని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి యువజన, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖకు 469 కోట్ల రూపాయల కేటాయింపును స్వాగతిస్తున్నామని తెలిపారు.



## అభివృద్ధికి కట్టుబడిన బడ్జెట్

**దర్శి :** కూటమి 9 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ రాష్ట్రాభివృద్ధి ప్రజల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత మనస్ఫూర్తి ప్రదాత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజా పాలన నడుస్తుంది. మనం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా శుక్రవారం అసెంబ్లీలో జన రంజక బడ్జెట్ను మన ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు మన బడ్జెట్లో అధిక ప్రాధాన్యతనిస్తూ మన ఆర్థిక శాఖ మాత్యులు గౌరవనీయులు పయ్యావుల కేశవ్ గారు నేడు బడ్జెట్ను ప్రవేశ పెట్టడం మన అభివృద్ధికి మన ఆకాంక్షల నెరవేర్చేందుకు దోహదపడగలరని ఆమె అభిప్రాయపడ్డారు. ఇలా ప్రజా పాలన అందిస్తూ నిరంతరం మనం ప్రజల కోసం పని చేస్తున్నాం.

## కూటమి తొలి బడ్జెట్
## అధివృద్ధికి బంగారు బాటలు

**తిరుపతి :** గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేదని, కూటమి ఏర్పడిన తర్వాత తొలి బడ్జెట్లో ఏపీ రాష్ట్ర అభివృద్ధికి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రులు నారా లోకేష్ బాబు పయ్యావుల కేశవులు తొలి అడుగులు వేయడం అభినందనీయమని టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ తులా చైర్మన్ నరసింహ యాదవ్ పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదవ్ టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మతో కలిసి మాట్లాడారు. ఏపీలో గత వైసీపీ రాక్షస పాలన పోయిన తర్వాత కూటమి అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలలోనే రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. 2025 – 26 కూటమి బడ్జెట్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో 3 లక్షల 22 ,350 కోట్లు నిధులు విడుదల చేశారన్నారు. ఈ నిధుల ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రైతులు ఉద్యోగులు, విద్యార్థిని




విద్యార్థులు యువత తో పాటు సూపర్ సిక్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు అభినందనీయమన్నారు. ఈ బడ్జెట్ ఒక నూతన వరవడిని సృష్టించిందని కొనియాడారు. ప్రధానంగా మాజీ సీఎం స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రధానంగా పంచాయతీల అభివృద్ధికి పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి బడ్జెట్ మరెన్నో లేదని రాష్ట్రంలోని ప్రజలు మేధావులు హర్షిస్తున్నారని అన్నారు. ఈ బడ్జెట్లో రైతులకు పెద్దపీట, విద్య వైద్య తరంగానికి పంచాయతీల అభివృద్ధికి ప్రధానంగా అర్బన్ పరిధిలోని పేదల అభ్యున్నతికిఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ రైతుల పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి కూడా నిధులు కేటాయించడం సీఎం గొప్పతనాన్ని వివరించారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు జయరాం హేమంత్ చెంగయ్య సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో ఘనంగా టైలర్స్ డే

గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణంలోని షాదీఖానా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు శ్రీ ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మనిషి శరీర ఆకృతికి తగ్గట్టు అందంగా బట్టలు కుట్టి, సమాజంలో గౌరవాన్ని, హుందాతనాన్ని పెంచేది కేవలం టైలర్స్ మాత్రమే అన్నారు. తెలుగుదేశం హయాంలో శిక్షణా టైలర్స్ కు శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ నేర్పించి వారికీ ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణి చేయటం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా టైలర్స్ ను, మహిళలకు ప్రోత్సాహం అందించే విధంగా ట్రైనింగ్ సెంటర్ లు ఏర్పాటు చేసి కుట్టు మిషన్లు పంపిణి చేసేందుకు, టైలర్స్ యొక్క సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు పందిళ్ళపల్లి శ్రీనివాసులు, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, లోక్కు రమేష్ కబిల్లా రమేష్, టీడీపీ నాయకులు మండ్ల శ్రీనివాసులు, బోయిలపల్లి కిషోర్, స్వామి గుండమయ్య, రఫీ, షాదిక్ భాష, రమణ, మల్లికార్జున, రంగస్వామి, హుస్సేన్ పీరా, రాము టైలర్ రాజా టైలర్ తిమ్మారెడ్డి గుడిసె భాష హబీబ్ మహిళా టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా రథోత్సవం

దర్శి, (చైతన్యరథం): పట్టణంలో ఈ రథోత్సవ కార్యక్రమాల్లో రథాన్ని లాగే భాగ్యం కలగడం తనకు ఎంతో ఆనందంగా ఉందని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. దర్శి ప్రజల అభివృద్ధి దర్శి ప్రజల ఆకాంక్షల నెరవేర్చే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం ప్రజల ఆకాంక్షల కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. దేవుడి కరుణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజల కోసం నిరంతరం పాడుతున్నామన్నారు. అందులో భాగంగానే దర్శి ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా ప్రతి లబ్ధిదారునికి అందించడం మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలను ప్రతి గ్రామంలో, దర్శి పట్టణంలో కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానన్నారు. దర్శిని అభివృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు విద్యా, వైద్యం, మంచినీటి వస్తువులను కల్పిస్తూ దర్శి ప్రాంతానికి ఒక సేవకురాలుగా పనిచేస్తానన్నారు. డాక్టర్ గొట్టిపాటితోపాటు మాజీ శాసనసభ్యుడు నారపుశెట్టి పాపారావు డీఎస్పీ బి లక్ష్మీ నారాయణ , సీఐ రామారావు, ఎస్సై మురళి , ఎమ్మార్వో శ్రవణ్ కుమార్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, జనసేన నాయకులు వరికూటి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ మహేష్, శివాలయం ఈవో శివాలయం చైర్మన్ నారపుశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి

### టీడీపీ నేత చేజెర్ల పిలుపు

కోవూరు, (చైతన్యరథం): నేషనల్ సైన్స్ డే సందర్భంగా కోవూరు లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను కోవూరు మాజీ జడ్పీటీసీ సభ్యుడు, టీడీపీ నేత చేజర్ల వేంకటేశ్వరరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ భౌతిక శాస్త్రములో భారతదేశం కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచానికి చాటిన గొప్ప భౌతిక శాస్త్రవేత్త సీవీ రామన్ అని కొనియాడారు. భౌతిక శాస్త్రములో నోబెల్ ప్రైజ్ పొందిన ఏకైక భారతీయుడు, 1954 లోనే భారతరత్న పొందిన మహోన్నతుడు సీవీ రామన్ అన్నారు. రామన్ రూపొందించిన రామన్ ఎఫెక్టు ప్రపంచంలోనే పెనుమార్పులు తెచ్చిందన్నారు. దేశంలోని విద్యార్థులకు సైన్స్ రంగం పట్ల ఆసక్తి కలిగేలా చేయడం కోసం, కొత్త ప్రయోగాలు వైపు వారిని ప్రేరేపించడం కోసం రామన్ ఎఫెక్టు కనుగొన్న ఫిబ్రవరి 28వ తేదీని నేషనల్ సైన్స్‌డేగా ప్రకటించిందన్నారు. సైన్ డే నాడు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థల్లో, విద్యార్థులు ద్వారా కొత్త ప్రయోగాలు చేయించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తి నీ వెలికి తీసుకొస్తారు. సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు కొత్త, కొత్త ప్రయోగాలు చేసి, కొత్త, కొత్త అంశాలను కనుగొని తద్వారా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షింస్తున్నానన్నారు.



# ఇది సామాన్యుల సంక్షేమ బడ్జెట్



## అత్యుత్తమ బడ్జెట్
## మాజీ మంత్రి డాక్టర్ పల్లె

పుట్టపర్తి, (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రూపొందించిన సామాన్యుల సంక్షేమానికి ఇది అత్యుత్తమ బడ్జెట్ అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివర్ణించారు. రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర పూర్తిస్థాయి బడ్జెట్‌పై స్పందించారు. ఇది ప్రజా రంజక బడ్జెట్ అని రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమానికి రెండు కళ్ళుగా భావించి రూపొందించిన మంచి బడ్జెట్ అని అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు , రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావు కేశవ్‌కు కూటమి ప్రభుత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ ఎంతో అద్భుతంగా ఉందన్నారు. ప్రజల అకాంక్షలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఈ బడ్జెట్‌లో పొందుపరిచారన్నారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు సూపర్ సిక్స్ హామీల అమలుకు రూపొందించిన సూపర్ బడ్జెట్ అన్నారు. రైతే రాజు అనే నినాదాన్ని బడ్జెట్లో వ్యవసాయానికి అధిక కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలైకు రూ.6300 కోట్లు, తల్లికి వందనం పథకాలకు రూ. 9407 కోట్లు ఈ బడ్జెట్ కేటాయింపులే కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా సాగునీటీ రంగానికి రూ.11,314 కోట్లు అధిక కేటాయింపులు చేశారన్నారు. పోలవరం నిర్మాణానికి 6705 కోట్లు, బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో రూ.47,456 కోట్లు కేటాయించి పెద్ద పీట వేశారన్నారు.అలాగే ఎస్సీ, ల సంక్షేమానికి 20281 కోట్లు ఎస్టీ, సంక్షేమానికి 8159 కోట్లు, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి రూ.5434 కోట్లు , మహిళ శిశు సంక్షేమం దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం 4432 కోట్లు, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కోసం 1228 కోట్లు , జల జీవన్ మిషన్ కు 2800 కోట్లు ,రాష్ట్ర అభివృద్ధికి ఈ బడ్జెట్ లో చక్కని బాటలు వేశారన్నారు. బీసీ ఆదరణ పథకం అమలకు 1000 కోట్లు కేటాయించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కు 27,518 కోట్లు రోడ్ల నిర్మాణం వాటి మరమ్మతులకు 4220 కోట్లు . అమరావతి రాజధాని నిర్మాణానికి 6000 కోట్లు కేటాయించారని వివరించారు. 3,22,359 కోట్లు .ఇది అతి పెద్ద తొలి పూర్తి బడ్జెట్ అని పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,్ట ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంచి బడ్జెట్ రూపొందించినందుకు ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి ,ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల తరఫున, పుట్టపర్తి నియోజవర్గ ప్రజల తరఫున పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం
## ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

అనంతపురము, (చైతన్యరథం): ప్రజల్ని మధ్యలోనే డ్రాప్ అవుట్ చేసి తమ స్వార్థం చూసుకునే పార్టీ వైసీపీ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 3లక్షల 22 వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ ఈ బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల హామీలు అమలు దిశగా ఈ బడ్జెట్ ఉందన్నారు. ఇన్ని రోజులు సూపర్ సిక్స్ ఎక్కడ అని విమర్శలు చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమిస్తూనే పరిశ్రమలు ఇతర వాటికి బడ్జెట్లో నిధులు కేటాయించారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గత ఐదేళ్లలో ఆర్థిక వ్యవస్థ రాష్ట్రంలో చిన్న భిన్నమైందని..దీనిని సరిచేస్తూ రాష్ట్రాన్ని పునర్మించేలా బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పేద మధ్యతరగతి వర్గాల ఆకాంక్షకు అనుగుణంగా నిధుల కేటాయింపులు జరిగాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రైతులు, మహిళల కు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఈ బడ్జెట్ ఉందన్నారు. అన్నదాత సుఖీభవ తో పాటు అమ్మకు వందనంకు నిధులు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్య, వైద్యానికి కూడా తగిన ప్రాధాన్యమిచ్చారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బీసీ సంక్షేమానికి ఏకంగా 47 వేల కోట్ల 456 కోట్లు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బీసీల పక్షపాతిగా ఉందని అందుకనుగుణంగానే బడ్జెట్లో కేటాయింపులు ఉన్నాయని అన్నారు. పట్టణాభివృద్ధికి 13వేల 862 కోట్లు కేటాయించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. టిడ్కో ఇళ్లకు కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



## ఇది నిర్మాణాత్మకమైన బడ్జెట్
## టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజినప్ప

పుట్టపర్తి, (చైతన్యరథం): నిర్మాణాత్మకమైన అభివృద్ధిని కాంక్షించే విధంగా ప్రభుత్వం బడ్జెట్ పెట్టిందని జిల్లా టీడీపీ అధ్యక్షుడు వడ్డే అంజన్నప్ప అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి బడ్జెట్ జన రంజకంగా ఉందని కొనియాడారు. ప్రజల ఆలోచనలు, ఆకక్షలు ఈ బడ్జెట్ లో అద్భుతంగా ఆవిష్కృతం అయ్యాయని అన్నారు. అభివృద్ధి,సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని వడ్డే అంజన్నప్ప పేర్కొన్నారు.అన్నదాతల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందని తెలిపారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా అమ్మకు అగ్ర తాంబూలం ఇచ్చారని వడ్డే అంజన్నప్ప వివరించారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని వెల్లడించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.మత్స్యకారుల జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు వేట విరామ సమయంలో వారికి అందించే జీవన భృతిని పదివేల నుండి 20 వేల రూపాయలకు పెంచటం సంతోషకరమని వడ్డే అంజన్నప్ప అన్నారు. హిందూపూర్ నియోజకవర్గంలోని నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో చాలా బ్రహ్మాండంగా ముందుకు తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు,అన్ని రంగాలకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ ద్వారా అనుకూలమైన స్పందన వస్తుందని వడ్డే అంజన్నప్ప చెప్పారు. పంటలకు ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రూపకల్పన చేసిందని చెప్పారు.సూపర్ సిక్స్ హామీల అమలుకు ఈ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వడ్డే అంజన్నప్ప అన్నారు. బడ్జెట్ కేటాయింపుల ద్వారా అన్ని వర్గాల్లో కూటమి ప్రభుత్వానికి ఆదరణ లభిస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు చేసే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని వడ్డే అంజనప్ప తెలిపారు.ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, మంత్రులకు శ్రీ సత్యసాయి జిల్లా ం హిందూపూర్ నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వడ్డే అంజన్నప్ప పేర్కొన్నారు.




## రాజద్రోహి గోరంట్ల మాధవ్‌ను శిక్షించాలి

హిందూపురం, (చైతన్యరథం): రాజద్రోహ నేరం కింద మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని టీడీపీ నాయకులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మాధవ్ వ్యాఖ్యలు రాజద్రోహ నేరే పరిధిలోకి వస్తాయన్నారు. ఆయన చేతలు శాంతిభద్రలకు విఘాతం కలిగించాయన్నారు. ఆయన కూటమి ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. వాటికి సంబంధించిన వీడియో సాక్ష్యాలను ఆధారాలతో సహా ఎస్పీకి అందజేశారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్పీ జగదీష్ వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారం, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బాబురావు టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి ముక్త్యార్ జనసేన పార్టీ నాయకులు హుస్సేన్ టిడిపి ఎస్సీ సెల్ నాయకులు నాగార్జున డీకే రామలింగ జనసేన మహిళా నాయకురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కేన్సర్ బాధితుడికి రూ. 8 లక్షల సీఎం ఆర్ఎఫ్ సాయం

ధర్మవరం, (చైతన్యరథం): మూత్రాశయ క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్న జి మాల్యాద్రి చికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.8.00 లక్షలు మంజూరు చేయించారు. ప్రకాశం జిల్లా,వెలిగండ్ల మండలం, కోటళ్లపల్లి గ్రామానికి చెందిన జి. మాల్యాద్రి మూత్రాశయ క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్నారు. వైద్యుల సలహా మేరకు మూత్రాశయ క్యాన్సర్ ఆపరేషన్ చేయించాల్సి ఉండగా దాని కోసం తగినంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను చికిత్స కోసం సాయం చేయాల్సిందిగా మాల్యాద్రి కుటుంబ సభ్యులు కోరారు. అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాల్యాద్రి మూత్రాశయ క్యాన్సర్ ఆపరేషన్ కోసం మంత్రి సీఎం సహాయ నిధి నుండి వెంటనే రూ. 8 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను విజయవాడ కార్యాలయంలో మంత్రి కుటుంబ సభ్యులకు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ మాల్యాద్రి శస్త్ర చికిత్సకు కావాల్సిన సహాయంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాల్సిందిగా ఆసుపత్రి వారికి ఆదేశించామని, మాల్యాద్రి శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు.



# ఉత్తరాఖండ్‌లో పెను ప్రమాదం




- విరిగిపడ్డ మంచు చరియలు
- చిక్కుకున్న 41 మంది కార్మికులు

చమోలీ: ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో పెను ప్రమాదం చోటుచేసుకుంది. గత కొన్ని రోజులుగా భారీగా మంచు కురుస్తుండటంతో శు క్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడ్డాయి. వాటికింద పదుల సంఖ్యలో కార్మికులు చిక్కుకుపోయారు. బద్రీనాథ్ సమీపంలోని జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారమందుకున్న పోలీసులు, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఎత్తైన పర్వత ప్రాంతం వద్ద రోడ్డు నిర్మాణం పనిలో కార్మికులు ఉండగా హిమపాతం విరుచుకుపడింది. బద్రీనాథ్‌కు సమీపంలో ఉన్న మనా గ్రామంలోని బీఆర్ఓ క్యాంప్‌నకు సమీపంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. మొత్తం 57 మంది కార్మికులు మంచు చరియల కింద చిక్కుకుపోయినట్లు బీఆర్ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సీఆర్ మీనా వెల్లడించారు. ఇందులో 16 మందిని రక్షించి క్యాంపునకు తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మిగతా 41 మంది కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, మంచు దట్టంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోందన్నారు. నాలుగు అంబులెన్స్‌లను ప్రమాదస్థలికి పంపామని, విపరీతమైన మంచుకారణంగా సహాయక చర్యలకు అంతరాయం కలుగుతున్నట్టు చెప్పారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను కూడా అధిగమించి బాధితులను రక్షించేందుకు ఆర్మీ, ఎస్‌డీఆర్ఎఫ్, స్థానిక అధికారులు ఆపరేషన్ సాగిస్తున్నట్టు తెలిపారు. మరోవైపు,మంచు చరియలు విరిగిపడుతుండటంతో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. మరిన్ని మంచు చరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే కార్మికులందరినీ కాపాడుతామని తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ పాటు ఆర్మీ కూడా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది. ఘటన జరిగిన మనా గ్రామం.. బద్రీనాథ్ కు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. భారత్–టిబెట్ సరిహద్దును ఆనుకుని సముద్ర మట్టానికి 3,200 మీటర్ల ఎత్తులో ఉంది.

# 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు: ఇస్రో చైర్మన్



ఢిల్లీ: అంతరిక్ష ప్రయోగాల్లో భాగంగా ఉపగ్రహాలను నింగిలోనే అనుసంధానం చేసే మిషన్‌ను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసిన ఇస్రో.. ఈ ప్రయోగాలను పునఃప్రారంభించేందుకు సిద్ధమైంది. మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. ప్రస్తుతం ఆ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది. వివిధ ప్రయోగాలు చేపట్టేందుకు రెండు నెలల్లో 10 నుంచి 15 రోజుల అనుకూల సమయం లభిస్తుంది. ప్రస్తుతం వాటిని విడదీసి, రీ–డాకింగ్ చేసేందుకు అనుకరణ ప్రయోగాలు చేస్తున్నాం. ఇప్పటికే ఓ ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని ఇస్రో చైర్మన్ పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మార్చి 15 నుంచి ఈ ప్రయోగాలను చేపడతామన్నారు. ఉపగ్రహాల్లో తగినంత ఇంధనం ఉందని.. తదుపరి అనేక ప్రయోగాలు చేయాలనుకుంటున్నామని ఇస్రో చీఫ్ వెల్లడించారు. అంతేకాదు, రెండు నెలల తర్వాత వచ్చే అనుకూల సమయంలోనూ మూడో దశ ప్రయోగాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. డాకింగ్, దృఢత్వ ప్రయోగాల అనంతరం రెండు ఉపగ్రహాల మధ్య విద్యుత్ శక్తి బదిలీ ప్రయోగాలు చేయాలనే ప్రణాళికలు వేసుకున్నట్లు ఇస్రో గతంలోనే చెప్పింది.

ఇదిలాఉంటే, అంతరిక్ష ప్రయోగాల్లో భాగంగా ఉపగ్రహాలను నింగిలోనే అనుసంధానించే మిషన్ ు ఇస్రో చేపట్టింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్ 30న ఛేజర్, టార్గెట్ జంట ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపించింది. పలు ప్రయత్నాల అనంతరం చివరకు జనవరి 16న డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా చేపట్టింది. దీంతో ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది.

# వృద్ధులను ట్యాక్సీలో ఎక్కించుకుని దోపిడీలు

**- పుణే అత్యాచార ఘటనలో నిందితుడి నేర చరిత్ర**

పుణే: పుణెలోని స్వర్‌గేట్ బస్టాండ్ వద్ద 26ఏళ్ల యువతిపై బస్సులో అత్యాచారానికి పాల్పడిన ఘటనలో నిందితుడు రామదాస్‌ను మహారాష్ట్ర పోలీసులు పట్టుకున్నారు. ఈక్రమంలో నిందితుడి గురించి కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. నిందితుడు నేరస్వ భావం కలవాడని.. పలు చోరీలకు పాల్పడ్డాడని పోలీసులు పేర్కొన్నారు. 2019లో ఓట్యాక్సీ కొనుగోలు చేసిన పుటి నుంచి పుణె–అహల్యనగర్ మార్గంలో తిప్పుతున్నట్లు విచారణలో తేలిందని అన్నారు. అప్పటి నుంచి అతడు నగలతో కనిపించిన పలువురు వృద్ధులను తన ట్యాక్సీలో ఎక్కించు కొని,నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి వారిని బెదిరించి.. దోపిడీలకు పాల్పడేవాడని తెలిపారు. నిందితుడిపై దొంగతనం, దోపిడీ, చైన్‌స్నాచింగ్ మొదలైన పలు కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. 2019లో ఓ నేరం కేసులో జైలు శిక్ష అనుభవించి.. ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నట్లు తెలిపారు.

అంతేకాకుండా అతడు తరచూ స్వర్ గేట్ బస్టాండ్ వద్ద తిరుగుతూ.. అక్క డికి వచ్చిన ప్రయాణికులకు తనను తాను పోలీస్‌గా పరిచయం చేసుకునే వాడని అన్నారు. యువతిపై అత్యాచా రానికి ముందు కూడా, ఆమెకు కూడా తనను పోలీసుగా పరిచయంచేసుకొని, అక్క అని సంభోదిస్తూ నమ్మించాడని పేర్కొన్నారు.

పుణెలోని స్వర్‌గేట్ ప్రాంతంలోని బస్‌స్టాప్ వద్ద మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో స్వగ్రామానికి వెళ్లేందుకు బస్‌స్టేషన్‌కు చేరుకున్న యువతిని తన గ్రామానికి చెందిన బస్సు మరోచోట ఉందని నిందితుడు రామ్‌దాస్ నమ్మించాడు. అనంతరం కొద్ది దూరంలో ఉన్న బస్సులోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు చెలరేగాయి. పోలీసులు 75 గంటల పాటు శ్రమించి పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకొన్నారు.




## ఈశా ఫౌండేషన్‌కు సుప్రీంలో ఊరట

**- బలవంతపు చర్యలు వద్దని టీఎన్‌పీసీబీకి ఆదేశం**

ఢిల్లీ: తమిళనాడులో అక్రమ నిర్మాణాల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈశా ఫౌండేషన్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఈ వ్యవహారంలో మద్రాసు హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల్లో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం స్పష్టం చేసింది.

ఈశా ఫౌండేషన్‌పై బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. తమిళనాడులోని వెల్లియంగిరిలో ఈశా ఫౌండేషన్ ఉంది. ఇది అక్రమంగా, పర్యావరణ అనుమతులు తీసుకోకుండా నిర్మించినట్లు రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు (టీఎన్‌పీసీబీ) నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులపై మద్రాసు హైకోర్టును ఈశా ఫౌండేషన్ ఆశ్రయించింది. టీఎన్‌పీసీబీ నోటీసులను హైకోర్టు కొట్టివేసింది. నిబంధనల ప్రకారమే నిర్మాణం జరిగినట్లు పేర్కొంది. అయితే, కాలుష్య నియంత్రణ బోర్డు ఈ తీర్పును సుప్రీంకోర్టు లో సవాల్ చేసింది. శుక్రవారం అత్యున్నత న్యాయస్థానం దీనిపై విచారణ జరిపింది. యోగా, ధ్యాన కేంద్రం అన్ని పర్యావరణ నిబంధనలు, కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలకు లోబడే నిర్మాణం జరిపినట్లు తెలిపింది. అంతేకాక.. ఆ ఫౌండేషన్‌పై బలవంతపు చర్యలు తీసుకోవద్దని టీఎన్‌పీసీబీని ఆదేశించింది.

## మంటల్లో చిక్కుకున్న ఫిషింగ్ బోటు

**20 మంది జాలర్లు సురక్షితం**

అలీబాగ్: మహారాష్ట్రలోని అలీబాగ్ సమీపంలో సముద్రంలో మత్స్యకారులు ప్రయాణిస్తున్న ఓ పడవ మంటల్లో చిక్కుకుంది. 20 మంది మత్స్యకారులు చేపల వేటకోసం బోటులో బయల్దేరి వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున 3 – 4 గంటల మధ్య పడవలో ప్రమాదం సంభవించినట్లు సమాచారం. సముద్రంపై పడవలో జాలర్లు ప్రయాణిస్తుండగా హఠాత్తుగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. బోటు చుట్టూతా నల్లటి పొగలు కమ్ముకోవడంతో స్థానిక జాలర్లు చూసి వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు జాలర్లను కాపాడారు. పడవను ఒడ్డుకు చేర్చి మంటలను ఆర్పివేసినా అప్పటికే చాలావరకూ కాలిపోయింది. దాదాపు 80 శాతం పడవ కాలిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఘటన జరిగిన సమయంలో 20 మంది జాలర్లు పడవలో ఉన్నారు. బోటు 80శాతం కాలిపోయినా అదృష్టవశాత్తూ ఎటువంటి గాయాలు లేకుండా అధికారుల సాయంతో జాలర్లు త్రుటిలో తప్పించుకోగలిగారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు స్పష్టంగా తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగి ఉండవచ్చని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. పడవలో ఉన్న చేపల వల మంటలకు వ్యాప్తికి కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు.

## సీఎంఓ కార్యాలయం పేల్చేస్తాం

**- పాక్ నెంబర్ నుంచి మహారాష్ట్ర సీఎంకు బెదిరింపులు**

ముంబయి: మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణ వీస్‌కు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ బెదిరింపులు పాకిస్థాన్ ఫోన్ నంబరు నుంచి రావడం గమనార్హం. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్ర వారం ఉదయం ముంబయి ట్రాఫిక్ పోలీసులకు వాట్సప్ లో బెదిరింపు సందేశం వచ్చింది. అందులో సీఎం కార్యా



యాన్ని పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపు లకు పాల్పడ్డారు. ఆ మెసేజ్ చేసిన వ్యక్తి పేరు మాలిక్ షాబాజ్ హుమాయూన్ రాజా దేవ్‌గా పేర్కొన్నాడు. ఈ బెదిరింపుల నేపథ్యంలో సీఎం, ఆయన కార్యాలయం తోపాటు ఇతర ప్రభుత్వ భవ నాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. దీనిపై కేసు నమోదుచేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇక, ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఏక్‌నాథ్ షిండేకు సైతం బెదిరిం పులు వచ్చిన సంగతి తెలిసిందే. ఆయన వాహనాన్ని బాంబుతో పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ముంబ యి పోలీసులకు మెయిల్ చేశారు. దీనిపై దర్యాప్తు చేయగా.. అది బూటక మని అధికారులు తేల్చారు.

## మాస్ కాపీయింగ్‌కి టీచర్ సాయం

**- సోషల్ మీడియాలో వీడియో వైరల్**

బోర్డ్ పరీక్షల్లో మాస్ కాపీయింగుకు టీచర్ సహాయం చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమెను విధుల నుంచి తొలగించిన ఘటన మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల బేతుల్ జిల్లాలోని ఓ పాఠశాలలో 5వ తరగతి బోర్డ్ పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్ష హాలులో సంగీతా విశ్వకర్మ అనే ఉపాధ్యాయురాలిని ఇన్విజిలేటర్‌గా నియ మించినట్లు గిరిజన శాఖ సహాయ కమిషనర్ శిల్పా జైన్ తెలిపారు. లెక్కల పరీక్ష జరుగుతున్న సమయంలో విద్యా ర్థులు సమాధానాల కోసం పలుమార్లు ఆమెను అభ్యర్థించ దంతో ఆమె బోర్డుపై జవాబులు రాసి విద్యార్థులు వాటిని ఎక్కించుకోవడానికి సాయం చేశారు.

ఈ సంఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడి యాలో వైరల్ కావడంతో బేతుల్ కలెక్టర్ నరేంద్రకుమార్ సూర్యవంశీ ఆఉపాధ్యాయురాలిని విధుల నుంచి బహిష్క రించారు. ప్రస్తుతం విచారణ జరుపుతున్నామని.. ఆమె తప్పు చేసినట్లు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నా రు. ఈ కేసులో పరీక్షా కేంద్రం ఇన్చార్జి, ఇతర అధికారుల పైనా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఈ ఘటనతో ఉపాధ్యాయులందరికీ మధ్యప్రదేశ్ విద్యా శాఖ కఠినమైన హెచ్చరికలు జారీచేసింది. పరీక్షల సమ యంలో ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పర్యవేక్షణ ఏర్పాటుచేయాలని అధి కారులను ఆదేశించింది.

## ట్రంప్ స్పీడ్‌కి
# కోర్టు బ్రేకులు

అమెరికా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు ప్రణాళికల్లో భాగంగా పలు విభాగాల్లో పెద్దఎత్తున కోతలు విధిస్తున్న ట్రంప్ సర్కారుకు ఎదురుదెబ్బ తగిలింది. భారీ సంఖ్యలో ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి విలియం అల్సప్ అడ్డుకున్నారు. ట్రంప్ నిర్ణయాన్ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. పర్సనల్ మేనేజ్మెంట్ కార్యాలయానికి అలాంటి అధికారాలు లేవని న్యాయమూర్తి స్పష్టం చేశారు. తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆదేశించారు. ఉద్యోగుల కోతలపై ట్రంప్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కొన్ని కార్మిక యూనియన్లు కోర్టును ఆశ్రయించాయి. పలు ఏజెన్సీల్లో దాదాపు ప్రొబేషనరీ సిబ్బంది అందర్నీ తొలగిస్తున్నారని, ఇది చట్ట వ్యతిరేకమని వారు ఆరోపించారు.



దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి అల్సప్ కీలక వ్యాఖ్యలు చేశారు. "పర్సనల్ మేనేజ్మెంట్ కార్యాలయానికి తన సొంత సిబ్బందిని తొలగించే హక్కు ఉంది గానీ.. ఇతర విభాగాల్లో కోతలు విధించే అధికారం లేదు. ఫెడరల్ ఏజెన్సీలే తమ విభాగాల్లో సిబ్బంది నియామకాలు, తొలగింపులు నిర్వహించుకునేలా కాంగ్రెస్ వాటికి అధికారం కల్పించింది. కోతలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్టవ్యతిరేకంగా కన్పిస్తోంది" అని న్యాయమూర్తి వెల్లడించారు.

అమెరికా ప్రభుత్వానికి చెందిన పలు ఫెడరల్ ఏజెన్సీల్లో దాదాపు 2లక్షల మంది ఫెడరల్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో చాలామందిని విధుల నుంచి తొలగించాలని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ నిర్ణయించింది. దీన్ని అధ్యక్షుడు ట్రంప్ కూడా సమర్థించారు. దీంతో లక్షలాది మంది ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. తాజాగా కోర్టు నిర్ణయంతో వారికి తాత్కాలిక ఊరట లభించినట్లయ్యింది. అధ్యక్షుడిగా ఎన్నికైన నాటినుంచి ట్రంప్ దూకుడు నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ వివాదాస్పద చర్యలను కోర్టులు అడ్డుకుంటూనే ఉన్నాయి. ఇప్పటికే జన్మతః పౌరసత్వం రద్దు చేస్తూ ట్రంప్ సంతకం చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులను కోర్టు నిలిపివేసింది. ఆ తర్వాత శరణార్థులకు సంబంధించి తీసుకున్న నిర్ణయానికి వెస్ట్ కోస్టోని మరో న్యాయమూర్తి అడ్డుకట్ట వేశారు.

## పాకిస్థాన్ ఓ విఫల దేశం..
## ఐరాసలో భారత్




ఐరాస మానవ హక్కుల మండలిలో జమ్మూకశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ మరోసారి లేవనెత్తడంపై భారత్ గట్టిగా బదులిచ్చింది. పాక్‌ను విఫలదేశంగా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పించింది. అంతర్జాతీయ సాయంపై ఆధారపడే ఆ దేశం తన సైనిక విభాగం, ఉగ్రవాదులు అందించే తప్పుడు సమాచారాన్నే ప్రచారం చేస్తోందని దుయ్యబట్టింది. బుధవారం జెనీవాలోని ఐరాస మానవహక్కుల మండలి సాధారణ సమావేశంలో ఐరాసలోని భారత శాశ్వత మిషన్ ప్రతినిధి క్షితిజ్ త్యాగి మాట్లాడారు.

"భారత్‌పై పాకిస్థాన్ చేసే నిరాధార వ్యాఖ్యలు, దుష్ప్రచారాలు ఆశ్చర్యం కలిగించేవేమీ కాదు. పాక్ మాటలు కపటత్వాన్ని, దాని విధానాలు అమానవీయతను, దాని పాలన అసమర్థతను తెలియజేస్తోంది. దీనికి బదులు ఆ దేశం తన ప్రజలకు మంచిపాలన, న్యాయం అందించేందుకు కృషి చేయాలి. జమ్మూ, కశ్మీర్, లద్దాఖ్‌లు ఎప్పుడూ భారత్‌లో భాగమే" అని త్యాగి దీటుగా స్పందించారు.

## అమెరికా సెక్స్ కుంభకోణం
# బయటికొచ్చిన మరో జాబితా

అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణాన్ని ట్రంప్ సర్కారు మరోసారి తెరపైకి తెచ్చింది. ప్రముఖ పెట్టుబడిదారుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ పాల్పడిన దారుణానికి సంబంధించిన కీలక పత్రాలను ఆ దేశ జస్టిస్ డిపార్ట్మెంట్ విడుదల చేసింది. దీనికి 'ది ఎప్‌స్టీన్ ఫైల్స్: ఫేజ్ 1' అని పేరు పెట్టింది. ఇప్పటికే పలు విడతలుగా ఈ కుంభకోణంలోని ఫైల్స్ బహిర్గతమయ్యాయి. తాజాగా వెల్లడైన వాటిలో కొన్ని కొత్త అంశాలున్నాయి. కాంటాక్ట్ లిస్ట్ జాబితా, ఫ్లైట్‌లాగ్ సమాచారం, అతడికి వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలు ఉన్నాయి. తాజా జాబితాలో ఇంగ్లిష్ రాక్‌బ్యాండ్ రోలింగ్‌స్టోన్ సభ్యుడు మైక్ జాగర్, ప్రముఖ పాప్ గాయకుడు మైఖేల్ జాక్సన్, యాక్టర్ అలెక్ బాల్విన్, అమెరికా ఆరోగ్య మంత్రి ఆర్‌ఎఫ్ కెన్నడీ జూనియర్ తల్లి ఎథెల్ కెన్నడీ, న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమో, సూపర్ మోడల్ నవోమీ క్యాంప్‌బెల్ వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. ఇక కెన్నడీ కుటుంబానికి చెందిన కెర్రీ, టెడ్, డొనాల్డ్ ట్రంప్ మాజీ భార్య ఇవాన ట్రంప్, కుమార్తె ఇవాంక ట్రంప్ పేర్లు కూడా ఉన్నాయి. వీరంతా ఎప్ స్టీన్ కస్టమర్లు కాదని.. కాంటాక్ట్ లిస్టులోని పేర్ల జాబితాగా అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు ఎప్‌స్టీన్ వినియోగించే ప్రైవేట్ జెట్ 'లోలితా ఎక్స్‌ప్రెస్' ఫ్లైట్‌లాగ్ జాబితాను బహిర్గతం చేసింది. వీటిల్లో అన్ని పేర్లు గతంలో లీకైన వాటిల్లో ఉన్నాయి.



### కుంభకోణం ఇదీ..

ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశచూపించి ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడనేది ప్రధాన ఆరోపణ. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి, మరో యువతిని ఆ బంగ్లాకు తెస్తే ఇంకొంత కమీషన్ ఇస్తానని ఆశ చూపేవాడని అప్పట్లో బయటపడింది. దాదాపు రెండు దశాబ్దాలపాటు సాగిన చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది. నిందితుడిని అప్పుడు అరెస్టు చేసి కొన్ని నెలలు జైల్లో ఉంచారు. 2019లో 'మీ టూ' ఉద్యమం సమయంలో మరోసారి ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు రావడంతో అతడిని అరెస్టు చేశారు. అదే ఏడాది ఆగస్టులో అతడు జైల్లోనే అనుమానాస్పద స్థితిలో మరణించాడు. అది ఆత్మహత్యగా పోలీసులు తేల్చారు. ఎప్‌స్టీన్ మాజీ స్నేహితురాలు మాక్స్‌వెల్ ఈ దారుణాలకు సహకరించడంతో ఆమెకు ఇదివరకే 20 ఏళ్ల జైలుశిక్ష పడింది.

# ఉగ్ర సంస్థలకు యూఎస్ ఎయిడ్!




అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించే యూఎస్ ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వేలమంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటువేశారు. అయితే యూఎస్ ఎయిడ్ ఫెడరల్ ఉద్యోగులపై హౌస్ కమిటీ విచారణ సందర్భంగా సమర్పించిన నివేదికలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసినప్పటినుంచి ఇప్పటివరకు యూఎస్‌ఎయిడ్ నుంచి ఆ ఉగ్రవాద సంస్థకు 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం అందినట్టు నివేదికలు పేర్కొంటున్నాయి.

అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్ పాలనలో ఈ నిధులు కేటాయించినట్టు వెల్లడించింది. ఈ సంస్థనుంచి భారత్ వ్యతిరేకి,యూఎస్ ఉగ్రసంస్థగా ముద్రవేసిన ఫలా ఎ ఇన్సానియత్ ఫౌండేషన్‌కు (ఎస్‌ఐఎఫ్) సైతం నిధులు వెళ్లాయని.. ఇది పాకిస్థాన్‌లోని లష్కరే తోయిబాకోసం పనిచేసే ఓ విభాగమని నివేదికలు వెల్లడించాయి. 26/11 ముంబయి ఉగ్రదాడి సహా దేశవ్యాప్తంగా పలు ఉగ్రదాడులకు ఎల్టీఈ బాధ్యత వహించిన విషయం తెలిసిందే. వీటిపై అగ్రదేశం నిషేధం విధించినప్పటికీ యూఎస్‌ఎయిడ్ ఈ సంస్థలకు నిధులు సమకూరుస్తుండడం గమనార్హం. యూఎస్ ఎయిడ్‌కు మిషిగాన్‌లోని ఇస్లామిస్ట్ స్వచ్ఛందసంస్థ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ రిలీఫ్ అండ్ డెవలప్మెంట్‌తో సంబంధాలు ఉన్నాయని దీనిద్వారా ఉగ్రవాద సంస్థ ఎఫ్‌ఎఫ్ సహా పలు జిహాదీ సంస్థలకు నిధులు మంజూరు చేసిందని మిడిల్ ఈస్ట్ నిపుణుడు అన్జద్ తాహా వెల్లడించారు.

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖర్చులను తగ్గించడానికి పనిచేస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ అనేకమంది ఉద్యోగులను తొలగించింది. అయితే యుఎస్‌ఎయిడ్ ద్వారా అనవసర వృథా ఖర్చులు పెరుగుతున్నాయని మస్క్ ఆరోపించగా ఆయన వ్యాఖ్యలను ట్రంప్ సమర్థించారు. యూఎస్ ఎయిడ్ ద్వారా ప్రపంచదేశాలకు అమెరికా అందిస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.



### నేపాల్‌లో భూకంపం
## ఉత్తరాదిన ప్రకంపనలు

నేపాల్లో భూకంపం సంభవించింది. దేశ రాజధాని కాఠ్మాండూ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.1గా నమోదైంది. ప్రాణ, ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు నేపాల్ భూకంపం ప్రభావం మన దేశంలోని పలు ఉత్తరాది రాష్ట్రాల్లో కనిపించింది.

బీహార్ రాజధాని పట్నాతోపాటు పశ్చిమబెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కొన్నిచోట్ల ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు.

# అంతరిక్షంలోకి జెఫ్ బెజోస్ ప్రియురాలు

అంతరిక్ష పర్యాటకాన్ని ప్రోత్సహించే దిశగా అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్‌కు చెందిన సంస్థ 'బ్లూ ఆరిజిన్' పలు రోదసి యాత్రలు చేపడుతున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో ప్రత్యేక ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. 'ఎన్‌ఎస్-31 మిషన్' పేరుతో పూర్తిగా మహిళా సభ్యులతో అంతరిక్ష యాత్ర చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందులో బెజోస్ ప్రియురాలు, కాబోయే భార్య లారెన్ శాంచెజ్ కూడా భాగమయ్యారు.

లారెన్ శాంచెజ్‌తోపాటు పాప్ సింగర్ కేటీ పెర్రీ, సీబీసీ న్యూస్ యాంకర్ గైలీ కింగ్, పౌర హక్కులకార్యకర్త అమండా గుయెన్,సినీ నిర్మాత కెరియన్ ఫ్లెన్, నాసా మాజీ శాస్త్రవేత్త ఐషా బోవె.. న్యూ షెపర్డ్ వ్యోమనౌకలో రోదసిలోకి వెళ్లనున్నారు. మార్చి-జూన్ మధ్యలో ఈ ప్రయోగం చేపట్టనున్నట్టు పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీనిపై కేటీ పెర్రీ స్పందించింది. "నేను చేయబోతున్న ఈ యాత్ర నా కుమార్తెతోపాటు ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుందని ఆశిస్తున్నా. నక్షత్రాలను చేరుకోవాలన్న చాలామంది కలలు నెరవేరాలి" అని ఆమె ఆనందం వ్యక్తం చేసింది.

2021 నుంచి బ్లూ ఆరిజిన్ సంస్థ సంపన్న పర్యాటకులను రోదసీ యాత్రకు తీసుకెళ్తోంది. ఇప్పటివరకు 10 మిషన్లలో భాగంగా 52మందిని అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. సంస్థ అధినేత జెఫ్ బెజోస్ కూడా న్యూ షెపర్డ్ వ్యోమనౌకలో రోదసిలోకి వెళ్లి భూమికి తిరిగొచ్చారు. అయితే, ఇప్పుడు పూర్తిగా మహిళా సభ్యులతో యాత్ర చేపడుతోందీ సంస్థ. 1963 తర్వాత పూర్తిగా మహిళలు మాత్రమే వ్యోమనౌకలో వెళ్తున్న మిషన్ ఇదే కావడం విశేషం. గతంలో వాలెంటినా తెరిష్కోవా సోలోగా రోదసియాత్ర చేపట్టారు..



ఇక, లారెన్ గతంలో జర్నలిస్టుగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె దాతృత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. బెజోస్, లారెన్ 2018 నుంచే డేటింగ్‌లో ఉన్నట్లు సమాచారం. అయితే, 2019 వరకు ఆ విషయం బయటకు రాలేదు. వీరిద్దరికీ గతేడాది నిశ్చితార్థం జరిగింది. బెజోస్ తన భార్య మెకంజీ స్కాట్‌తో ఉన్న 25ఏళ్ల బంధానికి స్వస్తి పలుకుతూ విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే.

# సీఎస్‌కే అభిమానులు ఖుషీ

## - చేతులు కలిపిన పాతమిత్రులు ధోనీ, అశ్విన్




చెన్నై: లెజెండరీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ, దిగ్గజ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మళ్లీ కలిశారు. చేయి చేయి కలిపి బరిలోకి దిగారు. వచ్చే ఐపీఎల్ కోసం వీళ్లిద్దరూ కలిసి ప్రాక్టీస్ చేశారు. కొన్నాళ్లుగా ఇతర జట్లకు ఆడుతూ వస్తున్న అశ్విన్ తిరిగి తన సొంత గూడు చెన్నై సూపర్ కింగ్స్‌కు చేరుకున్నాడు. దీంతో ఇద్దరు లెజెండ్స్ కలిసి గ్రౌండ్‌లో సందడి చేశారు. చెన్నైలో జరుగుతున్న సీఎస్‌కే క్యాంప్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్, ఫీల్డింగ్ డ్రిల్స్, బౌలింగ్ సాధన చేస్తూ శుక్రవారం అభిమానులకు దర్శనమిచ్చారు.

ఐపీఎల్-2025 సీజన్ ఆరంభానికి సమయం దగ్గరపడుతోంది. మార్చి 22 నుంచి మే 25 వరకు ఈ మెగా టోర్నీ జరగనుంది. రోజులపాటు మొత్తం 74 మ్యాచులు జరుగుతాయి. ఈడెన్ గార్డెన్స్ వేదికగా తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి. ఫైనల్ మ్యాచ్‌కు ఈడెన్ గార్డెన్స్ ఆతిథ్యమివ్వనుంది. సీజన్ ఆరంభానికి దాదాపు 20 రోజులే సమయం ఉండటంతో ఆయా ఫ్రాంచైజీలు సాధన శిబిరాలు ఏర్పాటుచేసి తమ ఆటగాళ్లను రప్పిస్తున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ ప్రాక్టీస్ కూడా మొదలెట్టింది. మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ, రవిచంద్రన్ అశ్విన్ కూడా శిబిరంలో చేరారు. అశ్విన్, ధోనీ కలిసి సాధన చేస్తున్న వీడియోను సీఎస్‌కే సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. సీఎస్‌కేతోనే ఐపీఎల్ కెరీర్ ను మొదలు పెట్టిన అశ్విన్ చాలాకాలంపాటు జట్టులో కీలకంగా ఉన్నాడు. తర్వాత వివిధ కారణాలతో చెన్నై సూపర్ కింగ్స్ ని వీడాడు. కెరీర్ ముగింపు దశలో మళ్లీ సొంత గూటికి చేరుకున్నాడు.

ఇలాఉంటే ధోనీ, అశ్విన్ మళ్లీ కలిసి ఆడుతుండటంతో చెన్నై అభిమానులు ఖుషీ అవుతున్నారు. పాత దోస్తులు మళ్లీ కలుసుకోవడం, మళ్లీ ఎల్లో జెర్సీ వేసుకోనుండటం చాలా ఎగ్జయిటింగ్‌గా ఉందని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. వీళ్ల జోరును ఆపడం ఎవరి తరం..అని క్వశ్చన్ చేస్తున్నారు. పాత రోజులు గుర్తుకొస్తున్నాయని.. ధోని-అశ్విన్-జడేజా త్రయాన్ని గ్రౌండ్‌లో చూసేందుకు వెయిట్ చేయలేకపోతున్నామని కామెంట్ చేస్తున్నారు. అశ్విన్ రాకతో సీఎస్‌కే స్పిన్ విభాగం మరింత పటిష్టంగా మారింది. ధోనీ, అశ్విన్ మధ్య మంచి స్నేహం ఉన్న విషయం తెలిసిందే. వికెట్ల వెనక ఉండే మహీ ఎలాంటి బంతులేసి బ్యాటర్లను బోల్తా కొట్టించాలో చెప్పగా.. దానిని అశ్విన్ కచ్చితంగా పాటించేవాడు. వచ్చే సీజన్ లోనూ వీరి మ్యాజిక్ పనిచేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఐపీఎల్-2025లో చెన్నై సూపర్ కింగ్స్ తొలి మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌తో తలపడనుంది. మార్చి 23న చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఈ మేటి జట్ల పోరు జరగనుంది.

# వెంటాడిన వర్షం.. అఫ్ఘాన్‌తో మ్యాచ్ రద్దు

- ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా
- టోర్నీ నుంచి నిష్క్రమించిన అఫ్ఘానిస్థాన్

లాహోర్: ఛాంపియన్స్ ట్రోఫీని వర్షం వెంటాడుతోంది. పాకిస్తాన్‌లోని లాహోర్‌లో శుక్రవారం ఆస్ట్రేలియా, అఫ్ఘానిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా నిలిచిపోయింది. ఫలితం తేలకపోవటంతో ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. దీంతో మొత్తం నాలుగు పాయింట్లతో ఆస్ట్రేలియా సెమీస్‌కు చేరింది. మూడు పాయింట్లతో టోర్నీ నుంచి అఫ్ఘాన్ నిష్క్రమించింది. ఇప్పటికే మూడు పాయింట్లతో గ్రూప్ బిలో ఉన్న సౌతాఫ్రికా.. ఇంగ్లాండ్‌తో శనివారం జరగాల్సిన చివరి లీగ్ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా సెమీస్‌కు చేరుతుంది. ఎందుకంటే అఫ్గాన్ (-0.990) కంటే సౌతాఫ్రికా (+2.140) నెట్ రన్‌రేట్ చాలా ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం.

సెమీస్‌కు చేరాలంటే చావోరేవోగా మారిన మ్యాచ్‌లో ఆసీస్ జోరును తట్టుకొని నిలబడింది అఫ్ఘానిస్థాన్. ఒకదశలో 91 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దీంతో ఆ జట్టు 240 కంటే ఎక్కువ స్కోర్ చేయలేదేమో అనుకున్నారు. కానీ కుర్ర బ్యాటర్ సెదీఖుల్లా అటల్ (95 బంతుల్లో 85) పోరాటం చేశాడు. 6 బౌండరీలు, 3 సిక్సులు కొట్టిన అతడు ఆస్ట్రేలియా బౌలర్లకు ఎదురొడ్డి వీరోచిత ఇన్నింగ్స్ ఆడాడు. గత మ్యాచ్ సెంచరీ హీరో ఇబ్రహీం జార్దాన్ (22), రెహ్మానుల్లా గుర్బాజ్ (0), రెహ్మత్ షా (12), సారథి హష్మతుల్లా షాహిదీ (20) లాంటి స్టార్లంతా పెవిలియన్ చేరినా అతడు ఒంటరి పోరాటం చేశాడు. సింగిల్స్, డబుల్స్‌తో స్ట్రైక్ రొటేషన్ చేస్తూనే వీలు కుదిరినప్పుడల్లా భారీ షాట్లు బాదాడు. అఫ్ఘాన్ 273 పరుగుల మార్క్ వరకు వెళ్లగలిగిందంటే అందుకు సెదిఖుల్లా వేసిన పునాది ప్రధాన కారణమని చెప్పొచ్చు. 274 పరుగుల లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 12.5 ఓవర్లలో వికెట్ నష్టానికి 109 పరుగులతో ఉన్న సమయంలో వర్షం మొదలై ఆట నిలిచిపోయింది. వర్షం ఎంతకీ తగ్గకపోవటంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఇక, గ్రూప్-ఏలో ఇప్పటికే భారత్, న్యూజిలాండ్ సెమీస్ కు చేరిన సంగతి తెలిసిందే. ఆదివారం ఈ రెండు జట్ల మధ్యజరిగే మ్యాచ్లో గెలిచినటీమ్ గ్రూప్ ఏ లో అగ్రస్థానంలో నిలుస్తుంది.

## న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు రోహిత్ దూరం?

దుబాయ్: సారథి రోహిత్ శర్మ లేకుండానే ఛాంపియన్స్ ట్రోఫీ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్‌బరిలోకి దిగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా వరుస విజయాలతో దూసుకెళుతోంది. తొలుత బంగ్లాదేశ్‌ను చిత్తు చేసిన రోహిత్ సేన.. మలి మ్యాచ్‌లో దాయాది పాకిస్థాన్‌ను మట్టికరిపించి చివరి లీగ్ మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. సెమీఫైనల్స్‌కు




ముందు జరిగే ఈ మ్యాచ్‌లో సారథి రోహిత్ శర్మ ఆడటం లేదని తెలుస్తోంది. తొడ కండరాల నొప్పితో బాధపడుతున్న రోహిత్ శర్మ ఆదివారం నాడు న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో విశ్రాంతి తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బుధ, గురువారాల్లో టీమ్ మొత్తం ప్రాక్టీస్ చేయగా.. రోహిత్ మాత్రం నెట్స్‌కు రాలేదు. ఫిజియోథెరపిస్ట్, స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్ కోచ్‌తో కలిసి కనిపించాడు. ముున్ముందు సెమీస్, ఫైనల్స్ లాంటి కీలక మ్యాచులు ఉన్న నేపథ్యంలో విశ్రాంతి తీసుకోవాలని హిట్‌మ్యాన్ భావిస్తున్నాడట. అతడికి రెస్ట్ ఇస్తే తిరిగి డబుల్ ఎనర్జీతో గ్రౌండ్‌లోకి అడుగు పెడతాడని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోందని తెలిసింది. రోహిత్ స్థానంలో పించ్ హిట్టర్ రిషబ్ పంత్‌ను జట్టులోకి తీసుకుంటారని సమాచారం. పంత్‌ను కాదనుకుంటే స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను కూడా ఆడించే అవకాశాలు ఉన్నట్లు వినిపిస్తోంది. ఇప్పటికే సెమీస్‌కు క్వాలిఫై అయినందున ఈ మ్యాచ్ ఫలితంతో రెండు జట్లకు పెద్దగా ఒరిగేదేమీ లేదు. కానీ నాకౌట్ ఫైట్‌కు మరింత ఆత్మవిశ్వాసంతో వెళ్లడం, జట్టులోని బలహీనతలను అధిగమించడం, జట్టు కూర్పుపై మరింత అవగాహన కోసం ఈ మ్యాచ్‌ను వినియోగించుకోవాలని రెండు జట్లు చూస్తున్నాయి. గెలిస్తే మరింత ఉత్సాహంతో సెమీస్‌లో ఆడొచ్చు కాబట్టి రెండు టీమ్స్ విజయం కోసం ప్రయత్నిస్తాయి. ఒకవేళ రోహిత్ ఆడకపోతే వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సారథిగా జట్టును ముందుండి నడిపిస్తాడు.

# రేపు న్యూజిలాండ్‌తో టీమిండియా చివరి లీగ్ మ్యాచ్

## కొన్ని రికార్డులపై కోహ్లి కన్ను

దుబాయ్: ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం భారత్, న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరు జట్లు సెమీస్‌కు చేరగా.. ఈ మ్యాచ్లో గెలిచిన టీమ్ గ్రూప్-ఎలో అగ్రస్థానంలో నిలుస్తుంది. ఇక, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్లో సెంచరీతో తిరిగి ఫామ్‌వచ్చిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి న్యూజిలాండ్‌పై మంచిరికార్డు ఉంది. ఆదివారం జరిగే మ్యాచ్‌లోనూ విరాట్ రాణించాలని అభిమానులతోపాటు టీమ్ మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది. న్యూజిలాండ్‌తో జరిగే పోరులో కోహ్లి అదరగొడితే కొన్ని రికార్డులను బ్రేక్ చేస్తాడు.

విరాట్ 106 పరుగులు చేస్తే సచిన్‌ను అధిగమించి న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక రన్స్ చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం సచిన్ టెండూల్కర్ (1750) ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. కివీస్‌పై సచిన్ 42 వన్డేలు ఆడి ఐదు సెంచరీలు, ఎనిమిది హాఫ్ సెంచరీలు సాధించాడు. కోహ్లి 31 వన్డేల్లో (1645 రన్స్) 6 శతకాలు, 9 అర్ధ శతకాలు చేశాడు. మొత్తమ్మీద ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ (1971 పరుగులు, 51 మ్యాచ్‌లు)ఈ జాబితాలో టాప్‌లో ఉన్నాడు. కింగ్ కోహ్లి ఆదివారం మ్యాచ్‌లో 85 రన్స్ చేస్తే న్యూజిలాండ్‌పై అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 3 వేల పరుగులు పూర్తి చేసుకున్న ఐదో బ్యాటర్‌గా నిలుస్తాడు. భారత్ తరఫున సచిన్ (3,345) ఒక్కడే ఈ ఫీట్ సాధించాడు. రికీ పాంటింగ్ (3,145), జాక్వెస్ కలిస్ (3,071), జో రూట్ (3,068) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

న్యూజిలాండ్‌పై ఇప్పటివరకు అన్ని ఫార్మాట్లలో కలిపి 55 మ్యాచ్లు ఆడిన కోహ్లి 47.01 సగటుతో 2,915 రన్స్ చేశాడు. ఇందులో తొమ్మిది సెంచరీలు, 15 అర్ధ సెంచరీలున్నాయి. న్యూజిలాండ్‌పై కోహ్లి చివరి వన్డే 2023 ప్రపంచ కప్‌లో ఆడాడు. ఆ సెమీ ఫైనల్ మ్యాచ్లో 117 పరుగులు చేశాడు. లీగ్ దశలో ఇదే జట్టుపై కోహ్లి (95) త్రుటిలో శతకం చేజార్చుకున్నాడు.




# ఇంగ్లండ్ కెప్టెన్సీకి బట్లర్ గుడ్ బై

కరాచీ: ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్సీకి జోస్ బట్లర్ గుడ్‌బై చెప్పాడు. వరుస పరాజయాల నేపథ్యంలో అతడు ఈ నిర్ణయం తీసుకున్నాడు. పాకిస్థాన్‌లో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ స్టేజీలోనే ఇంగ్లండ్ టోర్నీ నుంచి వైదొలగిన విషయం తెలిసిందే. అంతకు ముందు ఇటీవల భారత్‌తో జరిగిన టీ20, వన్డే సిరీసుల్లోనూ ఇంగ్లండ్ ఘోర పరాభవం ఎదుర్కొంది. ఈ పరిణామాలే బట్లర్ రాజీనామా నిర్ణయానికి కారణమని తెలుస్తోంది.

కరాచీలో శనివారం దక్షిణాఫ్రికాతో జరగబోయే మ్యాచ్ తర్వాత కెప్టెన్సీ నుంచి వైదొలుగుతానని బట్లర్ ప్రకటించాడు. జట్టుకోసం సరైన నిర్ణయం తీసుకున్నానని భావిస్తున్నాననికోచ్ బ్రెండన్ మెక్‌కలంతో కలిసి వేరేఆటగాడు జట్టును ముందుకు నడిపిస్తాడు అని బట్లర్ చెప్పాడు. తాను కెప్టెన్సీ నుంచి మాత్రమే దూరమవుతున్నాని, జట్టులో ఎప్పటిలానే కొనసాగుతానని స్పష్టం చేశాడు. ఇంగ్లండ్ జట్టుకు నాయకత్వం వహించడం తన జీవితంలో గర్వకారణమని తెలిపాడు.

ఇయాన్ మోర్గాన్ నుంచి 2022 జూన్‌లో బట్లర్ నాయకత్వ బాధ్యతలు అందుకున్నాడు. ఆ ఏడాది టీ20 ప్రపంచకప్‌లో జట్టును గెలిపించాడు. అయితే ఆ తర్వాత వరుస పరాజయాలను జట్టును చుట్టుముట్టాయి. 2023 వన్డే ప్రపంచ కప్, 2024 టీ20 ప్రపంచకప్‌లో జట్టు పేలవ ప్రదర్శన చేసింది. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అదే పరిస్థితి. ఈ నేపథ్యంలో జట్టు నాయకత్వం నుంచి పక్కకు వెళ్లాడు. బట్లర్ స్థానంలో జట్టు కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్‌ను నియమిస్తారని వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం అతడు వైస్ కెప్టెన్‌గా ఉన్న విషయం తెలిసిందే.

## రంజీట్రోఫీ ఫైనల్‌లో విదర్భకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం

నాగ్‌పూర్: రంజీ ట్రోఫీ ఫైనల్‌లో విదర్భకు కీలకమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. నాగ్‌పూర్‌లో విదర్భతో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్లో కేరళ తొలి ఇన్నింగ్స్ 342 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో విదర్భ 379 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మూడో రోజు శుక్రవారం ఆట ముగియగా.. తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ 37 పరుగుల ఆధిక్యం సంపాదించింది. ఓవర్ నైట్ స్కోరు 131/3తో మూడో రోజు ఆటను కొనసాగించిన కేరళ.. 211 పరుగులు జోడించి మిగతా ఏడు వికెట్లు వికెట్లు కోల్పోయింది. సచిన్ బేబీ (98) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. ఆదిత్య సర్వాటె (79) రాణించాడు. మహ్మద్ అజారుద్దీన్ (34), జలజ్ సక్సేనా (28), సల్మాన్ నిజార్ (21) పరుగులు చేశారు. విదర్భ బౌలర్లలో దర్శన్ నల్కండే, హర్ష్ దూబె, పార్థ్ రేఖడే మూడేసి వికెట్లు పడగొట్టారు. యశ్ ఠాకూర్ కు ఒక వికెట్ దక్కింది.

చైతన్య రథం
సినిమా
శనివారం 1 మార్చి 2025


# డైరెక్టరే పోలీసైతే..



అడివిశేష్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'డకాయిట్'. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. వైవిధ్యమైన కథతో రూపొందుతున్న చిత్రంలో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంతో ఆయన టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండడం విశేషం. హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్న ఈ చిత్రంలో అనురాగ్ కశ్యప్ పోలీసు ఆఫీసర్ స్వామి పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ అడివి శేష్ పోస్ట్ పెట్టారు. 'దీక్షలో ఉన్న పోలీసు నన్ను పట్టుకుంటారట. నన్ను పట్టుకోవాలంటే దేవుడే దిగి రావాలేమో' అని రాసుకొచ్చారు. డకాయిట్‌తో తెలుగు పరిశ్రమకు పరిచయం కావడం ఎంతో ఆనందంగా ఉందని అనురాగ్ కశ్యప్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోందన్నారు. 'డకాయిట్... ఒక ప్రేమకథ' పేరుతో ఇది రానుంది.

ఇందులో అడివి శేష్ సరసన మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. ప్రస్తుతం అడివి శేష్ 'డకాయిట్'తో పాటు 'జీ2' తోనూ బిజీగా ఉన్నారు. 'గూఢచారి' సినిమాకి సీక్వెల్‌గా రూపొందుతోంది. 'గూఢచారి' సినిమా షూటింగ్ మొత్తం భారతదేశంలోనే జరగ్గా, 'జీ2' చిత్రీకరణ కథాస్థాయికి ఏమాత్రం తగ్గకుండా, సాధ్యమైనంత ఉన్నతంగా తెరకెక్కించాలనుకుంటోంది టీమ్. అందుకే సినిమాకి సంబంధించిన యాక్షన్ సన్నివేశాలను ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, పోలండ్, ఇటలీవంటి దేశాల్లో షూట్ చేస్తున్నారు. రూ.100 కోట్ల బడ్జెట్‌తో ఇది రూపొందుతుంది.






## వెంచ్ స్క్రీన్‌మీద శృతి

ముంబయిలో జరిగే వెంచ్ ఫిలిం ఫెస్టివల్‌కి ఓ ప్రత్యేకత ఉంది. భారతీయ తొలి హారర్ ఫిలిం ఫెస్టివల్‌గా ఇది గుర్తింపు తెచ్చుకుంది. ఐదవ పర్యాయం చిత్రోత్సవాలు గురువారం మొదలయ్యాయి. గత నాలుగేళ్లలాగే ఈసారీ హారర్, సైన్స్, ఫిక్షన్, ఫాంటసీ చిత్రాల్ని ప్రదర్శిస్తున్నారు. శ్రుతిహాసన్ నటించిన 'ది ఐ' ప్రదర్శనతో మొదలైన ఈ చిత్రోత్సవాలు, మార్చి 2 వరకూ జరుగుతాయి. డాఫ్నే ష్మోన్ దర్శకత్వం వహించిన చిత్రమిది. శ్రుతిహాసన్, మార్క్ రౌలీ జోడీగా నటించారు. గ్రీస్, ఏథెన్స్ తదితర లొకేషన్లలో చిత్రీకరణ చేసుకున్న ఈ సినిమా ఇప్పటికే లండన్ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్లో, గ్రీక్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితమైంది. వెంచ్ చిత్రోత్సవాలతో ఈ సినిమా అంతర్జాతీయ ప్రేక్షకుల దృష్టిని మరింతగా ఆకర్షిస్తుందని సినీవర్గాలు చెబుతున్నాయి. దయానా అనే యువతి తన భర్త కోసం చేసే ప్రయాణమే చిత్ర కథ. చనిపోయిన తన భర్తని ఆమె తిరిగి తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఎలాంటివన్నది కీలకం. శ్రుతిహాసన్ మాట్లాడుతూ "బంధాలు, భావోద్వేగాలు, అతీంద్రీయ శక్తుల చుట్టూ సాగే ఈ తరహా కాన్సెప్టంటే ఎంతో ఇష్టం. మొత్తం మహిళల నేతృత్వంలోని నిర్మాణ సంస్థలో ఈ ప్రాజెక్ట్ రూపొందడం, అందులో నేను నటించడం ఆనందంగా ఉంది" అన్నారు.



## బధిర యువతిగా..

తమిళ చిత్రసీమలో ప్రస్తుతం పూజాహెగ్డే హవా కనిపిస్తోంది. ఆమె.. సూర్య కలిసి నటించిన 'రెట్రో' మేలో విడుదల కానుండగా.. విజయ్ చేస్తున్న 'జన నాయగన్', లారెన్స్‌తో చేస్తున్న'కాంచన 4' చిత్రీకరణ దశలో ఉన్నాయి.వీటితోపాటు రజనీకాంత్ 'కూలీ' సినిమాలోనూ ఓ ప్రత్యేక గీతంలో సందడిచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు 'కాంచన 4'కు సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. లారెన్స్ ప్రధానపాత్రలో నటిస్తూ..స్వయంగా తెరకెక్కిస్తున్న ఈపాన్ ఇండియా చిత్రంలో పూజా సవాల్‌తో కూడిన పాత్ర పోషించనున్నట్లు తెలిసింది. ఆమె బధిర యువతిగా కనిపించనున్నట్లు సమాచారం. అంతేకాదు ఆమె డీగ్లామర్ లుక్‌లో కనిపిస్తుం దని తెలుస్తోంది.

## టీజర్‌కి టైమిచ్చిన 'కన్నప్ప'

మంచు విష్ణు హీరోగా వివిధభాషల్లోని స్టార్స్ కలయికతో పాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న చిత్రం – కన్నప్ప. దర్శకుడు ముకేశ్‌కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్న చిత్రంపై మంచి బజ్ నడుస్తోన్న విషయం తెలి సిందే. విష్ణు కెరీర్లోనే భారీ బడ్జెట్ ప్రాజెక్ట్ ఇది తెరకెక్కుతుంటే.. తన డ్రీం ప్రాజెక్ట్ కూడా ఇదేనని చెబుతు న్నాడు విష్ణు. కొద్ది రోజులుగా ఊరిస్తోన్న ఈ చిత్రం నుంచి టీజస్ రిలీజ్ చేయడానికి మేకర్స్ టైం లాక్ చేసుకున్నారు. శనివారం టీజర్‌ని రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు.మార్చ్ 1ఉదయం 11 గంటలకి టీజర్ రిలీజ్ చేస్తున్నట్టు పవర్ఫుల్ పోస్టర్‌తో కన్ఫర్మ్ చేశారు. ప్రభాస్, అక్షయ్‌కుమార్, మోహన్‌లాల్ లాంటి బిగ్ స్టార్స్ టీజర్‌లో కనిపిస్తారో లేదో చూడాలి.ఇక చిత్రానికి స్టీఫెన్ దెవస్సి, మణిశర్మ సంగీతం అందిస్తుంటే.. మంచు మోహన్‌బాబు నిర్మాణం వహిస్తున్నారు. పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్‌లోనూ ఏప్రిల్ 25న సినిమా రిలీజ్ కానుంది.





## ఇంట్రెస్ట్ లేదనే వదన్నా..!

సినీరంగంలో ప్రతిభ చూపిన ఎంతోమంది రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజాసేవలో మునిగిపోతున్నారు. తాజాగా ప్రీతి జింటా రాజకీయరంగ ప్రవేశం గురించి ప్రస్తావించారు. సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించిన ప్రీతి –గతంలో కొన్ని రాజకీయ పార్టీలు టికెట్ కూడా ఆఫర్ చేశాయని చెప్పుకొచ్చారు. 'జవాన్ల కుటుంబంలో పుట్టావు కాబట్టి నువ్వు కూడా నా దృష్టిలో జవానువే. నీ ప్రతిభకు హ్యాట్సాఫ్. రాజకీయాల్లో చేరాలనే ప్రణాళికలు ఉన్నాయా? ఈ విషయం తెలుసుకోవడం కోసం ఎంతోమంది ఆసక్తిగా ఉన్నారు' అని ఓ అభిమాని అడగ్గా..ప్రీతి స్పందించారు. "నాకు అలాంటి ఉద్దేశం లేదు. గతంలో నాకు కొన్ని రాజకీయ పార్టీలు టికెట్, రాజ్యసభ సీటు ఆఫర్‌చేశాయి.నేను మర్యాదపూర్వకంగా వాటిని తిరస్కరించాను. ఎందుకంటే నాకు ఆ రంగంపై ఆసక్తి లేదు. నన్ను సోల్జర్ అని పిలవడం తప్పుకాదు.. నేను సైనికుడి కుమార్తెను, సైనికుడి సోదరిని కూడా. మేము ఉత్తర భారతీయులం, దక్షిణ భారతీయులం, బెంగాలీలమో కాదు.. మేము భారతీయులం. దేశభక్తి, జాతీయగర్వం మా రక్తంలోనే ఉంది" అని అన్నారు. మీరు ఎదుర్కొన్న కొన్ని విషయాల కారణంగా రాజకీయాల గురించి ఈ అభిప్రాయం తీసుకున్నారా? అని మరో అభిమాని అడగ్గా.. సోషల్ మీడియా విషపూరితంగా మారిందని ప్రీతి అభిప్రాయపడ్డారు. "సోషల్ మీడియా ఎంత విషపూరితంగా మారిందో.. చేసే ప్రతి కామెంట్‌ను రాజకీయాలతో ముడిపెడుతున్నారు. నేను రాజకీయ నాయకురాలిని కాదు. నాకు వాటిపై ఆసక్తి లేదు. సున్నితమైన భావాలు కలిగిన సాధారణ మహిళని" అన్నారు.

మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'దిల్ సే'తో వెండితెరకు పరిచయమయ్యారు నటి ప్రీతి జింటా. ఆ చిత్రంలో షారుక్‌తో కలిసి సందడి చేయడమే కాదు, తొలి చిత్రంతోనే గుర్తింపుతెచ్చుకున్నారు. 'ప్రేమంటే ఇదేరా'తో తెలుగువారిని పలకరించారు. అనంతరం వరుస బాలీవుడ్ సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు.

## గుడ్.. బ్యాడ్.. అగ్లీ!

కోలీవుడ్ బిగ్ స్టార్స్‌లో అజిత్‌కు ఉన్న ఇమేజ్ వేరే రేంజ్. అలాంటి అజిత్ నుంచి రీసెంట్‌గా వచ్చిన చిత్రం "విడా ముయర్చి" అనుకున్న రేంజ్‌లో సక్సెస్ కాలేదు. చిత్రం లేటవుతూ రావడ,తో హైప్ కూడా అలానే తగ్గిపోయింది. కనీసం అనిరుధ్ సంగీతం కూడా సినిమాకి ప్లస్ కాలేకపోయింది. ఆ మైనస్‌ను బ్యాలెన్స్ చేయడానికి అజిత్‌నుంచి ఫుల్ మీల్స్ మూవీ ఒకటి సిద్ధమైంది. టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్‌తో చేస్తున్న ఆ చిత్రమే "గుడ్ బ్యాడ్ అగ్లీ". చిత్రాన్ని అజిత్ ఫ్యాన్ దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్ తెరకెక్కిస్తుండగా.. అనౌన్స్ చేసిన నాటినుంచే సినిమాపై ఆడియెన్స్‌లో మంచి హైప్ వచ్చింది. తాజాగా మేకర్స్ అవైటెడ్ టీజర్‌ని బయటకు వదిలారు. తమిళ్ ఆడియెన్స్ సహా తెలుగు ఆడియెన్స్‌నుంచీ టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. హైప్ క్రియేట్ చేస్తున్న టీజర్‌తో 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం మళ్లీ అజిత్ రేంజ్‌ని యథాస్థానానికి తీసుకెళ్లడం ఖాయమని అంటున్నారు. చూడాలి, సెటిల్డ్ ఫన్ ఎలిమెంట్‌తో సిద్ధమవుతున్న చిత్రం ఎలా ఉంటుందో థియేటర్లకు వచ్చాకే తెలియనుంది.

